
సాక్షి 24|7

విశాఖ సిటీ

బుధవారం 23-8-2017

భూగర్భ కేబుల్ కాంట్రాక్ట్..
అవినీతి కరెంట్

- ఈపీడీసీఎల్ టెండర్లలో భారీ గోల్‌మాల్
- అస్మదీయులకే అండర్ గ్రౌండ్ కేబుల్ ప్రాజెక్టు
- తక్కువ ధర కోట్ చేసిన కంపెనీని పక్కన పెట్టి.. టీడీపీ నేతకు చెందిన సంస్థకు ధారాదత్తం
- ప్రపంచ బ్యాంకు నిధులతో చేపట్టే ప్రాజెక్టులో.. అధికారుల ఇష్టారాజ్యం
- ఒక్క ప్యాకేజీ-1లోనే సర్కారుకు రూ.19 కోట్ల మేర నష్టం



భూగర్భ కేబుల్స్‌లోకి అవినీతి కరెంట్ ప్రవహించింది.. నిబంధనలకే షాకిచ్చింది..
అక్రమాల సెగలు కక్కి.. అర్హతలున్న సంస్థను కమ్మేసింది.. వివాదాల ముసుగేసి పక్కకు తప్పించేసింది..
అధికార దన్నుతో అంతేవాసుల సంస్థను అందలమెక్కించింది..
విశాఖ భూగర్భ కేబుల్ ప్రాజెక్టుకు సంబంధించి వందల కోట్ల పనులకు కాంట్రాక్టు సంస్థను ఖరారు చేసే విషయంలో..
అండర్ కరెంట్‌లా ఉన్నతాధికారులు ఆడిన అంతర్నాటకం..
మరో అవినీతి అంకానికి తెర లేపింది..
టెక్నికల్, ప్రైస్ బిడ్ల పోటీలో గెలిచి అగ్రస్థానంలో నిలిచిన కంపెనీని కాదని.. అధికార టీడీపీకి చెందిన సంస్థకు కాంట్రాక్టు కట్టబెట్టేందుకు
పొంతన లేని వాదనలు.. లింకులను తెరపైకి తెచ్చారు.
గోల్‌మాల్ చేశారు.. చివరికి అనుకున్నది సాధించారు..
తద్వారా రూ. 225 కోట్ల పనుల్లో సర్కారుకు రూ.19 కోట్ల మేర కన్నం పెట్టారు.. అదెలా అంటే..

సాక్షి ప్రతినిధి, విశాఖపట్నం:

విశాఖ అండర్ గ్రౌండ్ కేబుల్ ప్రాజెక్టు టెండర్ల దశలోనే గోల్‌మాల్ జరిగిపోయింది. వందల కోట్ల ప్రాజెక్టు పనులను తక్కువ ధర కోట్ చేసిన సంస్థకు కాకుండా తెలుగుదేశం పార్టీ నాయకుడికి చెందిన ఓ బడా సంస్థకు అధికారులు కట్టబెట్టేశారు. ప్రపంచ బ్యాంకు నిధులతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు పనుల అప్పగింతలో ఏపీఈపీడీసీఎల్ అధికారులు

మిగతా 3వ పేజీలో ▶

ఆకృతి కళకళ.. గాయత్రి మిలమిల



హైదరాబాద్‌కు చెందిన సంస్థ ఆకృతి ఎలైట్ పేరుతో నగరంలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన జ్యూయెలరీ, అలంకరణ వస్తువుల ప్రదర్శన మహిళలను ఆకట్టుకుంటోంది. ఈ ప్రదర్శనను మిసెస్ సౌత్ ఇండియా గాయత్రి మంగళవారం ప్రారంభించారు.

సెంటర్‌స్ప్రెడ్‌లో..

అధికారులూ భూ ఘనులే



-సాక్షి, విశాఖపట్నం



ఆర్డీవో వెంకటేశ్వర్లు



మాజీ తహసీల్దార్ రామారావు

పంద్రాగస్టునాడు ప్రశంసాపత్రాలు అందుకునేందుకు అధికారులు, ప్రభుత్వ సిబ్బంది పోటీ పడటం తెలిసిందే.. ఫలితంగా ఏటికేడాది ఆ జాబితా చాంతాడులా పెరిగిపోతోంది..
ఇప్పుడు ఆ జాబితాకు పోటీగా మరో జాబితా తయారైంది.. ఇక్కడా పోటీ తక్కువేం లేదు..
కాకపోతే అక్కడ అందుకునే పత్రాలు ప్రతిభకు ప్రతీకలైతే.. ఇక్కడ అధికారులందుకుంటున్న పత్రాలు వారి అక్రమాల రిమార్కులు.. సర్వీసులో మరకలు..
భూకబ్జాల విచారణలో భాగంగా సిట్ 25 మంది అధికారులకు శ్రీముఖాలు జారీ చేస్తున్నట్లు సాక్షికి అందిన విశ్వసనీయ సమాచారం.
ఇప్పటికే నోటీసులు అందుకున్న ఒక ఆర్డీవోకు మరో షోకాజ్ సిద్ధంగా ఉండగా.. భీమిలీ మాజీ తహసీల్దార్ అత్యధిక నోటీసులందుకొని రికార్డు సృష్టించబోతున్నారు.
మరో తహసీల్దార్ ఏకంగా క్రిమినల్ కేసునే ఎదుర్కోబోతుండగా.. ఆయనకు ఓ సర్పంచ్ తోడుగా ఉన్నారు.
ఇక డిప్యూటీ తహసీల్దార్లు, వీఆర్వోలు, ఆర్డైలు కూడా ఈ జాబితాలో ఉన్నారంటే..
రక్షించాల్సిన వారే ఎలా భక్షకులుగా మారారో.. బకాసురులతో భుజం కలిపి ఎలా భూములను భక్షించారో అర్థం చేసుకోవచ్చు..

-వివరాలు 6లో

విశాఖ సిటీ | బుధవారం | ఆగస్టు | 23 | 2017 సాక్షి

కబ్జా భూమిలో హెచ్చరిక బోర్డులు

భూమి స్వాధీనం.. నాటిన మొక్కల తొలగింపు

ఆనందపురం (భీమిలి): మండలంలోని కణమాంలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని మంగళవారం రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నాటిన మొక్కలను తొలగించి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. సాక్షి దినపత్రికలో మంగళవారం 'రూ.10 కోట్ల ప్రభుత్వ భూమి కబ్జా' శీర్షికన ప్రచురితమైన కథనానికి రెవెన్యూ అధికారులు స్పందించారు. తహశీల్దారు కె.వి.ఈశ్వరరావు, వీఆర్వో విజయశ్రీలు కబ్జాకు గురైన ప్రాంతాన్ని సందర్శించి విచారించారు. కణమాం సర్వే నంబరు 5లో ఉన్న 1.94 ఎకరాలు, సర్వే నంబరు 8లోని 3.16 ఎకరాల గెడ్డ బోరంబోకు, సర్వే నంబరు 10లోని 11.72 ఎకరాల పచ్చిక బయళ్ల భూములలో అక్రమంగా ప్రవేశించి మొక్కలు నాటడానికి యత్నిస్తున్నట్టు గుర్తించారు. రెవెన్యూ సిబ్బంది భూమిని స్వాధీనం చేసుకొని అక్రమంగా నాటిన మొక్కలను తొలగించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దారు కె.వి.ఈశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ భూమి ఆక్రమణలను ఎట్టి పరిస్థితులోను క్షమించబోమన్నారు. అవకతవకలు జరిగితే తమ దృష్టికి తీసుకొని రావాలని కోరారు.



కణమాం సర్వే నంబరు 5లో హెచ్చరిక బోర్డు

సాక్షి ఎఫెక్ట్..

అక్రమార్కుల ఆవాసాలు స్వాధీనం చేసుకుంటాం

- యూసీడీ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసన్

విశాఖ సిటీ : సర్కారు జాగాల్లోనే కాదు.. ప్రభుత్వం నిర్మించిన ఇళ్లలోనూ కుంభకోణాలు సృష్టించడం నగరంలోని అక్రమార్కులకే చెల్లింది. ఖాళీగా ఉన్న జేఎన్ఎన్‌యూఆర్ఎం ఇళ్లలో మంత్రి అనుచరులు పాగా వేసేందుకు యత్నించగా.. అప్పటికే రూ.లక్షలకు అమ్ముకున్న వైనం బట్టబయలైంది. ఈ వ్యవహారంలో ఇప్పటికే పోలీసులు 30 మందిని అదుపులోకి తీసుకొని విచారణ ప్రారంభించారు. ఈ వ్యవహారంపై సాక్షి దినపత్రికలో మంగళవారం ప్రచురితమైన 'అక్రమార్కుల ఆవాసాలు' కథనంపై.. జీవీఎంసీ యూసీడీ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసన్ స్పందించారు. ఈ వ్యవహారంపై గతంలో దువ్వాడ పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. ఇప్పటికే తమ ప్రాథమిక విచారణలో దోషులుగా తేలిన ఇద్దరు జీవీఎంసీ సిబ్బందిని సస్పెండ్ చేశామన్నారు. ప్రాజెక్టు ఇన్‌చార్జి ఏపీడీగా ఉన్న మోహనరావు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న ఫెడరేషన్ ఫెసిలిటేటర్ ప్రకాష్‌రావుని సస్పెండ్ చేయడంతోపాటు విధుల నుంచి తొలగించామన్నారు. పోలీసులు, సంబంధింత జీవీఎంసీ జోన్–5 అధికారులు కలిసి విచారణ చేపడుతున్నారని వివరించారు. అక్రమాలు బయటపడిన వెంటనే.. దళారులకు డబ్బులు చెల్లించి ఇళ్లల్లో నివాసముంటున్న వారిని తొలగించాలని భావించామనీ.. అయితే వీరిలో 150మంది న్యాయస్థానాన్ని ఆశ్రయించారని వెల్లడించారు. ఈ కారణంగానే పోలీసుల విచారణ పూర్తయ్యాక పూర్తి వివరాల్ని న్యాయస్థానానికి అప్పగించి.. ఆక్రమణలు తొలగించేందుకు సిద్ధంగా ఉన్నామని పీడీ శ్రీనివాసన్ స్పష్టం చేశారు.

పోలీసుల అదుపులో జీవీఎంసీ సిబ్బంది

జీవీఎంసీ జేఎన్ఎన్‌యూఆర్ఎం 55వ వార్డు మదీనాబాగ్‌లో ఇళ్ల అక్రమ కేటాయింపుల అవకతవకలకు కారకులైన 30 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిలో కొంతమంది అనారోగ్య సమస్యతో బాధపడుతుండటంతో కొంత వ్యవధి తర్వాత పోలీస్ స్టేషన్‌లో హాజరు కావాలని ఆదేశించి విడిచిపెట్టినట్లు తెలుస్తోంది. ఇళ్లల్లో ఉన్న వారి వద్ద నుంచి కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు వాటిననుసరించి విచారణ చేపట్టారు. అదుపులోకి తీసుకున్న దళారుల పాత్ర ఎంత..? వీరి వెనుక ఎవరైనా ఉండి నడిపించారా.? జీవీఎంసీ సిబ్బంది పాత్ర ఏమేరకు ఉందనే అంశాలపై ఆరా తీస్తున్నారు. వీరు చెప్పిన వివరాల ప్రకారం.. ఇప్పటికే ఇద్దరు జీవీఎంసీ సిబ్బందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. వీరిద్దరినీ ఇటీవలే ఈ అక్రమాల కారణంగా జీవీఎంసీ విధుల నుంచి తొలగించారు. చాలా మంది ఈ ఇద్దరి పేర్లే చెప్పడంతో.. వారినే తొలుత అదుపులోకి తీసుకున్నారని తెలుస్తోంది. విచారణ పూర్తి చేసి త్వరలోనే మీడియా ముందు నిందితుల్ని పోలీసులు హాజరు పరచనున్నారు.

భూగర్భ కేబుల్ కాంట్రాక్ట్.. అవినీతి కరెంట్

▶1వ పేజీ తరువాయి

ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.

నాలుగు ప్యాకేజీలుగా పనులు : రెండున్నరేళ్ల కిందట విరుచుకుపడిన హుద్‌హుద్ దెబ్బకు నగరంలో విద్యుత్ వ్యవస్థ ఛిన్నాభిన్నమైన నేపథ్యంలో అండర్ గ్రౌండ్ కేబుల్ వ్యవస్థ నెలకొల్పాలనే ఆలోచనకు బీజం పడింది. భవిష్యత్‌లో పెను విపత్తులను తట్టుకోవాలంటే ఇదే ఏకైక పరిష్కారమని ఈపీడీసీఎల్ అధికారులు భావించారు.

ప్రతిపాదనలను రూపొందించి ప్రభుత్వానికి పంపించారు. ఈ మేరకు నిధుల కోసం వరల్డ్ బ్యాంకును సంప్రదించగా.. రూ.890 కోట్లు ఇచ్చేందుకు ముందుకొచ్చింది. దీంతో అధికారులు పనుల అంచనాలను రూపొందించారు. మొత్తం పనులను నాలుగు ప్యాకేజీలుగా విభజించారు. గత ఏడాది నవంబర్‌లో ఈ–టెండర్లు ఆహ్వానించారు. కాంట్రాక్టు సంస్థలు దాఖలు చేసే బిడ్‌ల పరిశీలనకు టెక్నికల్, ఫెనాన్షియల్ ఇవాల్యుయేషన్ కమిటీలను ఏర్పాటు చేశారు. బిడ్ వేసిన కంపెనీలకు ఆయా పనులు చేపట్టే సాంకేతిక సామర్థ్యం ఉందా లేదా అనేది టెక్నికల్ కమిటీ నిర్ధారిస్తుంది. అందులో అర్హత సాధించిన సంస్థలు సమర్పించిన ప్రైస్ బిడ్‌లనే ఓపెన్ చేస్తారు. ఒకవేళ సాంకేతికి సామర్థ్యం లేని కంపెనీలు ప్రైస్ బిడ్‌లో తక్కువ ధర కోట్ చేసినా పరిగణనలోకి తీసుకోరు.

ప్యాకేజీ వన్‌లోనే పాపాలు : తొలుత రూ.225 కోట్ల విలువైన ప్యాకేజీ–1 పనులకు సంబంధించి టెక్నికల్ బిడ్‌లు పరిశీలించారు. ఐదు కంపెనీలు అర్హత సాధించగా తొలివరసలో ఉన్న మూడు కంపెనీలు వేసిన ప్రైస్ బిడ్‌లను అధికారులు పరిగణనలోకి తీసుకున్నారు. ఒడిశాకు చెందిన గుప్తా ఇంజనీరింగ్ సంస్థ రూ.230 కోట్లకు బిడ్ వేసి ఎల్–1గా మొదటిస్థానంలో నిలిచింది. ఇక హైదరాబాద్ కేంద్రంగా ఉన్న తెలుగుదేశం నాయకుడికి చెందిన సంస్థ రూ.249 కోట్లు కోట్ చేసి ఎల్–2గా, ఎల్ అండ్ టీ సంస్థ రూ.278 కోట్లతో ఎల్–3గా నిలిచాయి. నిబంధనల ప్రకారం కనిష్ట ధర కోట్ చేసిన ఒడిశా సంస్థకు ప్యాకేజీ–1 పనులు అప్పగించాలి. కానీ ఈపీడీసీఎల్ అధికారులు ఇక్కడే పక్కదారి పట్టారు. తెలుగుదేశం ప్రముఖుడికి చెందిన సంస్థకు అడ్డగోలుగా కట్టబెట్టేశారు. ప్రభుత్వం ప్రతిపాదించిన ధర కంటే రూ.24 కోట్లు.. ఎల్–1 సంస్థ కంటే రూ.19 కోట్లు ఎక్కువ కోట్ చేసిన ఎల్–2 బిడ్డర్‌కే ప్యాకేజీ–1 పనులను అప్పజెబుతూ నిర్ణయం తీసుకున్నారు. ఇందుకోసం ఈపీడీసీఎల్ అధికారులు వ్యూహాత్మకంగా పావులు కదిపారు.

ప్రభుత్వానికో నివేదిక.. వరల్డ్ బ్యాంకుకో నివేదిక : టెక్నికల్ కమిటీ పరిశీలన తర్వాత ఫైనాన్షియల్ కమిటీ నిర్ధారణ కోసం అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపాలి. వాస్తవానికి ఆ నివేదికలో తక్కువ ధర కోట్ చేసిన ఒడిశాకు చెందిన గుప్తా పవర్ ఇన్‌ఫ్రా సంస్థకే పనులు అప్పగించాలని ఈపీడీసీఎల్ అధికారులు సిఫారసు చేశారు. అయితే అందుకు సంబంధించిన అనుబంధ సమాచారం ఇవ్వడంలో ఉద్దేశపూర్వకంగా జాప్యం చేశారు.

తదనంతర పరిణామాల్లో ప్రైస్ బిడ్‌ల ఖరారు బాధ్యతను కూడా ఈపీడీసీఎల్‌కే వదిలేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇదే అదనుగా అధికారులు ఎల్–1ను కాకుండా ఎల్–2 అయిన టీడీపీ నేతకు చెందిన సంస్థను తెరపైకి తీసుకువచ్చారు. రూ. 249 కోట్లు కోట్ చేసిన ఆ సంస్థకే ప్యాకేజీ–1 కాంట్రాక్టు ఇవ్వాలంటూ వరల్డ్ బ్యాంకు అధికారులకు నివేదిక ఇచ్చారు. ఇందుకోసం ఎల్–1 బిడ్డర్ అయిన ఒడిశాకు చెందిన గుప్తా సంస్థపై వివాదాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. గుప్తా సంస్థకు జాయింట్ వెంచర్‌గా ఉన్న ఏ టూ జెడ్ లిమిటెడ్ కంపెనీ డిఫాల్టర్‌గా ఉందంటూ ఓ వాదన తెరపైకి తీసుకువచ్చారు. దీనికి గుప్తా ఇన్‌ఫ్రా స్పందిస్తూ.. ఐదువేల టర్నోవర్ ఉన్న తమ సంస్థపై ఈ ఆరోపణలు నిరాధారమైనవని, అయినా.. ఈ ప్రాజెక్టుకు.. తమ జాయింట్ వెంచర్‌కు సంబంధం లేదని స్పష్టం చేసింది. అయితే టీడీపీ నేత కంపెనీకే కట్టబెట్టేయాలని డిసైడ్ అయిన ఈపీడీసీఎల్ అధికారులు గుప్తా పవర్ ఇన్‌ఫ్రా బ్లాక్ లిస్ట్‌లో ఉందంటూ మరో వాదన తెరపైకి తీసుకువచ్చారు. వాస్తవానికి బ్లాక్ లిస్ట్‌పై కోర్టులో స్టే ఉందంటూ సదరు సంస్థ లిఖితపూర్వకంగా రాసిచ్చినా.. ఆ సంస్థను పక్కనపెట్టేయడం ఇప్పుడు వివాదాస్పదమవుతోంది.

విజయ్ ఎలక్ట్రికల్స్‌కే అప్పగించాం: ఈడీ రమేష్ ప్రసాద్

అండర్ గ్రౌండ్ కేబుల్ ప్రాజెక్ట్ ప్యాకేజీ–1 పనులను విజయ్ ఎలక్ట్రికల్స్‌కు అప్పగించామని ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రమేష్ ప్రసాద్ సాక్షి ప్రతినిధితో మాట్లాడుతూ చెప్పారు. ఈ సంస్థ కంటే తక్కువ కోట్ చేసిన గుప్తా సంస్థకు దక్కకపోవడంపై ఆయన స్పందిస్తూ.. ఆ సంస్థ బ్లాక్ లిస్ట్‌లో ఉన్నందునే పక్కనపెట్టామని చెప్పారు. బ్లాక్‌లిస్ట్‌లో ఉన్న ఆ సంస్థకే అప్పగించాలని ప్రభుత్వానికి ఆర్నెల్ల కిందట మీరే ఎలా సిఫారసు చేశారని ప్రశ్నించగా,.. అప్పట్లో ఆ విషయం తెలియలేదన్నారు. వరల్డ్ బ్యాంకు ప్రతినిధులకు ఫిర్యాదులొచ్చిన మీదట పరిశీలిస్తే అవి నిజమని తేలాయని అందుకే పక్కనపెట్టామని చెప్పారు.

నేర నియంత్రణలో ప్రభుత్వం విఫలం

- నిర్భయంగా జీవించే హక్కు మాకు లేదా?
- అఘాయిత్యాలకు నిరసనగా మహిళల ధర్నా

ద్వారకానగర్ (విశాఖ దక్షిణం): మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, వినాశకర మద్యం పాలసీ, మీడియాలో పెచ్చుమీరుతున్న అశ్లీలత, డ్రగ్స్ సరఫరా, 498–ఎ సెక్షన్ సడలింపునకు వ్యతిరేకంగా ఆల్ ఇండియా మహిళా సాంస్కృతిక సంఘం మంగళవారం జీవీఎంసీ గాంధీ పార్కులో ధర్నా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు. అమ్మాయిలకు భద్రత కల్పించాలని, జీవించే హక్కుకు గ్యారంటీ ఇవ్వాలని, సమానత్వం ఉన్న సమాజం కావాలని డిమాండ్ చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐఎంఎస్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి సి.హెచ్.ప్రమీల మాట్లాడుతూ పసిపిల్లలు, యువతులు, వృద్ధులు అనే తేడా లేకుండా.. ఇళ్లు, కళాశాలలు, రోడ్లు, కార్యాలయాలు.. ఇలా అన్ని చోట్ల అన్ని వేళల్లో మహిళాలపై పాశవికంగా



జీవీఎంసీ గాంధీ పార్కు వద్ద ధర్నా చేస్తున్న విద్యార్థులు

నేరాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మూడురోజుల క్రితం తగరపువలసలో ఒక అమ్మాయిని సొంత ఇంట్లోనే పెట్రోలు పోసి కాల్చి చంపడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇందుకు ప్రభుత్వాలు అనుసరిస్తున్న మద్యం విధానం ఇక కారణమని, జనాభాను లెక్కగట్టి, మద్యం షాపులకు పర్మిషన్ ఇవ్వడం దారుణమన్నారు. మద్యంతో పాటు డ్రగ్స్ కూడా ఎంతోమంది యువతీ, యువకుల జీవితాలను దెబ్బతీసినప్పటికీ వాటి సరఫరాను అరికట్టడానికి ప్రభుత్వాలు చేపడుతున్న చర్యలు ప్రకటనలకే పరిమితమవుతున్నాయన్నారు. ఎస్‌యూసీఐ (కమ్యూనిస్టు) పార్టీ విశాఖ జిల్లా ఇన్‌చార్జ్ ఎస్.గోవిందరాజు మాట్లాడుతూ వరకట్న వేధింపులను, హత్యలను అరికట్టడానికి ఉన్న ఐపీఎస్ సెక్షన్ 498 ఎ–ను నీరుగార్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. విశాఖ నగర జాయింట్ కన్వీనర్ హెచ్.శైలా భవాని అధ్యక్షత వహించారు. ఏఐఎంఎస్‌ఎస్ కార్యకర్తలు రాజేశ్వరీ, స్వాతి, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విశాఖ సిటీ | బుధవారం | ఆగస్టు | 23 | 2017 సాక్షి

భవిష్యం

మేషం: పనుల్లో జాప్యం. ఆరోగ్యసమస్యలు. దూరప్రయాణాలు. సోదరులతో విభేదాలు. శ్రమ తప్ప ఫలితం ఉండదు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

వృషభం: బంధువర్గం నుంచి ఒత్తిడులు. ఆధ్యాత్మిక చింతన. పనులు ముందుకు సాగవు. ప్రయాణాల్లో మార్పులు. దైవదర్శనాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.



మిథునం: నూతన వ్యక్తుల పరిచయం. శుభవార్తలు వింటారు. కొత్త విషయాలు తెలుస్తాయి. విద్యార్థుల కలలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

కర్కాటకం: శ్రమ తప్పకపోవచ్చు. కొన్ని వ్యవహారాలు ముందుకు సాగవు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఆకస్మిక ప్రయాణాలు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

సింహం: సన్నిహితులతో ఉత్సాహంగా గడుపుతారు. సేవలకు గుర్తింపు రాగలదు. ఆహ్వానాలు అందుతాయి. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

కన్య: రుణదాతల ఒత్తిడులు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువులతో తగాదాలు. అనారోగ్యం. ఊహించని ప్రయాణాలు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

తుల: ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం. ఆస్తి విషయాలలో ఒప్పందాలు. వాహనయోగం. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఒడిదుడుకులు తొలగుతాయి.

వృశ్చికం: చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. పలుకుబడి పెంచుకుంటారు. విద్య, ఉద్యోగావకాశాలు పొందుతారు. వృత్తి, వ్యాపారాలు సజావుగానే సాగుతాయి.

ధనుస్సు: పనుల్లో ఆటంకాలు. దుబారా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. దూరపు బంధువుల కలయిక. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు.

మకరం: ఆదాయానికి మించి ఖర్చులు. ప్రయాణాలు వాయిదా. పనులలో ఆటంకాలు. స్నేహితులతో కలహాలు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

కుంభం: శుభకార్యాలలో పాల్గొంటారు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలలో పురోభివృద్ధి. ఉద్యోగులకు ఒత్తిడులు తొలగుతాయి.

మీనం: చిరకాల మిత్రులను కలుసుకుంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. వాహనయోగం. వ్యాపారాలు సజావుగా సాగుతాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

– సింహంభట్ల సుబ్బారావు

నేడు, రేపు న్యాయవాదుల సమ్మె

విశాఖ లీగల్: దిగువ న్యాయస్థానాలపై ఒత్తిడి పెంచే విధంగా ఉమ్మడి రాష్ట్రాల హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని విశాఖ న్యాయవాదుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం న్యాయవాదుల అత్యవసర సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పూసర్ల బాలకృష్ణ, కాండ్రేగుల జగదీశ్వరరావులు మాట్లాడుతూ 2012కు ముందు వివిధ న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలని ఇటీవల హైకోర్టు ఆదేశించిందని, ఇది న్యాయవాదులు, న్యాయమూర్తులపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. న్యాయమూర్తులకు, న్యాయవాదులకు తగినంత సమయాన్ని కేటాయిస్తే ఉన్నత ప్రమాణాలతో కూడిన తీర్పులు వస్తాయన్నారు. హైకోర్టు ఆదేశాలను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులందరూ ఈ నెల 23, 24 తేదీల్లో కోర్టులు బహిష్కరించాలని నిర్ణయించామన్నారు. రాష్ట్రంలోని న్యాయవాదులందరూ సమ్మెలో పాల్గొంటున్నారన్నారు.

వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం రేపు

ఆరిలోవ (విశాఖ తూర్పు):

ఈనెల 24న జిల్లాలో అన్ని పాఠశాలల్లో పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులకు సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి జి.నాగమణి మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఆంధ్రా యూనివర్సిటీ అంబేద్కర్ సమావేశం మందిరంలో ఉదయం 9.30 గంటలకు ఈ సమావేశ ప్రారంభమవుతుందన్నారు. సమావేశంలో 2017–18 సంవత్సరంలో క్రీడలకు సంబంధించిన తేదీలు, వేదికలు నిర్ణయిస్తారన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె కోరారు.

పుస్తకాల పంపిణీకి టెండర్ల ఆహ్వానం

పెదవాల్తేరు (విశాఖ తూర్పు):

ప్రస్తుత విద్యాసంవత్సరంలో ఇంజనీరింగ్, వైద్య, ఫార్మశీ కళాశాలల్లో చదువుతున్న ఎస్సీ విద్యార్థులకు బుక్‌బ్యాంక్ పథకం కింద పుస్తకాలను సరఫరా చేసేందుకు ఆసక్తి గల వారి నుంచి టెండర్లను ఆహ్వానిస్తున్నామని సాంఘిక సంక్షేమశాఖ డీడీ రమణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

గుర్తింపు పొందిన కాంట్రాక్టర్లు/సరఫరాదారులు ఇంజనీరింగ్, వైద్యం, ఫార్మశీ, ఎంబీఏ, ఎంసీఏ కళాశాలలకు పుస్తకాలను సరఫరా చేయడానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు.

టెండర్ దరఖాస్తులను ఈనెల 30వ తేదీలోగా అందజేయాలని సూచించారు. టెండర్లను సెప్టెంబర్ 1వ తేదీన జాయింట్ కలెక్టర్ సమక్షంలో తెరుస్తారని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 0891–2738659 నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

నగరంలో నేడు

- ఉదయం 10.30 గంటలకు వైశాఖి జల ఉద్యానవనంలో కో–ఆప్‌టెక్స్ ఆధ్వర్యంలో మెగా ఎగ్జిబిషన్ ప్రారంభం
- మధ్యాహ్నం 1.30 గంటలకు బీచ్‌రోడ్డులోని వైఎంసీఏ హాల్‌లో సిల్క్ ఇండియా ఎక్స్‌పో–2017 ప్రారంభం
- సాయంత్రం 5 గంటలకు పెదవాల్తేరు కరకచెట్టు పోలమాంబ అమ్మవారి దేవస్థానంలో గురుపూజ మహోత్సవం
- 6.30 గంటలకు కళాభారతిలో సాయిప్రియరాగ ప్రభ ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి

విశాఖ బులియన్

గోల్డ్ 24 క్యారట్స్ 10గ్రా.	29,920
గోల్డ్ 22 క్యారట్స్ 10గ్రా.	27,530
వెండి కిలో ధర	39,500

కోడిగుడ్ల ధరలు

రూ.లలో (వందకు)

విశాఖ	362.00
విజయనగరం	366.00
శ్రీకాకుళం	366.00

వెండితెర తెలుగు / హిందీ / ఇంగ్లీష్





ఆనందో బ్రహ్మ : శారద : విశాఖపట్నం, ఫోన్: 2564796, 11.00, 2.30, 6.15 10.00, వీమ్యాక్స్ స్క్రీన్–2, 11.15, 2.30, 6.15, 10.00, శ్రీకన్య విశాఖపట్నం : 11.00, 2.30, 6.30, 9.30,సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్, ముక్తాస్,

నేనేరాజు నేనే మంత్రి : జ్యోతి : విశాఖపట్నం. ఫోన్: 2788788, 11.00,2.30, 6.15,9.30, శ్రీరామా : విశాఖపట్నం ఫోన్: 2552445, 11.00, 2.45, 6.15, 9.45, ఊర్వశి : కంచరపాలెం, 10.45, 2.00, 5.35, 9.00 సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్, ముక్తాస్,

జయ జానకి నాయక : వీ మ్యాక్స్ స్క్రీన్–3, 11.30, 2.30, 6.30,10.00, శరత్ విశాఖ పట్నం: ఫోన్: 2747151,11.00, 2.30, 6.15, 9.45, శ్రీవెంకటేశ్వర : విశాఖ పట్నం, ఫోన్: 2565566, 11.00, 2.30, 6.30, 9.30, రమాదేవి : విశాఖపట్నం, ఫోన్: 2564796, 11.30,2.30, 6.30, 10.00, కామేశ్వరి : మద్దిలపాలెం : ఫోన్: 6525600, 11.00, 2.30, 6.15, 9.45, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్–1(104 ఏరియా) ఫోన్: 2558658, 10.45 2.00, 5.35, 8.40. సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్, ముక్తాస్,

లై : లీలామహల్, విశాఖపట్నం, ఫోన్: 2562480, 11.00, 2.30, 6.30, 9.15, వెంకటేశ్వర : ఫోన్: 2565 566, 11.00, 2.30, 6.15, 9.30, మెలోడి: ఫోన్: 10.45, 2.30, 6.15, 10.00,కిన్నెర : మద్దిలపాలెం: 6525600, 11.00, 2.30,6.15, 9.45, గోకుల్, విశాఖపట్నం: 11.00, 2.30, 6.15, 9.30,శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్–2 : (104 ఏరియా) ఫోన్: 2558658, 11.00, 2.15, 6.00, 9.00,సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ

నక్షత్రం : వీ మ్యాక్స్ స్క్రీన్–1 ఫోన్: 6060999, 10.30, 1.45, 5.40, 8.45, సంగం : విశాఖపట్నం: ఫోన్: 2747150, 11.00, 2.30, 6.15, 9.15,

ఫిదా : జగదాంబ : ఫోన్: 2564796, 11.00, 2.30, 6.15, 10.00,సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్,

గౌతమ్‌నంద : పరమేశ్వరి : కంచర పాలెం 10.30, 1.45, 5.40, 8.45,

తిరుమల సమాచారం

తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ బాగా తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 5 కంపార్టుమెంట్లు మాత్రమే నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

- ఉచిత గదులు – 3 ఖాళీ ఉన్నాయి
- రూ.50 గదులు – 15 ఖాళీ ఉన్నాయి
- రూ.100 గదులు – 25 ఖాళీ ఉన్నాయి
- రూ.500 గదులు – 10 ఖాళీ ఉన్నాయి

సేవలు

- సహస్రదీపాలంకరణ సేవ – 250 ఖాళీ ఉన్నాయి
- వసంతోత్సవం – 200 ఖాళీ ఉన్నాయి



- ఆర్జిత బ్రహ్మోత్సవం–230 ఖాళీ ఉన్నాయి

బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఒడిశా, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, తూర్పు, పశ్చిమ తీర ప్రాంతాలు, ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్ గంగా పరివాహక ప్రాంతాలు, జార్ఖండ్, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, తూర్పు రాజస్తాన్, దక్షిణ హరియాణా, ఢిల్లీల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయి. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో కూడా అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తాయి.

విశాఖపట్నం వాతావరణం

గరిష్టం కనిష్టం

32536°/264.83°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.1	28.5
కోల్‌కతా	32.7	27.3
బెంగళూరు	28.0	21.1
ముంబై	31.3	22.2
చెన్నై	31.8	27.3

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	36.9/25.3	కర్నూలు	34.0/24.8
గుంటూరు	35.6/24.8	రాజమండ్రి	34.0/24.5
విజయవాడ	35.4/25.2	నల్లగొండ	33.6/26.0
నెల్లూరు	35.1/26.1	శ్రీకాకుళం	33.1/26.0
ఖమ్మం	34.8/22.0	విజయనగరం	33.1/26.0
వరంగల్	34.6/25.0	హైదరాబాద్	32.9/23.1
అనంతపురం	34.6/24.5	రంగారెడ్డి	32.9/23.1
కాకినాడ	34.4/26.5	విశాఖపట్నం	32.3/26.8
తిరుపతి	34.4/24.0	మహబూబ్‌నగర్	32.3/23.6
కడప	34.3/25.0	కరీంనగర్	31.8/23.5
చిత్తూరు	34.3/24.0	నిజామాబాద్	30.6/22.5
ఏలూరు	34.0/27.5	మెదక్	30.4/20.5
తాడేపల్లిగూడెం	34.0/27.5	ఆదిలాబాద్	29.6/20.8

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30	నిరీక్షణ
ఉ.07.00	న్యూస్ 360
ఉ.07.30	కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30	ఎలక్షన్ డే
ఉ.09.30	ఎలక్షన్ డే
ఉ.10.00	ఎలక్షన్ డే
ఉ.10.30	ఎలక్షన్ డే
మ.02.30	ఎలక్షన్ డే
సా.04.30	ఎలక్షన్ డే
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
రా.07.30	పొలిటికల్ కారిడార్
రా.08.00	ఫోర్త్ ఎస్టేట్
రా.09.00	న్యూస్ 360
రా.09.30	మ్యాగజీన్ స్టోరీ
రా.10.30	స్క్రీన్‌ప్లే
రా.11.30	న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
- ఉ.07.00 అయ్యప్ప దీక్ష
- ఉ.09.30 స్నేహగీతం
- మ.12.00 రగడ
- మ.03.00 నా ఇష్టం
- రా.09.00 ఇడియట్



హెచ్‌బీవో
- ఉ.06.16 ప్యాసింజర్ 57
- ఉ.09.25 ఫూల్స్ గోల్డ్
- ఉ.11.28 స్టెప్ అప్
- సా.06.55 10,000 బి.సి.
- రా.09.00 గెట్ స్మార్ట్



మా మూవీస్
- ఉ.07.00 మళ్లీ మళ్లీ ఇది రానిరోజు
- ఉ.09.00 మాస్
- మ.12.00 జోకర్
- మ.03.00 అల్లరి బుల్లోడు
- సా.05.00 100% లవ్



మూవీస్ నౌ
- ఉ.06.30 ల్యాండ్ ఆఫ్ ద డెడ్
- ఉ.08.20 ద బౌర్న్ అల్టిమేటం
- ఉ.10.30 బిగ్ హీరో 6
- మ.02.25 యాంట్-మ్యాన్
- సా.06.25 సూపర్‌మ్యాన్ 3




స్టార్ గోల్డ్
- ఉ.09.30 చాందినీ చౌక్ టు చైనా
- మ.12.45 కృష్ణా కాటేజ్
- మ.03.30 ప్రేమ్ రతన్ ధన్ పాయో
- సా.06.55 సింగం
- రా.10.00 విధ్వంసక్:ద డెస్ట్రాయర్



జీ సినిమా
- ఉ.04.45 క్యోం! హో గయా నా
- ఉ.07.57 ఫటా పోస్టర్ నిఖ్‌లా హీరో
- మ.02.45 ఆర్జూ
- సా.06.05 మేరా బద్లా: రివెంజ్
- రా.09.00 ఇంటర్నేషనల్ రౌడీ

- ఇటీవల 9 మంది వాహనదారులకు శిక్ష విధించిన కోర్టు
- తాజాగా మంగళ వారం మరొకరికి మూడు రోజుల శిక్ష
- నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవంటున్న డీటీసీ

లైసెన్స్ లేకుంటే జైలుకే



మద్దిలపాలెం (విశాఖ ఉత్తరం) : లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదని ఉప రవాణా కమిషనర్ ఎస్.వెంకటేశ్వరరావు హెచ్చరించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడుపుతూ పట్టుబడిన వారిలో ఇటీవల 9 మందికి అనకాపల్లి, గాజువాక కోర్టులు జైలు శిక్ష విధించాయని తెలిపారు. తాజాగా లైసెన్స్ లేకుండా పట్టుబడిని గాజువాక నివాసి కొల్లి గోవింద్‌కు నగరంలోని ఒకటో ప్రత్యేక మెట్రోపాలిటన్ న్యాయమూర్తి వి.కామేశ్వరరావు మూడు రోజుల జైలు శిక్ష విధిస్తూ మంగళవారం తీర్పు చెప్పారని తెలిపారు. 'సాక్షి' విలేకరితో డీటీసీ వెంకటేశ్వరరావు మంగళవారం మాట్లాడుతూ పలు విషయాలు వెల్లడించారు.

ప్రమాదాలు తగ్గుముఖం

రాష్ట్ర వ్యాప్తంగా పరిశీలిస్తే ప్రమాదాలు, ప్రాణ నష్టం విశాఖ జిల్లాలో తగ్గిందని డీటీసీ తెలియజేశారు. ఈ ఏడాది జనవరి నుంచి జూలై వరకూ 1,195 ప్రమాదాలు జరిగితే 339 మంది మృతి చెందారని, 1,299 మంది క్షతగాత్రులయ్యారని వెల్లడించారు. గత ఏడాదితో పోల్చితే ప్రమాదాల సంఖ్య 17 శాతం, ప్రాణనష్టం 28 శాతం తగ్గిందన్నారు. డిసెంబర్ ఆఖరుకి 50 శాతం ప్రాణ నష్టం తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు.

స్వయంగా రవాణా సేవలు

పరిశ్రమలు, కంపెనీలు, సంస్థలు, షాపింగ్ మాల్స్‌లో రవాణా సేవలు స్వయంగా పొందవచ్చని డీటీసీ తెలిపారు. స్టీల్‌ప్లాంట్, పోర్టు, షిప్‌యార్డ్, బెల్, తదితర కంపెనీలతో పాటు ఆయా షాపింగ్ మాల్స్, లారీ, ఆటో అసోసియేషన్స్‌కు లేఖలు ద్వారా ఇప్పటికే వివరాలు చేరవేశామన్నారు. కంప్యూటర్, ఇంటర్నెట్ సదుపాయం, ఏ4 స్కానర్, ఫింగర్ ప్రింటర్ స్కానర్, కలర్ ప్రింటర్ కలిగి ఉంటే స్వయంగా సేవలు పొందవచ్చని ప్రకటించారు. 60 రకాల ఆన్‌లైన్ సేవలు అందుబాటులో ఉంచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

పోస్టల్ శాఖతో చర్చలు

గ్రామీణ ప్రాంతాల ప్రజలకు రవాణా సేవలు మరింత దగ్గర చేయడానికి పోస్టల్ శాఖ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నామని డీటీసీ వెల్లడించారు. పోస్టాఫీసుల ద్వారా ఉపాధి హామీ పథకం వేతనాలు గ్రామీణులకు అందుతున్నాయని, అక్కడ లభించే సాంకేతిక పరిజ్ఞానంతో రవాణా సేవలు అందించే దిశగా చర్చలు జరిపామని తెలియజేశారు. రానున్న రోజుల్లో లెర్నింగ్ లైసెన్స్, డ్రైవింగ్ పరీక్ష, వాహనాల ఫిట్‌నెస్ పరీక్షలకే రవాణా శాఖ కార్యాలయాలకు రావాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

జైలు శిక్షతో తీవ్ర నష్టం



డీటీసీ వెంకటేశ్వరరావు

రవాణా శాఖ అధికారులు వాహనాలు తనిఖీ చేస్తున్నప్పుడు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా పట్టుబడిన వారిపై కేసు నమోదు చేయడంతోపాటు కోర్టులో హాజరుపరుస్తున్నామని వెంకటేశ్వరరావు తెలిపారు. ఇటీవల కాలంలో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 2,243 మందిని జిల్లాలోని వివిధ కోర్టులలో హాజరుపరిచామన్నారు. 612 మంది డ్రైవింగ్ లైసెన్స్‌లు సస్పెండ్ చేశామని తెలిపారు. పలుమార్లు ఉల్లంఘనలకు పాల్పడితే శాశ్వతంగా డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడానికి వెనుకాడమని స్పష్టం చేశారు. అదే విధంగా జైలు శిక్ష వివరాలు పోలీస్ రికార్డులలో ఉంటాయని, యువత ఉద్యోగాలకు ప్రయత్నించే సమయంలో నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులు 48 గంటలు దాటి జైలు శిక్ష అనుభవించడంతో ఉద్యోగం నుంచి సస్పెండ్‌కు గురవుతారని గుర్తు చేశారు. లైసెన్స్ లేకుండా పట్టుబడిన వ్యక్తితో పాటు వాహనం యజమానికి జైలు శిక్ష విధిస్తారన్నారు. తనిఖీలు ముమ్మరంగా చేపడతామని, ఉల్లంఘనలకు పాల్పడితే చట్ట ప్రకారం శిక్ష తప్పదని హెచ్చరించారు.

యలమంచిలిలో ట్రామా కేర్ కేంద్రం

ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులకు వేగవంతంగా వైద్య సేవలు అందిస్తే ప్రాణ నష్టం తగ్గించవచ్చని డీటీసీ వెంకటేశ్వరరావు అభిప్రాయపడ్డారు. ఇటీవల రహదారి భద్రత సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆదేశాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కేజీహెచ్‌లో మినహా జిల్లాలో ఎక్కడా ట్రామా కేర్ కేంద్రాలు అందుబాటులో లేవన్నారు. 108 వాహనాలలో అత్యవసర చికిత్స పరికరాలు అందుబాటులో లేకపోవడంతో ఎక్కడైనా ప్రమాదం జరిగితే క్షతగాత్రులు మార్గమధ్యలోనే ప్రాణాలు కోల్పోతున్నట్టు పరిశీలనలో తేలిందన్నారు. పాయకరావుపేట, నక్కపల్లి, అడ్డురోడ్డు, యలమంచిలి, అనకాపల్లి ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం మరో ట్రామా కేర్ కేంద్రం అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆదేశించారని తెలిపారు. అందుకు అనుగుణంగా ఆయా ప్రాంతాల్లోని ప్రైవేట్ ఆస్పత్రులు, నర్సింగ్ హోమ్స్, వైద్యుల వివరాలు సేకరిస్తున్నామని వివరించారు. త్వరలో యలమంచిలి సమీపంలో ట్రామా కేర్ కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రమాదం జరిగిన గంట(గోల్డెన్ అవర్)లోగా ట్రామా కేర్ కేంద్రానికి తరలించి చికిత్స అందిస్తే ప్రాణాలు కాపాడవచ్చనే వైద్యుల సూచనలకు తగ్గట్టుగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం క్షతగాత్రులకు వైద్యం అందించాల్సిందేనని, ఎక్కడైనా వైద్యులు నిరాకరిస్తే ఆస్పత్రి రిజిస్ట్రేషన్ రద్దు చేయవచ్చని కోర్టు తీర్పులో తెలియజేశారన్నారు.

ఇద్దరు టెన్త్ విద్యార్థుల అదృశ్యం



కె.భవానీశంకర్



పి.రాజు

గాజువాక : శ్రీనగర్‌లోని ఒక కార్పొరేట్ స్కూల్‌లో చదువుతున్న ఇద్దరు టెన్త్ విద్యార్థులు అదృశ్యమయ్యారు. గాజువాక పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. బీహెచ్‌పీవీకి చెందిన కవల భవానీ శంకర్ (15), డ్రైవర్స్ కాలనీ దరి ఎల్వీనగర్‌కు చెందిన పోతాబత్తుల రాజు (15) శ్రీచైతన్య టెక్నో స్కూల్ శ్రీనగర్ క్యాంపస్‌లో పదో తరగతి చదువుతున్నారు. సోమవారం ఉదయం స్కూల్‌కు వెళ్లిన విద్యార్థులు ఆ రోజు రాత్రి ఏడు గంటల వరకు పాఠశాలలోనే ఉన్నారు. స్పెషల్ క్లాస్ ముగిసిన తర్వాత స్కూల్ నుంచి బయటకు వచ్చేసిన విద్యార్థులిద్దరూ తిరిగి ఇంటికి చేరలేదు. దీంతో తమకు తెలిసిన అన్ని చోట్లా వెతికిన తల్లిదండ్రులకు వారి ఆచూకీ లభించకపోవడంతో గాజువాక పోలీసులను మంగళవారం ఆశ్రయించారు. భవానీ శంకర్ తండ్రి ప్రసాదరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ కె.సతీష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మందుబాబుకు మూడు రోజుల జైలుశిక్ష

అల్లిపురం (విశాఖ దక్షిణం) : మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడిన వాహన చోదకుడుకి 3 రోజుల జైలు శిక్ష విధిస్తూ 6వ ప్రత్యేక మెట్రోపాలిటిన్ మేజిస్ట్రేట్ బి.శ్రీనివాసరావు మంగళవారం తీర్పు వెల్లడించారు. ఈ మేరకు నగర ట్రాఫిక్ ఏడీసీపీ కె.మహేంద్రపాత్రుడు తెలిపిన వివరాల ప్రకారం... అక్కయ్యపాలెం, అబిద్‌నగర్‌కు చెందిన కొచ్చెర్ల నానాజీ మద్యం తాగి వాహనం నడుపుతున్నట్లు టూ టౌన్ పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా గుర్తించారు. అతడిని అరెస్ట్ చేసి మంగళవారం న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. ఈ మేరకు విచారణ జరిపిన న్యాయమూర్తి మూడు రోజులు జైలు శిక్ష, ఐదు వందల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన శిక్ష తప్పదని ట్రాఫిక్ ఏడీసీపీ కె.మహేంద్రపాత్రుడు హెచ్చరించారు.

కన్నబాబురాజు కేసు దర్యాప్తు ముమ్మరం

సీతమ్మధార (విశాఖ ఉత్తరం) : ఇచ్చిన డబ్బులు అడిగినందుకు మాజీ ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తి (కన్నబాబు) కొట్టాడని ఒక వ్యాపారవేత్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు ద్వారకాజోన్ పోలీస్‌స్టేషన్ సీఐ రాంబాబు దర్యాప్తు ముమ్మరం చేశారు. మంగళవారం ఉదయం నార్త్ ఎక్స్‌టెన్స్‌న్‌లో గల కన్నబాబు ఇంటికి సీఐ వెళ్లారు. ఆ సమయంలో కన్నబాబు కుమారుడు ఉండడంతో సోమవారం జరిగిన సంఘటనపై కొద్ది సేపు చర్చించారు. అయితే ఘటన జరిగినప్పుడు తాను ఇంట్లో లేనని చెప్పడంతో సీఐ వెనుతిరిగారు. అనంతరం ఘటనపై కొద్ది సేపు బయట ఉన్న వ్యక్తులతో మాట్లాడినట్లు సమాచారం. కన్నబాబు ఇంటికి సీఐ వెళ్లినప్పటికీ ఆయన క్యాంపులో ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ రాంబాబు విలేకరులతో మాట్లాడుతూ కేసు నమోదు చేశామని, దర్యాప్తు చేస్తున్నమని తెలిపారు. కన్నబాబు రాజు వచ్చిన తర్వాత జరిగిన ఘటనపై విచారిస్తామని తెలిపారు.



మాజీ ఎమ్మెల్యే కన్నబాబు ఇంటి వద్ద సీఐ రాంబాబు

సైక్లిస్టులను ఢీకొన్న లారీ

- ఇద్దరికి గాయాలు



గాయాలపాలైన సైక్లిస్ట్

అక్కిరెడ్డిపాలెం (గాజువాక) : కృషి ఆస్పత్రి నుంచి షీలానగర్ పెట్రోల్ బంక్ వద్ద రాంగ్ రూట్‌లో వస్తున్న సైక్లిస్టులను ఎదురుగా వస్తున్న లారీ ఢీ కొట్టడంతో ఇరువురికి గాయాలయ్యాయి. ప్రత్యక్ష సాక్షులు, గాజువాక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మంగళవారం షీలానగర్ కృషి ఆస్పత్రి రోడ్డు నుంచి అక్కిరెడ్డిపాలెంకు చెందిన సుధాకర్, జింక్ గేటు వద్ద నివాసం ఉంటున్న పైడిరాజు సైకిల్‌పై పెట్రోల్ బంక్ వద్ద గల జంక్షన్‌కు రాంగ్ రూట్‌లో వస్తున్నారు. అదే సమయంలో గాజువాక నుంచి షీలానగర్ వైపు వెళ్తున్న టిప్పర్ లారీ వీరిని ఢీ కొట్టి అదుపు తప్పి రోడ్డు మధ్యలో గల డివైడర్ పైకి దూసుకుపోయింది. ఈ ఘటనలో ఇద్దరికీ గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



డివైడర్‌పైకి దూసుకెళ్లిన లారీ

బైక్ ఢీకొని మహిళకు గాయాలు

ఆరిలోవ (విశాఖ తూర్పు) : బీఆర్‌టీఎస్ రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. చినగదిలికి చెందిన రొక్కం సరస్వతి(50) షిరిడీ సాయిబాబా ఆలయం నుంచి విమ్స్ ఆస్పత్రికి వెళ్లేందుకు ఆటో కోసం కూడలి దాటుతోంది. అదే సమయంలో ముడసర్లోవ ప్రాంతం దీనదయాల్‌పురం నుంచి రవికుమార్ బైక్‌పై వస్తూ ఆమెను ఢీకొట్టాడు. దీంతో ఆమె కిందపడడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమె భర్త మోహన్‌రావు చికిత్స కోసం ఆస్పత్రికి తరలించి ఆరిలోవ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఏఎస్ఐ మోహన్‌రావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి స్మగ్లర్లకు రిమాండ్

పీఎం పాలెం (భీమిలి) : గంజాయి స్మగ్లింగ్ చేస్తూ సోమవారం టాస్క్‌ఫోర్స్ పోలీసులకు చిక్కిన వారిని పీఎం పాలెం పోలీసులు అరెస్టు చేసి మంగళవారం రిమాండ్‌కు తరలించారు. పాడేరుకు చెందిన రమణమూర్తి, బిహార్‌కు చెందిన బిస్వంత్ సింగ్, సునీత్‌కుమార్ సింగ్, సంపత్‌కుమార్ పెహల్వాన్, ప్రిన్సికుమార్ సింగ్‌లు గంజాయి తరలిస్తూ సోమవారం దొరికారని, వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు పీఎం పాలెం సీఐ లక్ష్మణమూర్తి తెలిపారు.

అధికారులూ భూ భోక్తలే!

- రికార్డుల ట్యాంపరింగ్, భూ కబ్జాల్లో రెవెన్యూ పాత్రే అధికం
- సిట్ విచారణలో వెలుగుచూస్తున్న విస్మయకర వాస్తవాలు
- 25 మంది అధికారులకు షోకాజ్ నోటీసులు
- విశాఖ ఆర్డీవోకు మరో శ్రీముఖం సిద్ధం
- జాబితాలో తహసీల్దార్లు, డీటీలు, వీఆర్వోలు, ఆర్ఐలు
- అత్యధిక నోటీసులందుకున్న ఘనుడు బీటీ రామారావే
- రావికమతం తహసీల్దార్‌పై క్రిమినల్ కేసులకు సిఫార్సు
- చినందిపల్లి గ్రామ సర్పంచ్‌పైనా అవే చర్యలు

సాక్షి, విశాఖపట్నం:

భూబకాసురుల కొమ్ము కాసిన అధికారుల గుట్టురట్టవుతోంది. తాజా, మాజీ తహసీల్దార్లతో పాటు పలువురు అధికారులకు సిట్ నుంచి ఇప్పటివరకు సుమారు 25 షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయి. వీటిలో భీమిలీ మాజీ తహసీల్దార్ బీటీవీ రామారావు వాటాయే అధికం. ఇటీవలే నాలుగు అంశాల్లో వివరణ కోరుతూ షోకాజ్ నోటీసులందుకున్న విశాఖ ఆర్డీవో ఎస్.వెంకటేశ్వర్లుకు మరో నోటీసు జారీ కానుంది. ఇక రావికమతం తహసీల్దార్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు రంగం సిద్ధమైంది. ప్రభుత్వ భూములతోపాటు ప్రైవేటు భూ వివాదాల్లోనూ రెవెన్యూ అధికారుల పాత్రే ఎక్కువగా ఉన్నట్లు సిట్ నిగ్గు తేల్చింది. ఇప్పటి వరకు తన పరిధిలోకి వచ్చిన 337 అర్జీల్లో 106 అర్జీలను పరిష్కరించిన సిట్.. వాటిలో 60 కేసుల్లో శాఖాపరమైన చర్యలకు సిఫారసు చేసింది. ఆ మేరకు కలెక్టర్ చర్యలకు ఉపక్రమించారు. అత్యంత విశ్వసనీయ సమాచారం ప్రకారం.. వీటిలో కొన్ని ముఖ్యమైన ఫిర్యాదుల్లో సిట్ చేసిన సిఫారసులు.. జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలు ఇలా ఉన్నాయి.

సిఫారసులు.. చర్యలు..

కేసు : విజయనగరం జిల్లా వీటీ అగ్రహారానికి చెందిన పట్నాల అప్పయ్యతో పాటు మరో 26 మందికి మంగలి ఇనాం కింద భీమిలి మండలం అన్నవరం సర్వే నెం.71లో 11.26 ఎకరాల భూములున్నాయి. వెబ్‌ల్యాండ్‌తో పాటు అన్ని రికార్డుల్లోనూ వారి పేర్లే ఉండేవి. కానీ గత ఏడాది వెబ్‌ల్యాండ్‌లో నంబూరి నారాయణరాజు పేరిట ఈ భూములన్నీ మార్చేశారు. అంతే కాదు.. నారాయణరాజు పేరిట రైత్వారీ పట్టా కూడా ఇచ్చేశారు.

కేసు : రావికమతం మండలం బుద్ధబంద గ్రామ సర్వే నెం.21/1,2, 22/1,2లలో గిరిజనులకు కేటాయించిన భూములను విశాఖకు చెందిన గుండిమెట్ల పుల్లారెడ్డి కబ్జా చేశారు. పూర్తిగా గిరిజనులకు చెందిన ఆ భూములను అధికారుల అండతో రికార్డుల్లో జిరాయితీ భూములుగా మార్చేసి.. గిరిజనుల నుంచి కొనుగోలు చేసినట్టు సేల్ డీడ్స్ కూడా పుట్టించారు. పట్టాదార్ పాస్‌పుస్తకాలు సైతం పొందారు.

చర్యలు : సేల్ డీడ్, పట్టాదార్ పాసు పుస్తకాలను రద్దు చేయాలని ప్రస్తుత తహసీల్దార్‌ను ఆదేశించారు. వెబ్‌ల్యాండ్‌లో ఉన్న పుల్లారెడ్డి పేరును తొలగించి.. ఆ భూములను 22(ఎ)లో చేర్చడంతో పాటు పట్టాదార్ పుస్తకాలు జారీ చేసిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని.. ఆ భూములను ఫిజికల్‌గా పరిశీలించాలని నర్సీపట్నం ఆర్డీవోను ఆదేశించారు. రావికమతం తహసీల్దార్ జె.సీతారామరావుకు షోకాజ్ నోటీసు జారీ చేయడంతోఆపటు అతనిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని సిఫారసు చేశారు.

చర్యలు : అప్పటి తహసీల్దార్ బీటీవీ రామారావుకు షోకాజ్ నోటీసు జారీ చేశారు. రైత్వారీ పట్టా జారీ చేసినందుకు విశాఖ ఆర్డీవో ఎస్.వెంకటేశ్వర్లుకు కూడా షోకాజ్ నోటీసు జారీ అయ్యింది. ఈ భూములు మాన్సాస్ ట్రస్ట్‌కు చెందినవో కావో తేల్చాలని జేసీని ఆదేశించారు. ఇప్పటికే ఈ వ్యవహారంలో భీమిలి స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నెం.151/2017 నమోదైనట్లు గుర్తించిన సిట్ క్రిమినల్ కేసు కూడా రిజిస్టర్ చేయాలని ఆదేశించింది.

కేసు : సబ్బవరం మండలం అమృతపురం సర్వే నెం.394/1లో ఉన్న 4.24 ఎకరాలకు చెందిన రికార్డులను ట్యాంపర్ చేసి గండి ముత్యాల నాయుడు కాజేశారు. ఇందుకు అప్పటి తహసీల్దార్‌తో పాటు పలువురు అధికారులు సహకరించారు.

చర్యలు : రికార్డులు ట్యాంపర్ చేసి ప్రభుత్వ భూములను కబ్జా చేసిన ముత్యాలనాయుడుపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఆదేశించారు. ఇందులో పాత్ర ఉన్న ఇతరులపై కూడా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ముఖ్యంగా ఆ సమయంలో తహసీల్దార్‌గా పనిచేసిన కె సూర్యనారాయణకు షోకాజ్ నోటీసు జారీ చేశారు. అలాగే ఈ భూముల విషయమై జిల్లా కోర్టులో కౌంటర్ ఫైల్ చేయనున్నారు.

కేసు : గాజువాక మండలం చినగంట్యాడకు చెందిన బి.కృష్ణమోహన్, ఓ ముత్యాలు సర్వే నెం. 89/1,89/3లలో ఉన్న 4.10 ఎకరాలను 1971లో మంత్రి రామ్మోహనరావు నుంచి కొనుగోలు చేసి ప్లాట్స్ వేశారు. కానీ ఈ భూములు వడ్రంగి ఇనాం కింద నమోదై ఉన్నాయి. దీన్ని సాకుగా చూపి సోముజు అప్పారావుతో పాటు మరికొంతమందితో అప్పటి తహసీల్దార్ సింహాద్రిరావు, ఇనాం డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేసిన బీటీవీ రామారావులు కుమ్మక్కై 2016లో రికార్డులు తారుమారు చేశారు. వాటినే చూపి అప్పారావు తదితరులు హైకోర్టు నుంచి స్టే పొందారు.

చర్యలు : హైకోర్టులో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసే అంశంపై గవర్నమెంట్ ప్లీడర్‌తో సంప్రదింపులు జరపాలని ప్రస్తుత తహసీల్దార్‌ను ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన బీటీవీ రామారావుకు షోకాజ్ నోటీసు జారీ చేశారు.

కేసు : పద్మనాభం మండలం గందవరం సర్వే నెం.103,123,124,225,126,239లలో ఉన్న వాగు–పోరంబోకు భూములను ఎస్సీలు సాగు చేసుకుంటున్నారు. వీఆర్వో కె.ముత్యాల నాయుడు, ఆర్ఐ శేఖర్, సర్వేయర్ ప్రసాద్‌లు వాటి రికార్డులు మార్చేసి.. వెబ్‌ల్యాండ్‌లో ఎస్సీల పేర్లు తొలగించి ఎస్సీయేతరుల పేర్లు చేర్చారు. దీంతో ప్రస్తుతం ఎస్సీయేతరులు ఈ భూములను స్వాధీనం చేసుకున్నారు.

చర్యలు : వెబ్‌ల్యాండ్‌లో ఉన్న పేర్లను తొలగించడంతో పాటు ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాగు పోరంబోకు భూములను ఖాళీ చేయించి వాటర్ బాడీస్ కింద ఆ భూములను పరిరక్షించాలని ఆదేశించారు. ఇందుకు బాధ్యులైన వీఆర్వో, ఆర్ఐ, సర్వేయర్లకు వివరణ కోరుతూ మెమోలు.. అప్పటి తహసీల్దార్లు పి.సూర్యారావు, ఐ.కృష్ణకిషోర్‌లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

కేసు : విశాఖపట్నం సీబీఎం కాంపౌండ్‌కు చెందిన షరీనా బేగం భీమిలి మండలం చిప్పాడ సర్వే నెం.157/1లో 3.85 ఎకరాలను వి.సరోజ నుంచి 1988లో కొనుగోలు చేశారు. మూడేళ్ల క్రితం వరకు ఈ భూములు బేగం పేరిటే ఉండేది. కానీ ప్రస్తుతం రికార్డుల్లో ఆమె పేరు కనిపించడం లేదు. ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా అధికారులు పట్టించుకోలేదు.

చర్యలు : బేగం పేరు ఎందుకు తొలగించారో ప్రస్తుత తహసీల్దార్ నుంచి వివరణ కోరడంతో పాటు ఆమె ఫిర్యాదును పట్టించుకోని అప్పటి తహసీల్దార్లు బీటీవీ రామారావు, మద్దిల మనోరంజనిలతో పాటు చిప్పాడ తాజా, మాజీ వీఆర్వోలు పి.రామారావు, ఏటి స్వరూపలకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అంతేకాదు 1419 అడంగల్ కాపీ సమర్పించాలని ఆదేశిస్తూ ప్రస్తుత తహసీల్దార్‌కు మెమో కూడా ఇచ్చారు.

కేసు : దేవరాపల్లి మండలం చిననందిపల్లి గ్రామ సర్పంచ్ వుడా సత్యారావు గ్రామ సర్వే నెం.218లోని చెరువును కబ్జా చేశారు. సత్యారావుకు అనుకూలంగా తహసీల్దార్ వైఎస్ నాగరాజు, ఆర్ఐ రవికుమార్, వీఆర్వో రామ్‌లు తప్పుడు ఎండార్స్‌మెంట్లు ఇచ్చారు.

చర్యలు : సర్పంచ్ సత్యారావు ఆధీనంలో ఉన్న చెరువును స్వాధీనం చేసుకొని అతనిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. తహసీల్దార్ వైఎస్ నాగరాజుకు షోకాజ్ నోటీసు జారీ చేశారు.

కేసు : పరవాడ మండలం పెదముషిడివాడ సర్వే నెం.418/10 నుంచి 21 వరకు ఉన్న భూములను 1982–83లో పీఆర్ మూర్తి కొనుగోలు చేశారు. కొంతమంది అక్రమార్కులతో అప్పటి ఇనాం తహసీల్దార్ చేతులు కలిపి అక్రమాలకు పాల్పడ్డారు.

చర్యలు : ఈ వ్యవహారంలో నాలుగేళ్ల పాటు జాప్యం చేసిన కారణంగా పరవాడ తహసీల్దార్, ఇనాం డిప్యూటీ తహసీల్దార్లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

కేసు : గాజువాక మండలం అగనంపూడి సర్వే నెం.48/2లో 386 ఎకరాల వడ్రంగి ఇనాంకు చెందిన భూమిని వానపల్లి స్వామి వారసుల నుంచి ఏకేఎం రాజు కొనుగోలు చేశారు. కానీ రికార్డుల్లో వేరొకరి పేర్లు చేర్పించి అప్పటి స్పెషల్ డిప్యూటీ తహసీల్దార్ బీటీవీ రామారావు అక్రమాలకు పాల్పడ్డారు.

చర్యలు : దీనిపై సమగ్ర నివేదిక సమర్పించాలని ప్రస్తుత తహసీల్దార్‌ను ఆదేశించడమే కాదు.. బీటీవీ రామారావుకు షోకాజ్ నోటీసులు కూడా జారీ చేశారు.

టూరిజంపై విద్యార్థులకు పోటీలు

పోస్టర్ ఆవిష్కరించిన ఏయూ వీసీ



పోస్టర్ విడుదల చేస్తున్న వీసీ నాగేశ్వరరావు

ఏయూక్యాంపస్(విశాఖతూర్పు): ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని నాలుగు విభాగాల్లో విద్యార్థులకు పోటీలను నిర్వహిస్తున్నట్లు ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వరరావు తెలిపారు. ఏయూ సెనేట్ మందిరంలో మంగళవారం ఉదయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించి వివరాలు వెల్లడించారు. ఏయూ పర్యవేక్షణలో పోస్టర్ పెయింటింగ్, పేపర్ ప్రెజెంటేషన్, క్విజ్, ఫోటోగ్రఫీ పోటీలు జరుగుతాయన్నారు. విజేతలకు సెప్టెంబర్ 27న పర్యాటక శాఖ నిర్వహించే కార్యక్రమంలో బహుమతులను ప్రదానం చేస్తారన్నారు. ఆసక్తి కలిగిన వారు ఈ నెల 30వ తేదీలోగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ పోటీల ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయకర్తగా ఆచార్య ఎన్.సాంబశివరావును నియమించారని తెలిపారు.మరింత సమాచారం ఏయూ వెబ్‌సైట్ www.andhrauniversity.edu.in నుంచి పొందవచ్చు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొ. వి.ఉమా మహేశ్వరవు, కార్యక్రమం సమన్వయకర్త ప్రొ. ఎన్.సాంబశివరావు, సీడీసీ డీన్ ఆచార్య పి.హరి ప్రకాష్, మీడియా రిలేషన్స్ అసోసియేట్ డీన్ డా. చల్లా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అంశాలు ఇవే..

- పోస్టర్ పెయింటింగ్ : సుస్థిర పర్యాటకం–అభివృద్ధికి ఒక సాధనం
- పేపర్ ప్రజెంటేషన్ : టూరిజం–ఏన్ ఎకనామిక్ అండ్ సోషల్ ఫినామినా, అర్బన్ టూరిజం అండ్ కల్చరల్ హెరిటేజ్, హాస్పిటాలిటీ, టూరిజం మేనేజ్‌మెంట్–మార్కెటింగ్, టూరిజం అండ్ ఎన్విరాన్‌మెంట్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఇన్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ, సస్టైనబుల్ టూరిజం–ఏ టూల్ ఫర్ డెవలప్‌మెంట్, జీఐఎస్ అప్లికేషన్ ఇన్ టూరిజం, డెస్టినేషన్ మార్కెటింగ్ అండ్ మేనేజ్‌మెంట్, టూరిజం ప్లానింగ్ రీజనల్ డెవలప్‌మెంట్, న్యూ ట్రెండ్స్ ఆఫ్ టూరిజం అంశాలపై వ్యాసాలు అందించాల్సి ఉ ంటుంది. నాలుగు వేల పదాలకు మించకూడదు.
- క్విజ్ : వీటిలో 60 శాతం ప్రశ్నలు ఏపీ పర్యాటకంపై, మిగిలిన 40 శాతం ప్రశ్నలు వర్తమాన అంశాలపై ఉంటాయి. ఒక్కో బృందంలో ఇద్దరు విద్యార్థులు ఉండాలి.
- ఫొటోగ్రఫీ : ఏపీ పర్యాటక ముఖచిత్రాన్ని ప్రతిబింబించే విధంగా ఫోటోలు ఉండాలి. ఒక్కో విద్యార్థి గరిష్ఠంగా మూడు ఫోటోలను పోటీకి పంపవచ్చు. 2.5 మెగా పిక్సల్స్‌కు తగ్గకుండా, నాలుగు వేల మెగా పిక్సల్స్‌కు మించని క్వాలిటీతో ఉండాలి. ఒక ఒరిజినల్ ప్రింట్, సాఫ్ట్ కాపీలకు విద్యార్థి తన స్వీయ లేఖను జరపరచి అందించాలి.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు



బీమా కార్డులు విలేకరులకు అందజేస్తున్న మంత్రి

- మంత్రి గంటా శ్రీనివాసరావు
- వీజేఎఫ్ ప్రమాద బీమా కార్డుల పంపిణీ

పెదవాల్తేరు(విశాఖ తూర్పు): అర్హులైన జర్నలిస్టులకు త్వరలోనే ఇళ్ల స్థలాలను కేటాయించే ఆలోచన చేస్తున్నామని రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. వైజాగ్ జర్నలిస్టు ఫోరం అందిస్తున్న ప్రమాద బీమా కార్డులను మంగళవారం ఎంవీపీకాలనీలో ఆయన నివాసంలో అర్హులకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఈ కార్డులతో జర్నలిస్టులకు భరోసా లభిస్తుందన్నారు. రూ.198 ప్రీమియం చెల్లించిన వారికి రూ.10లక్షలవరకూ ప్రమాదబీమా వర్తిస్తుందన్నారు. అనంతరం వీజేఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 1,600 మంది జర్నలిస్టులకు ప్రమాద బీమా కార్డులకు ప్రీమియం చెల్లించామన్నారు. సభ్యుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. అనంతరం మంత్రిని వీజేఎఫ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. జిల్లా పౌర సంబంధాలశాఖ డిప్యూటీ డైరెక్టర్ మణిరామ్ ,వీజేఎఫ్ ఉపాధ్యాక్షుడు ఆర్.నాగరాజు పట్నాయక్, టి.నా నాజీ, కోశాధికారి పి.ఎన్.మూర్తి, దాడి రవికుమార్, లక్ష్మి, ఏపీఆర్‌వో శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఏకదంతాయ.. విభిన్న రూపాయ



పర్యావరణ హిత గణపతులు విభిన్న రూపాల్లో తుదిమెరుగులు దిద్దుకుంటున్నాయి. ప్లాస్టర్‌ఆఫ్ పారిస్‌తో చేసిన విగ్రహాల వల్ల పర్యావరణానికి ముప్ప వాటిల్లుతుందని పర్యావరణ వేత్తలు హెచ్చరించడంతో మట్టిగణపతులను పూజించడానికి మక్కువ పెరిగింది. ఈ తరుణంలో కళాకారులు పారిస్ విగ్రహాలకు ఏ మాత్రం తీసిపోకుండా విభిన్న రూపాల్లో ఏకదంతుడి విగ్రహాలను సిద్ధం చేస్తున్నారు. మధురవాడ జోనల్ కార్యాలయం వద్ద, ఇతర ప్రాంతాల్లో తుది మెరుగులు దిద్దుకుంటున్నాయి. మధురవాడ పరిసర ప్రాంతాల్లో సుమారు 250 విగ్రహాలు సిద్ధం చేయడగా ఇప్పటికే 90 శాతం అమ్ముడై పోయాయంటే అతిశయోక్తి కాదు. గణపతి విగ్రహాలు ప్రస్తుత పరిస్థితులకు, ఆధునిక అభిరుచులు, ఆలోచనలకు అనుగుణంగా రూపుదిద్దుకున్నాయి. వీటిని చూసిన వారంతా గణపతికి ఎన్ని రూపాలో అంటూ భక్తి భావంలోకి వెళ్లి పోతున్నారు.

-మధురవాడ



పర్యావరణ హితగణపతికి ఎన్ని రూపాలో

- ఆకట్టుకుంటున్న మట్టి గణపతులు
- మధురవాడలో తుది మెరుగులు దిద్దుకుంటున్న ప్రతిమలు
- ట్రెండ్‌కు తగ్గట్టు తయారీ













ప్రభుత్వ భూమి ఆక్రమణపై ఫిర్యాదు



తహసీల్దారుకు ఫిర్యాదు చేస్తున్న నాయకులు

భీమునిపట్నం: బీచ్‌రోడ్డులోని చేపలుప్పాడ పంచాయతీ చేపలదిబ్బడిపాలెం వద్ద ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించుకుంటున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని మంగళవారం యువమోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు దోని నాగరాజు, గ్రామస్తులు తహల్దారు గంగాధరరావుకు ఫిర్యాదు చేశారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలంలో కొందరు ఇళ్లు నిర్మించుకుంటున్నారని వివరించారు. దీనిపై అధికారులకు, అక్కడి ప్రజాప్రతినిధులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా పట్టనట్టు వ్యవహరించడంతో తహసీల్దారుకు ఫిర్యాదు చేసినట్టు చెప్పారు. తహసీల్దారు గంగాధరరావు మాట్లాడుతూ స్థలాలను పరిశీలించి ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సభ్యులు సూరాడ రవి, మైలిపల్లి పెంటరాజు, ఉమ్మిడి ఎల్లాజి, చినమాన పోతురాజు పాల్గొన్నారు.

రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటుకు సన్నాహాలు

జాయింట్ డైరెక్టర్ శివ ప్రసాద్

పద్మనాభం: ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటలకు గిట్టు బాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం రైతు ఉత్పత్తి దారుల సంఘాల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తుందని వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ పి.శివ ప్రసాద్ అన్నారు. కోరాడలో ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేస్తున్న అరటి, వరి పంటలను, సేంద్రియ ఎరువులు వేయడం వల్ల ఉత్పత్తి అయ్యే వానపాములను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో 13 మండలాల్లో 20 క్లస్టర్లలో 7234 మంది రైతులు ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారన్నారు. ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల ఖర్చులు తగ్గుతాయన్నారు. ఆరోగ్యవంతమైన పంటలు పండించవచ్చన్నారు. సేంద్రియ ఎరువులు వేయడం వల్ల వానసాములు ఎక్కువై భూమి సారవంతంగా తయారవుతుందన్నారు. జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు గాను పేడతో ఘన, ద్రవ జీవామృతాలను తయారు చేసేందుకు 199 నాటు ఆవులు సబ్సిడీపై ఇచ్చామన్నారు. 30 సేంద్రియ ఎరువులు షాపులు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో భీమునిపట్నం సబ్ డివిజన్ వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సి.హెచ్.సబ్రమణ్యాం, డీపీఎం లక్ష్మణరావు, ఏవో ఎల్.ఎర్ని కాంతమ్మ, సీఆర్‌పీ మన్మథరావు, సీఏ అప్పల నాయుడు పాల్గొన్నారు.



కోరాడలో ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేసే వరి పంటను పరిశీలిస్తున్న జేడీ శివ ప్రసాద్

ఫ్యాన్లు, లైట్ల వితరణ

భీమునిపట్నం: ఇక్కడ దివ్యాంగ పిల్లలకు సంబంధించిన భవిత సెంటర్‌కు బడిరుణం తీర్చుకుందాం కార్యక్రమంలో భాగంగా మంగళవారం విశ్రాంత చార్టర్ అకౌంటెంట్ కె. వాసుదేవరావు రెండు సీలింగ్ ఫ్యాన్లు, నాలుగు ట్యూబ్‌లైట్లు అందించారు. ఇందులో రిసోర్స్ టీచర్ ఎస్ఎస్ఎస్ కుమారి, సిబ్బంది పాల్గొన్నారు.




ఫ్యాన్లు అందిస్తున్న వాసుదేవరావు

అంధకారంలో మాస్టర్ ప్లాన్ రోడ్డు

ఆందోళన చెందుతున్న మహిళలు

పీఎంపాలెం: పీఎంపాలెం 80 అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్డులో ఏర్పాటు చేసిన సెంట్ లైటింగ్ స్తంభాలు అలంకార ప్రాయంగా దర్శనమిస్తున్నాయి. పనులు ప్రారంభించి సుమారు నాలుగు నెలలు కావస్తున్నా వెలుగులేవని ఆరోపిస్తున్నారు. స్థానికుల విన్నపాల మేరకు జీవీఎంసీ నిధులతో పనులు ప్రారంభించారు. రోడ్డు పొడువునా డివైడర్ నిర్మించాల్సి ఉండగా గాయత్రీ కాలనీకి వెళ్లే రోడ్డు నుంచి కారుషెడ్ కూడలి వైపు వెళ్లే ఇప్పటికీ అసంపూర్తి దశలోనే ఉంది. డివైడర్ ఉన్న చోట మాత్రమే సెంటర్ లైటింగ్ స్తంభాలు ఏర్పాటు చేసి మిగతాది విడిచి పెట్టారు. దీని వల్లే పనులు మధ్యలో నిలిచి పోయాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న వీధి దీపాలు సక్రమంగా వెలగక పోడడంతో రాత్రివేళల్లో నడిచి వెళ్లే మహిళలు ఇబ్బందులకు గురవుతున్నారు. చైన్ స్నాచింగ్‌లు వంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనీసం ప్రస్తుతం రోడ్డు మధ్యలో ఏర్పాటు చేసిన సెంటర్ లైటింగ్‌ను ప్రారంభించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



మాస్టర్ ప్లాన్ రోడ్డులో అలంకార ప్రాయంగా దర్శనమిస్తున్న సెంటర్

తరుణం మించిపోతున్నా!

- రైతులకు రుణాలివ్వని బ్యాంకులు
- 'రీషెడ్యూల్'తో సరి

సాక్షి, విశాఖపట్నం: రైతులు.. కౌలు రైతులకు రుణాల మంజూరులో బ్యాంకులు రిక్తహస్తం చూపుతున్నాయి. ప్రస్తుతం వర్షాలు పడి సాగుకు అవసరం అయిన రుణం కోసం బ్యాంకులకు వెళితే రుణాల రీషెడ్యూల్‌తో సరిపెడుతున్నాయి. 2017–18 వ్యవసాయ సీజన్‌లో రూ.2254 కోట్ల రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఇందులో ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో 2.45 లక్షల మంది రైతులకు రూ.1553కోట్లు ఇవ్వాలని నిర్దేశించారు. ప్రాథమికంగా గతేడాది రుణాలు తీసుకున్న 1,65,463 మంది రైతులకు రూ.773.80 కోట్లు రెన్యూవల్ చేయాలని, రుణాలు తీసుకోని 67,925 మందికి కొత్తగా రూ.339.57 కోట్ల రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించారు. కానీ ఇప్పటివరకు సుమారు లక్ష మందికి రూ.604 కోట్ల రుణాలు మాత్రమే ఇచ్చారు. వాటిలో కూడా 80 వేల మంది రైతులకు సంబంధించి రూ.515 కోట్ల మేర గతేడాది తీసుకున్న పాత రుణాలనే రీషెడ్యూల్ చేశారు. కొత్తగా 67,925 మంది కొత్తగా రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా నిర్దేశించినప్పటికీ ఇప్పటి వరకు కేవలం 15వేల మందికి అతికష్టం మీద రూ.85కోట్లు ఇచ్చారు. ఇక రుణ అర్హత కార్డులు(ఎల్ఈసీ) ఈ ఏడాది 15వేల మందికి మంజూరు చేయాలని లక్ష్యం పెట్టుకోగా ఇప్పటి వరకు కేవలం 5473 మందికి మాత్రమే జారీ చేశారు. ఎల్ఈసీల్లేని కౌలుదారులకు జారీ చేసే సర్టిఫికెట్ ఆఫ్ కల్టివేషన్(సీఓసీ)లు ఈ ఏడాది కనీసం 22,000 మందికి జారీ చేయాలని లక్ష్యంగా నిర్ణయించగా ఇప్పటి వరకు 3వేల మందికి మాత్రమే ఇచ్చారు. సాధారణంగా ఆగస్టు నెలాఖరు వరకు ఖరీఫ్ రుణాలు మంజూరు చేస్తారు. మరీ ముఖ్యంగా ఫసల్ బీమాలో చేరేందుకు ఆగస్టు 21 వరకు మాత్రమే గడువు. ఆలోగా రుణాలు తీసుకున్న వారు ప్రీమియం చెల్లిస్తే బీమా వర్తిస్తుంది. ప్రస్తుతం ఆ గడువు ముగిసింది. రుణాల మంజూరుకు కూడా గడువు మరో వారం రోజులు మించిలేదు. ఈ ఏడాది సెప్టెంబర్ నెలాఖరు వరకు రుణాలు మంజూరు చేసినా లక్ష్యం చేరుకోవడం కష్టంగా కన్పిస్తోంది.

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఖాళీలు మూరెడు..
నియామకాలు జానెడు

ఏయూలో బోధనా సిబ్బంది కొరత వందల్లో ఉంటే నియామకాలకు అనుమతి మాత్రం పదుల సంఖ్యలో ఉంది. అరకొర పోస్టుల భర్తీ కంటితుడుపు చర్యగానే ఉంటుందంటున్నాయి వర్సిటీ వర్గాలు. శాంక్షన్డ్ పోస్టులన్నీ భర్తీ అయితేనే వర్సిటీలో నాణ్యతప్రమాణాలు మెరుగుపడగల వంటున్నాయి.



ఏయూ

- ఏయూలో బోధనా సిబ్బంది నియామకాలు
- తొలివిడత 44 పోస్టులకే అనుమతి
- త్వరలో విడుదల కానున్న నోటిఫికేషన్
- 281 అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకంపై నిరీక్షణ
- ఫ్యాకల్టీ కొరతతో వర్సిటీ కుస్తీ

సాక్షి, విశాఖపట్నం:

ప్రతిష్టాత్మక ఆంధ్ర విశ్వవిద్యాలయం అధ్యాపకుల కొరతతో సతమతమవుతోంది. దాదాపు పదేళ్లుగా వర్సిటీలో నియామకాలు లేక విద్యాబోధన కుంటుపడుతోంది. అరకొర అధ్యాపకులతో నాణ్యత ప్రమాణాలు క్షీణిస్తున్నాయంటూ ఆందోళన వ్యక్తమవుతున్నా ఖాళీల భర్తీపై ప్రభుత్వం ఇన్నాళ్లూ పట్టించుకోవడం మానేసింది. మరో ఏడాది, రెండేళ్లలో భారీ సంఖ్యలో ప్రొఫెసర్లు పదవీ విరమణ చేయనున్నారు. దీంతో అధ్యాపకుల కొరత మరింత తీవ్రం కానుంది. ఆంధ్ర యూనివర్సిటీలో 73 విభాగాలున్నాయి. వీటిలో ప్రస్తుతం చాలా విభాగాలు ఒక ప్రొఫెసర్, కొంతమంది తాత్కాలిక అధ్యాపకులతో నడుస్తున్నాయి. ఇలా విశ్వవిద్యాలయంలో బోధనా ఖాళీలు 549, బోధనేతర ఖాళీలు సుమారు 1400 వరకు చేరుకున్నాయి. అంటే శాంక్షన్డ్ పోస్టుల్లో 50 శాతం పైగా ఖాళీలతో యూనివర్సిటీలో విద్యా బోధన సాగుతోందన్న మాట!

ఈ పోస్టుల భర్తీ ఎప్పుడో!

వర్సిటీలో 44 బోధన సిబ్బంది పోస్టులను భర్తీ చేయగా మరో 281 అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకం జరగాల్సి ఉంది. రాష్ట్రంలోని ఇతర విశ్వవిద్యాలయాలతో పాటు వీటిని భర్తీ చేయనున్నారు. దీనికి మరికొంత సమయం పట్టనుంది. ఈలోగా ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్ల నియామకం పూర్తవుతుంది. ప్రస్తుతానికి తొలివిడతలో 19 ప్రొఫెసర్లు, 25 అసోసియేట్ ప్రొఫెసర్ల నియామకానికి రెండు మూడు రోజుల్లో నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్టు ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ జి.నాగేశ్వరరావు 'సాక్షి'కి చెప్పారు. మిగతా అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకం కూడా త్వరలోనే జరిగే అవకాశం ఉందని తెలిపారు. నాన్ టీచింగ్ సిబ్బంది నియామకాలపై నిషేధం ఉన్నందున ఇప్పట్లో భర్తీ సాధ్యం కాదని వీసీ చెప్పారు.

44 పోస్టులకు గ్రీన్‌సిగ్నల్

దశాబ్దం తర్వాత కొన్ని పోస్టుల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తొలివిడతలో 19 ప్రొఫెసర్, 25 అసోసియేట్ పోస్టులను భర్తీ చేసేందుకు అనుమతినిచ్చింది. మిగతా ఖాళీలపై స్పష్టత లేదు. దీంతో ఏయూ యాజమాన్యం నియామక ప్రక్రియ చేపట్టింది. రానున్న మూడు నాలుగు రోజుల్లో దీనిపై నోటిఫికేషన్ విడుదల చేయనుంది. ఈ పోస్టుల్లో నియామకాలపై కమిటీ ఉంటుంది. ఈ కమిటీలో గవర్నర్, యూజీసీ నామినీలు, వైస్ చాన్సలర్, ఫ్యాకల్టీ చైర్మన్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్, హెచ్‌వోడీలు తదితరులు సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ ఎంపిక చేయడం ద్వారా ఈ అధ్యాపకుల నియామకం జరుగుతుంది.

స్తంభించిన
రూ.300 కోట్ల లావాదేవీలు



ధర్నాలో మాట్లాడుతున్న ప్రభాకర్

విశాఖ సిటీ: ప్రజావ్యతిరేక బ్యాంకింగ్ సంస్కరణలకు నిరసనగా.. యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ల (యూఎఫ్‌బీయూ) పిలుపు మేరకు జిల్లావ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగులు ఒక్క రోజు సమ్మె చేశారు. జిల్లా వ్యాప్తంగా 5 వేలమంది ఈ సమ్మెలో పాల్గొని ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సమ్మెతో జిల్లావ్యాప్తం గా రూ.300 కోట్ల లావాదేవీలు స్తంభించిపోయా యి. మొత్తం 17 డిమాండ్ల పరిష్కారానికి స మ్మె ని ర్వహిస్తున్నామని బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆ ఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వాసుదేవరావు తెలిపారు.

660 శాఖలపై ప్రభావం

జిల్లా వ్యాప్తంగా 41 బ్యాంకులుండగా.. 754 శాఖలున్నాయి. వీటిలో 33 ప్రభుత్వ రంగ బ్యాంకులకు చెందిన 660 శాఖలపై సమ్మె ప్రభావం పడింది. మొత్తం 660 శాఖలకు సంబంధించి నగరంలో 3 వేల మంది సహా.. జిల్లావ్యాప్తంగా 5 వేల మంది ప్రభుత్వ రంగ బ్యాంకు ఉద్యోగులు ఈ సమ్మెలో పాల్గొన్నారు. స్కేల్–5 పైన ఉన్న సుమారు 55 మంది ఉద్యోగులు మాత్రమే ఈ సమ్మెలో పాల్గొనలేదు. ప్రతి రోజూ విశాఖ నగర పరిధిలో జరిగే రూ.200

ఒక్కరోజు సమ్మెతో బ్యాంకు వినియోగదారుల అవస్థలు

కోట్లు, రూరల్‌లో రూ.100 కోట్లు మొత్తం 300 కోట్ల రూపాయల లావాదేవీలు స్తంభించిపోయాయి. చెక్కులు, డీడీలు, చలానాలు మొదలైన లావాదేవీలు ఆగిపోయాయి. ఏటీఎంలలో ముందు గా నగదు నింపడంతో ప్రభావం కనిపించలేదు.

యూఎఫ్‌బీయూ ఆధ్వర్యంలో ధర్నా

ద్వారకానగర్(విశాఖ దక్షిణ): యూఎఫ్‌బీయూ ఆధ్వర్యంలో బ్యాంకు ఉద్యోగులు మంగళవారం జీవీఎంసీ గాంధీ పార్కు వద్ద ధర్నా నిర్వహించారు. యూనియన్ నగర కన్వీనర్ సీఏఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణ, విలీనం, కార్పొరేట్ సంస్థల రుణమాఫీ తదితర అంశాలను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. మొండి బకాయి దారుల పేర్లు బహిర్గతం చేసి, వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. జీఎస్‌టీ పేరుతో బ్యాంకు చార్జీలను పెంచొద్దని బ్యాంకు పాలక మండలి డైరెక్టర్లు ప్రభుత్వానికి వివరించారన్నారు. సాంబశివరావు, యుగంధర్, జి. వాసుదేవరావు బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.

విశ్రాంత వేళ.. ఉద్యోగావకాశాలు

నాట్‌రిటైర్డ్.ఇన్ పోర్టల్ ప్రారంభం



పోర్టల్‌ను ప్రారంభిస్తున్న కమలేష్

బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు): ఉద్యోగ విరమణ పొందిన వారికి, రిటైర్ కానున్న వారికి ఉద్యోగాలు కల్పించేందుకు నాట్‌రిటైర్డ్.ఇన్ ఒక చక్కని వేదికగా నిలుస్తుందని సంస్థ సహ వ్యవస్థాపకులు కమలేష్ నూతి తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో మంగళవారం నాట్‌రిటైర్డ్.ఇన్‌ను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన వారికి నాట్‌రిటైర్డ్.ఇన్ ద్వారా బహుళజాతి, చిన్న, మధ్య తరహా పరిశ్రమల్లో, ప్రభుత్వేతర సంస్థల్లో పార్ట్‌టైం, ఫుల్ టైం, కన్సల్టెంట్, సలహాదారు వంటి పలురకాల ఉద్యోగాలను కల్పిస్తామన్నారు.

అవకాశాల వేదిక

ఇటీవల విడుదలైన కేంద్ర గణాంక శాఖ నివేదిక ప్రకారం 2021 నాటికి దేశంలో 60 సంవత్సరాలు పైబడిన వారి సంఖ్య 13.7 కోట్లకు చేరుకుంటుందన్నారు. ప్రస్తుతం 41.6 శాతం మంది 60 ఏళ్ల తరువాత కూడా పనిచేస్తున్నారని చెప్పారు. ఆర్థిక పరిస్థితులు, ఉద్యోగం చేయాలనే ఉత్సాహంతో రిటైర్ అయిన తరువాత కూడా అనేకమంది ఉద్యోగం చేయాలనుకుంటున్నారని తెలిపారు. ఉద్యోగం కోసం స్నేహితులను, తెలిసిన వాళ్లను ఆశ్రయించడం తప్ప వారికి మరో అవకాశం లేకుండా పోయిందన్నారు. అటువంటి వారికి చేయూతనందించేందుకే నాట్‌రిటైర్డ్.ఇన్ ప్రారంభించామన్నారు. సంస్థ ప్రమోటర్ ప్రతాప్ కుందా మాట్లాడుతూ కేవలం ఉద్యోగ అవకాశాలే కాకుండా నాట్‌రిటైర్డ్.ఇన్ పోర్టల్‌లో బ్లాగ్స్, న్యూస్ వంటి ప్రత్యేక సెక్షన్లు కూడా అందుబాటులో ఉంచామన్నారు. మరిన్ని వివరాలకు 9866520337 నంబరుకు ఫోన్ చేసి సంప్రదించాలని కోరారు.


కళా'తీరం'

తీరంలో తీర్చిదిద్దిన ప్రాంతంలో ఆర్కిటెక్చర్ విద్యార్థులు

ఆహ్లాదకర సాగరతీరాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దారు ఏయూ ఆర్కిటెక్చర్ విద్యార్థులు. రాజీవ్‌గాంధీ స్మృతి భవనం ఎదురుగా ఉన్న ప్రదేశంలో పడవను, లారీ టైర్లను, చక్కని టెంట్‌ను నిర్మించారు. పడవను సంప్రదాయ మత్స్యవేటకు ప్రతీకగా ఏర్పాటు చేయగా పవన గమనాన్ని తెలుసుకునేందుకు టైర్లపై సైకిల్ రిమ్స్ ఉంచారు. వివిధ రంగుల్లోని టెంట్లు వివిధ వర్ణాల్లో కనువిందు చేశాయి. – బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు)

వివేక వాణి వినిపించేందుకు..

పదునైన పలుకు బాణం వంటిది.. తన వాగ్ధాటితో విదేశీయుల ప్రశంసలను సైతం అందుకున్న వారు స్వామి వివేకానంద. హైందవ సంస్కృతిని దశదిశలా చాటిన యువతేజం. ఆయన బోధనలు యువతకు వ్యక్తిత్వ వికాస పాఠాల వంటివి. వాటిని ఎక్కువ మందికి చేరవేయగలిగితే అంతకు మించిన సంతృప్తి ఏముంటుంది అనుకున్నారు స్టీల్‌ప్లాంట్ రిటైర్డ్ ఉద్యోగి తంగిళ్ల నారాయణ. ఆ ఆలోచనకు కార్యరూపం ఇచ్చి ఆయన బోధనల వ్యాప్తి కోసం అహర్నిశలు శ్రమించడమే కాక సేవా కార్యక్రమాల్లోనూ పాలుపంచుకొంటున్నారు. అందరి ప్రశంసలు అందుకుంటున్నారు.

– ఉక్కునగరం(గాజువాక)


పేదలకు అన్నదానం చేస్తున్న ప్రతినిధులు

- ఓ రిటైర్డ్ ఉద్యోగి చిరుయత్నం
- సేవా కార్యక్రమాల్లోనూ నిమగ్నం

స్టీల్‌ప్లాంట్ టౌన్ అడ్మిన్ విభాగంలో పని చేసి 2014లో పదవీ విరమణ చేశారు తంగిళ్ల నారాయణరావు. అప్పటికే ఆయన వివేకానందుని సాహిత్యాన్ని చదివి ఉన్నారు. ఆయన సందేశాన్ని నేటి యువతకు అందుబాటులోకి తీసుకురావాలనుకున్నారు. తొలుత మొబైల్ వ్యాన్‌లో వివేకానందుని పుస్తకాలను అందించేవారు. కొన్నాళ్ల తర్వాత అనకాపల్లి బస్టాప్ వద్ద లాభాపేక్ష లేకుండా కేవలం వివేకానందుని పుస్తకాలతో స్టాల్ ఏర్పాటు చేశారు. ఆ క్రమంలో బస్టాపుల వద్ద ఆకలితో ఉండే బిచ్చగాళ్లు, నిరుపేదలను చూసి తన వంతు సాయంగా ప్రతీ ఆదివారం మధ్యాహ్నం స్టీల్‌ప్లాంట్ బస్టాప్ వద్ద క్రమం తప్పకుండా అన్నదానం నిర్వహిస్తున్నారు. తెలిసిన వారి నుంచి పాత బట్టలను సేకరించి మురికివాడల్లో నివసించే ప్రజలకు అందిస్తున్నారు. చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన ఆశ్రమాలకు అవసరమైన కూరగాయలు, కిరాణా సామగ్రి తనకున్న ఆర్థిక వెసులుబాటు మేరకు అందిస్తున్నారు. ఏటా దాతల సాయంతో నవంబర్ 14న అచ్యుతాపురం వికలాంగ ఆశ్రమానికి అవసరమైన ఆహార పదార్థాలను నాలుగేళ్లుగా అందజేస్తున్నారు. పెదగొల్లలపాలేనికి చెందిన వేద పాఠశాలకు అవసరమైన సామగ్రి అందిస్తూ చేయూతనిస్తున్నారు. ఆయన మార్గం పలువురికీ స్ఫూర్తిదాయకం.

వివేకానందుని బోధనల విస్తరణే లక్ష్యం

ప్రపంచంలో ప్రత్యేక వ్యక్తిగా గుర్తించబడిన వివేకానందుని బోధనలు విస్తృతపరచడం లక్ష్యంగా శేష జీవితం కొనసాగిస్తున్నాను. ఉన్న ఆదాయంతో ఉడతా భక్తిగా సేవా కార్యక్రమాలు చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. నా వల్ల కొందరికి మేలు జరిగినా సంతోషమే. – టి. నారాయణరావు

ఒక్క ఫోన్ కొట్టండి చాలు

Info 4 You

టోల్‌ఫ్రీ నంబర్లతో సమస్యల పరిష్కారం



వివిధ రకాల ఒత్తిళ్లు, ఇతరత్రా అనేక రకాలకారణాల వల్ల ప్రభుత్వ కార్యాలయాల్లో సామాన్యులకు సమాధానాలు చెప్పేవారు కరువవుతున్నారు. తమ సమస్యలు విన్నవించుకుందామని బాధితులు వస్తే వారే ఒక సమస్యగా తయారైనట్లు చాలాచోట్ల అధికారులు వారితో దురుసుగా ప్రవర్తిస్తున్నారు. ఎవరికి చెప్పుకోవాలో తెలీని అర్జీదారులు మిన్నకుండిపోతున్నారు. ఈ సమస్యకు ఒక్క ఫోన్‌కాల్‌తో అదీ ఫ్రీగా పరిష్కారం చూపేందుకు ప్రతిశాఖకు సంబంధించి ఉన్నతాధికారులు టోల్‌ఫ్రీ నంబర్లు కేటాయించారు. నేరుగా అధికారుల పనితీరును, సమస్యలను ప్రజలు ప్రభుత్వం, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం పొందే వీలు కల్పించారు. వీటిపై ప్రజలు అవగాహన పెంచుకుంటే అలసత్వం ప్రదర్శించే అధికారుల ఆట కట్టించవచ్చు. ఆ దిశగా మీ కోసం 'సాక్షి' ప్రత్యేక కథనం. - విశాఖపట్నం

ముఖ్యంగా తెలుసుకోవాల్సిన నంబర్లు

155361 : ప్రభుత్వం కార్యాలయాల్లో ఇబ్బంది ఎదురైనప్పుడు, అధికారులు, సిబ్బంది తగిన రీతిలో స్పందించనప్పుడు, ప్రజలతో అధికారులు దురుసుగా ప్రవర్తించినప్పుడు పక్కా ఆధారం ఉంటే ఈ నంబర్‌కు ఫోన్ చేయవచ్చు.

1090 : శాంతి భద్రతలు కాపాడాల్సిన పోలీసులు సకాలంలో స్పందించకపోయినా, బాధితులకు న్యాయం చేయకపోయినా, లంచాల కోసం పీడించినా ఈ నంబర్‌కు ఫోన్ చేసి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయవచ్చు.

18001805232 : తపాలా సేవలు, తపాలశాఖ అధికారుల పనితీరుపై ఫిర్యాదు చేసేందుకు ఈ నంబర్ ఉపయోగపడుతుంది.

1100 : మీసేవా కేంద్రాలు సరిగా పనిచేయక పోయినా,అధిక రుసుం వసూలు చేసినా, సిబ్బంది పనితీరు బాగలేకపోయినా, ఈ నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం పొందవచ్చు. ఫిర్యాదు కూడా చేయవచ్చు.

1091 : వరకట్న వేధింపులున్నా, ఆకతాయిలు ఇబ్బంది పెడుతున్నా, ఈవ్‌టీజింగ్ చేస్తున్నా వెంటనే ఈ నంబర్‌కు ఫోన్‌చేసి వారి గురించి ఫిర్యాదు చేస్తే తక్షణమే మీ సమస్యకు పరిష్కారం లభిస్తుంది.

18002004455 : ఉపాధి హామీ పథకంలో అవినీతి, అవకతవకలు, ఆ శాఖ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం తదితర సమస్యలపై ఈ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు.

18002004599 : ఆర్టీసీ సేవలు పొందేందుకు ఈ నంబర్ ఉపయోగపడుతుంది. బస్సుల వేళలు తెలుసుకునేందుకు, విహారయాత్రలకు బస్సులు కావాలనుకునే వారికి, బస్సు పాసులు, ఇతరత్రా రాయితీలు తెలుసుకునేందుకు, ఈశాఖకు సంబంధించిన అధికారులు, సిబ్బంది ప్రవర్తనలపై ఫిర్యాదు చేసేందుకు ఈ నంబర్ ఉపయోగపడుతుంది.

1098 : 14 ఏళ్లలోపు చిన్నపిల్లలను వేధిస్తున్నప్పుడు, బాల్యవివాహాలు చేస్తున్నప్పుడు ఈ నంబర్‌కు సమాచారం ఇవ్వచ్చు.

1950 : కొత్తగా ఓటరు నమోదు, తొలగింపు, మార్పులు తదితర వివరాల కోసం ఈ నంబర్‌కు ఫోన్ చేసి సలహాలు పొందవచ్చు.

198 : బీఎస్ఎన్ఎల్ ఫోన్లకు సంబంధించి సమస్యలు ఉంటేఈ నెంబర్‌కు ఫోన్ చేయవచ్చు. ల్యాండ్‌ఫోన్లకు సంబంధించిన ఫిర్యాదులు ఉంటే 1500 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వచ్చు.

18001801551 : పంటలకు వచ్చే వ్యాధులు, శాస్త్రవేత్తల సూచనలు, సలహాలు పొందేందుకు ఈ నంబర్‌కు ఫోన్ చేయవచ్చు. వీటితోపాటు వ్యవసాయశాఖకు సంబంధించిన పూర్తి సమాచారం పొందవచ్చు.

18004250028 : విద్యుత్‌సేవల్లో అంతరాయం, సమాచారం, విద్యుత్ సేవల కోసం ఈ నంబర్‌కు ఫోన్ చేయవచ్చు.

అత్యవసర టోల్‌ఫ్రీ నెంబర్లు


108 : అత్యవసర వైద్యసేవలకు, ప్రమాదాల సమయంలో క్షతగాత్రులను రక్షించేందుకు ఈ నంబర్‌కు ఫోన్ చేస్తేఅంబులెన్స్ వచ్చి వారిని ఆదుకుంటుంది.

100 : పోలీసుల అవసరం ఉందనిపించినా, శాంతి భద్రతలకు విఘాతం కలుగుతున్నా పోలీసుల దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ నంబర్ ఉపయోగపడుతుంది.

101 : అగ్ని ప్రమాదాల సమాచారాన్ని అగ్నిమాపక సిబ్బందికి తెలియజేసేందుకు ఈ నంబరు పనికొస్తుంది.

104 : ఎన్టీఆర్ వైద్యసేవలు, ఆరోగ్య సలహాలు పొందేందుకు ఈ నంబరు ఉపయోగపడుతుంది.

బీచ్ రోడ్డుక



బీచ్‌రోడ్‌ను పర్యాటక స్వర్గధామంగా తీర్చిదిద్దేందుకు వుడా ప్రణాళికలు రూపొందించింది. తొలి విడతగా తెన్నేటిపార్క్ నుంచి ఐటీ సెజ్ వరకూ బీచ్ రోడ్‌ను ఆర్అండ్‌బీ అభివృద్ధి చేస్తుండగా ఇరువైపులా ఫుట్‌పాత్‌లను ఆకర్షణీయంగా తీర్చిదిద్దనుంది. దీనికి తోడు అలల అందాలను చూసేందుకు నాలుగు వ్యూ పాయింట్స్ ఏర్పాటు చేయనుంది.

- విశాఖసిటీ

హుద్‌హుద్ సృష్టించిన అల కల్లోలం తర్వాత.. నగరానికి నగగా ఉన్న బీచ్‌రోడ్ అస్తవ్యస్తమైంది. ఈ నేపథ్యంలో వివిధ పునరుద్ధరణ పనులను విశాఖ నగరాభివృద్ధి సంస్థ (వుడా), మహా విశాఖ నగర పాలక సంస్థ(జీవీఎంసీ) ప్రారంభించింది. ఆర్‌కేబీచ్, ఇతర ప్రాంతాల్లో సుందరీకరణ పనులు పూర్తి చేశారు. మరోవైపు బీచ్‌రోడ్డుకు మరిన్ని హంగులు దిద్దేందుకు వుడా చర్యలు ప్రారంభించింది. తెన్నేటి పార్క్ నుంచి ఐటీ సెజ్ వరకూ రహదారి పునర్నిర్మాణ పనులను ఆర్అండ్‌బీ చేపట్టింది. దీనికి తోడుగా వుడా రోడ్డుకు ఇరువైపులా మరింత ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించనుంది.

రూ.9.45 కోట్లు.. 11 కిలోమీటర్లు

ఈ ప్రాజెక్టులో భాగంగా తెన్నేటి పార్క్ నుంచి రుషికొండ దాటిన తర్వాత ఉన్న ఐటీ సెజ్ వరకూ బీచ్ రోడ్‌కు ఇరువైపులా ఫుట్‌పాత్‌లను అభివృద్ధి చెయ్యనుంది. మొత్తం 9.45 కోట్ల రూపాయలతో 11 కిలోమీటర్ల పొడవునా ఈ పనులు చేపట్టనుంది.

ఇప్పటికే టెండర్లను వుడా ఖరారు
ఆరు ప్యాకేజీల్లో ఈ పనులు పూర్తి
11 కిలోమీటర్ల వరకూ రహదారికి
రెండేసి మీటర్ల చొప్పున ఫుట్‌పాత్
నున్నారు. ఇందులో రంగు రంగు
క్కలు చెట్లు పెంచడంతో పాటు వ
లుగా అభివృద్ధి చెయ్యనున్నారు.
పాటు నాలుగు వ్యూ పాయింట్లు
చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశా
ద్ధిలో భాగంగా ఐటీ సెజ్ ఎదురుగా
నాయుడు స్టూడియో ఎదురుగా,
టర్నింగ్ పాయింట్ సమీపంలోనూ
దాటిన తర్వాత ఓ ప్రాంతంలోనూ
పాయింట్లు నిర్మించాలని నిర్ణయిం
షెడ్లు నిర్మించి.. సముద్ర అంద

నాట్య రూప



భరతనాట్యం, జానపద నృత్యంలో పైలా రూపా సాయి నాగేశ్వరి అదరగొడుతోంది. స్థానికంగా ఎన్నో ప్రదర్శనలు ఇచ్చింది. ఇటీవల అమరావతిలో గిన్నిస్ రికార్డులో భాగంగా సిలికాన్ ఆంధ్ర నృత్య ప్రదర్శనలో చోటుదక్కింది. 6,117 మంది నాట్యకారులతో జరిగిన ప్రదర్శన రికార్డ్ నెలకొల్పింది. పట్టాభిరెడ్డి తోటలో నివాసం ఉంటోన్న నాగేశ్వరి నాట్య రంగంలో తనదైన ముద్ర వేసుకుని అలరిస్తోంది. వివిధ ప్రదర్శనలతో ఆకట్టుకుంటోంది. జ్ఞానాపురం ప్రాంతం జూబ్లీ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఆరో తరగతి చదువుతోన్న నాగేశ్వరికి మూడేళ్ల ప్రాయం నుంచి నాట్యం మీద ఆసక్తి కలిగింది. తండ్రి బాలరాజు కారు మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. నాట్యం పట్ల కుమార్తెకు గల ఆసక్తిని గమనించి శక్తికి మించిన భారమైనా ప్రోత్సహిస్తూ కప్పరాడ ప్రాంతం ఎన్‌జీజీవోస్ కాలనీలోని బాబూరావు వద్ద నాట్యంలో శిక్షణ ఇప్పిస్తున్నారు. భవిష్యత్తులో నాగేశ్వరిని మంచి నాట్యకారిణిగా తీర్చిదిద్దడమే లక్ష్యమని గురువు బాబూరావు చెప్పారు.

- మర్రిపాలెం (విశాఖ పశ్చిమ)





శవారం నిర్వహించిన డివి
విద్యార్థుల ప్రదర్శ
సంప్రదాయాలను కాపాడే
జిల్లా యువజన సంక్షే
మనదే నృత్య ప్రదర్శ
జానపద నృత్యాలు, పాప్
సాంస్కృతిక ప్రదర్శనలతో
ప్రిన్సిపాల్



డాన్స్ చేస్తున్న విద్యార్థినులు




...స హంగులు

- రూ.11 కోట్లతో అభివృద్ధి పనులు
- రహదారికి ఇరువైపులా ఆహ్లాదం
- నాలుగు సీ వ్యూ పాయింట్లు

పనులు ప్రారంభించాం

బీచ్ రోడ్ అభివృద్ధి పనులు ఐటీ సెజ్ వద్ద ప్రారంభించాం. జూన్ 2018 నాటికల్లా 11 కిలోమీటర్ల పనులు పూర్తి చెయ్యాలన్నదే లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇందుకనుగుణంగా ఆరు ప్యాకేజీల్లో పనులు కేటాయింపులు చేసి త్వరితగతిన పూర్తి చెయ్యాలని ఆదేశాలు జారీ చేశాం. బీచ్ రోడ్‌ను మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నాం. ఇందులో భాగంగా పుట్‌పాత్‌లకు టైల్స్ ఎలాంటి మోడల్స్ వెయ్యాలనే అంశంపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం.

– చంద్రయ్య, వుడా చీఫ్ ఇంజినీర్



బీచ్‌రోడ్‌కు ఇరువైపులా అభివృద్ధి నమూనా

...చేసింది. ...చేయనుంది. ...ఇరువైపులా ...లు నిర్మించ ...ు పూలమొ ...కింగ్ ట్రాక్ ...వీటితో ...ఏర్పాటు ...రు. అభివృ ...ా, రామా ...గీతం కాలేజీ ..., కైలాసగిరి ... ఈ సీ వ్యూ ...ంచారు. బెంచ్‌లు ఏర్పాటు చేసి ...ాలను ఆస్వాదించేలా ఈ వ్యూ పాయింట్లు నిర్మించనున్నారు. ఈ పనులు పూర్తయితే బీచ్‌రోడ్ కొత్త రూపు సంతరించుకుంటుంది.



విశాఖ బీచ్‌రోడ్డులోని విశ్వప్రియ ఫంక్షన్ హాల్ సమీపంలోని ఏర్పాటు చేసిన సాగరకన్యలతో విదేశీయులు సందడి చేశారు. బొమ్మల్లో ఇమిడిపోయి ఫొటోలు తీసుకున్నారు. అనంతరం నడుచుకుంటూ బీచ్ అందాలను తిలకించారు.

– ఫొటో : సాక్షి ఫొటోగ్రాఫర్, విశాఖపట్నం

ఆకృతి.. వెరైటీ


బ్రేస్‌లెట్‌తో మిసెస్ సౌత్ ఇండియా గాయత్రి

- ఆకృతి ఎలైట్ ప్రదర్శనను ప్రారంభించిన మిస్సెస్ సౌత్ ఇండియా

హైదరాబాద్‌కు చెందిన శశి నెహతా ఆధ్వర్యంలో బీచ్‌రోడ్డులోని హోటల్ గేట్ వేలో ఏర్పాటు చేసిన ఆకృతి ఎలైట్ ప్రదర్శన, అమ్మకాలను మంగళవారం మిస్సెస్ సౌత్ ఇండియా గాయత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫ్యాషన్ రంగంలో యువత మక్కువ చూపడం, ఇంటర్నెట్ సాయంతో డిజైనర్లగా స్థిరపడి లేటెస్ట్ చీరలు, దుస్తులను అందించడం అభినందనీయమన్నారు. దేశంలో ప్రముఖ డిజైనర్లు అందరూ ఒకే వేదికపైకి తీసుకువచ్చి విశాఖలో ఎగ్జిబిషన్స్‌ను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. నిర్వాహకురాలు శశి నెహతా మాట్లాడుతూ తొలిసారిగా విశాఖలో తమ ఎగ్జిబిషన్ నిర్వహించినట్టు చెప్పారు. గత ఏడేళ్లుగా దేశంలోని పలు నగరంలో ఎగ్జిబిషన్ నిర్వహించామన్నారు. నగర వాసుల అభిరుచికి అనుగుణంగా విభిన్న రకాల చీరలు, డ్రెస్ మెటీరియల్స్, 916 జ్యాయలరీ, ఆర్టిఫిషియల్ జ్యాయలరీ, గృహోపకరణాల వస్తువులతో కూడిన 57 స్టాళ్లను ఒకే వేదికపై తీసుకువచ్చామన్నారు. ఈ ప్రదర్శన బుధవారం రాత్రి 9 గంటల వరకు కొనసాగుతుందని చెప్పారు.

– బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు)






ఎగ్జిబిషన్ తిలకిస్తున్న నగర వాసులు

యువజనోత్సాహం


ఫ్లూట్ వాయిస్తున్న విద్యార్థి



నర్సీపట్నం:

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ...యువజన సర్వీసులశాఖ ఆధ్వర్యంలో మంగ... ...జన్ స్థాయి యువజనోత్సవాలు అలరించాయి. ...నలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంస్కృతీ, ...ందుకు యువజనోత్సవాలు చక్కటి వేదిక అని ...క్షేమశాఖాధికారిణి అట్టాడ సిరి అన్నారు. జెండా ...న ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భరతనాట్యం, ...డ్యాన్స్‌లో యువతీ యువకులు సత్తా చాటారు. ... పండగ వాతావరణ నెలకొంది. డిగ్రీ కళాశాల ...డాక్టర్ పి.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.





సారీ గణేశా!

- నవరాత్రుల ఉత్సవాలకు యువత దూరం
- మండపాలు, సరదాలకు ఈసారి రాంరాం
- నిబంధనలు, ఆంక్షలతో నిరుత్సాహం
- అనుమతులు తెచ్చుకోలేమని యువత నిర్లిప్తం



మండపం తయారీ పిల్లలకే పరిమితం

సీతంపేట (విశాఖ ఉత్తర): వినాయక చవితి. తొలి పండుగ.. విఘ్నాధిపతిని అంతా భక్తిశ్రద్ధలతో కొలిచే పండుగ. అంతకు మించి.. ఎక్కడికక్కడ పందిళ్లు, మందిరాలను.. కుర్రాళ్లు, పిల్లలు రాత్రింబవళ్లు కష్టబడి ఏర్పాటు చేసి తొమ్మిది రోజుల పాటు గణపతిని ప్రతిష్ఠించి.. ఆటపాటలతో సరదా గా నిర్వహించే పండుగ. గణేశ చతుర్థి తర్వాత తొమ్మిది రోజుల పాటు ఊరంతా సందడిగా ఉంటుంది. విభిన్న ఆకారాలలో, రకరకాల సైజుల్లో కొలువుతీరే గజాననుల కారణంగా ఊరికి కొత్త కళ వస్తుంది. ఇక నాట్యాలు, పాటలు.. ఆ సందడి గురించి చెప్పేదేముంది? అయతే ఈసారి మాత్రం వినాయక చవితి కళతప్పింది. నిబంధనలు కఠినతరం చేసిన నేపథ్యంలో పందిళ్ల సరదాలకు తెర పడినట్టే అనిపిస్తోంది. నిబంధనలు కఠినతరం చేయడంతో పండుగ వాతావరణం చాలా వరకు తగ్గిపోయింది. పోలీస్, విద్యుత్ శాఖ, జీవీఎంసీ నుంచి అనుమతులు తప్పనిసరి చేయడంతో, అనుమతుల కోసం తిరగలేక చాలామంది యువకులు నిర్వహణకు స్వస్తి చెప్పేశారు. ఏళ్ల తరబడి ఏటా క్రమం తప్పకుండా ఉత్సాహంగా నవరాత్రులు నిర్వహిస్తున్నవారు కూడా ఈ ఏడాది దూరంగా ఉంటున్నారు. ద్వారకా పోలీస్ స్టేషన్, ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత ఏడాది నవరాత్రి ఉత్సవాల అనుమతి కోసం సుమారు 180 వరకు దరఖాస్తులు రాగా ఈ ఏడాది కేవలం 60 మాత్రమే వచ్చాయి.

చిన్నపిల్లలకే పరిమితం

సీతంపేట, మధురానగర్, శ్రీనగర్, వినాయకనగర్, గణేష్‌నగర్, శాంతిపురం, అక్కయ్యపాలెం, లలితానగర్, శ్రీనివాసనగర్, దొండపర్తి ప్రాంతాలలో భారీ మండపాలు మామూలే. కానీ ఈ ఏడాది పెద్దలు పూర్తిగా ఉత్సవాలకు దూరం అయ్యారు. చిన్నపిల్లలు మాత్రమే అక్కడక్కడ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సారి పెద్ద మండపాలు లేకపోగా, చిన్నపిల్లలు వేసే మండపాలు ఎక్కువగా కన్పిస్తున్నాయి.

అనుపు ఊరేగింపునకూ అనుమతి

వినాయకుడి అనుపు ఉత్సవంలో భాగంగా నిర్వహించే ఊరేగింపునకూ నిర్వాహకులు తప్పని సరిగా అనుమతి తీసుకోవాలన్న నిబంధన పెట్టారు. ఊరేగింపు వెళ్లే మార్గం మొత్తం రూట్ మ్యాప్‌ను తయారు చేసి పోలీసుల అనుమతి తీసుకోవాల్సి ఉంది. హిజ్రాల డ్యాన్సులకు, డీజే సౌండ్ సిస్టంకు అనుమతి లేదని స్పష్టం చేశారు.

కట్టి పడేసిన నిబంధనలు

రోడ్లపై గోతులు తవ్వకూడదు, ఎంత సైజు పందిరి వేస్తున్నారో పొడవు వెడల్పులతో జీవీఎంసీ టౌన్‌ప్లానింగ్ విభాగానికి ముందే తెలియజేయాలి.. రూ.700లు చలానా కట్టి అనుమతి తీసుకోవాలి.. మండపానికి కరెంట్ సరఫరా కోసం అనుమతి తప్పనిసరి. విద్యుత్ తీగలకు తగలకుండా పందిరి, ఊరేగింపు ఉంటాయని ఎన్‌వోసీ తీసుకోవాల్సి ఉంది. పోలీస్ విభాగం నుంచి అనుమతి తప్పనిసరి. కమిటీ సభ్యుల ఆధార్ కార్డులు, ఫోన్ నంబర్ల వివరాలతో అనుమతి కోసం చలానా కట్టి ఏసీపీ ఆఫీస్‌లో దరఖాస్తు చేయాలి, రోడ్లపై ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా మండపం వేయాలి. అభ్యంతరకరమైన పాటలు, హిజ్రాల డ్యాన్సులు, డీజే సౌండ్ సిస్టంకు అనుమతి లేదు. రాత్రి 7 నుంచి 10 గంటలలోపు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలి. భక్తి పాటలే వేయాల్సి ఉంటుంది. మండపం వద్ద , ఊరేగింపులో ఎటువంటి గొడవలు, కొట్లాటలు జరిగినా నిర్వాహకులదే బాధ్యత... ఇవీ అమలవుతున్న నిబంధనలు.. వీటితో తలనొప్పులు పడలేక చాలామంది ఉత్సవాలే వద్దనుకుంటున్నారు.

ఇబ్బంది పెట్టాలని కాదు..

ఎవరినీ ఇబ్బంది పెట్టాలన్నది మా ఉద్దేశం కాదు. ట్రాఫిక్‌కు, ప్రజలకు ఇబ్బందులు కలగకూడదని, అశాంతి తలెత్తకూడదని ఈ నిబంధనలు పెట్టాం. ఆధ్యాత్మిక వాతావరణంలో గొడవలు లేకుండా ఉత్సవాలు జరిగేందుకే నిబంధనలు తప్ప ఎవరినీ ఇబ్బంది పెట్టే ఆలోచన లేదు.

– **మధుసూధనరావు**, ఎస్‌ఐ ద్వారకా స్టేషన్

నిబంధనలతో వెనకడుగు



రామకృష్ణానగర్‌లో పదేళ్లుగా నవరాత్రులు నిర్వహిస్తున్నాం, ఈసారి చాలా రూల్స్ పెట్టారు. డబ్బాల్లో రాటలు వేసి పందిరి వేయాలంటున్నారు. ఇలా వేస్తే పందిరికి బలం ఉండదు, గట్టిగా గాలి వేస్తే కూలిపోయే అవకాశం ఉంది. ఈ సమస్యలు, నిబంధనల తలనొప్పి పడలేక నవరాత్రులకు దూరమయ్యాం.

– **కె.అరుణ్**, రామకృష్ణానగర్, అక్కయ్యపాలెం

సరదా ఎక్కడిది?



ఐదేళ్లుగా ఏటా నవరాత్రులు నిర్వహిస్తున్నాం. ఈ సారి రూల్స్‌తో సరదా ఉండదని తేలిపోయింది. మైక్ సెట్ సౌండ్ పెట్టకూడదు, రింగా...రింగా... పాటలు వేయకూడదు, డ్యాన్సులు చేయకూడదు. దాంతో సరదా ఉండదని అర్థమైంది. దాంతో ఇంట్లో పండుగకే పరిమితమవుతున్నాం. పండుగకు ఇన్ని నిబంధనలెందుకో.

– **జి.హరి**, అక్కయ్యపాలెం

పోర్టు ప్రగతికి బాటలు వేసిన దార్శనికుడు

పీవీఆర్‌కే ప్రసాద్‌కు రిటైర్డ్ అధికారుల నివాళి

పాతపోస్టాఫీసు : పోర్టు మాజీ చైర్మన్ పీవీఆర్‌కే ప్రసాద్ ఆకస్మిక మరణం దేశానికి తీరని లోటని విశాఖ పోర్టులో రిటైరైన డిప్యూటీ చైర్మన్ వి.రొక్కం అన్నారు. విశాఖపట్నం పోర్ట్ రిటైర్డ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహారాణిపేటలోని సంస్థ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో మాట్లాడారు. 1988 నుంచి 1992 వరకూ విశాఖ పోర్టు చైర్మన్‌గా పని చేసిన ప్రసాద్ బాధ్యతలు చేపట్టిన తొలి సంవత్సరంలోనే పోర్టు అభివృద్ధికి బాటలు వేశారని తెలిపారు. పోర్టులో బెర్త్‌ల నిర్మాణానికి శ్రీకారం చుట్టడంతో పాటు భారీ నౌకలు పోర్టు బెర్త్‌ల వద్దకు చేరుకునే విధంగా చానెల్ లోతును, వెడల్పును పెంచడంతో దేశవిదేశాలకు చెందిన భారీ నౌకలు సులభంగా పోర్టులో ప్రవేశించగలుగుతున్నాయని చెప్పారు. నిర్విరామ కృషితో దేశంలోని ఉన్న అన్ని మేజర్ పోర్టులను అధిగమించి విశాఖ పోర్టుకు మొదటి స్థానం సంపాదించి పెట్టారని తెలిపారు. 'పోర్టు కాలుష్యాన్ని నివారించడానికి విరివిగా మొక్కలు నాటించారు.



సంస్మరణ సభలో ప్రసంగిస్తున్న వి.రొక్కం

పోర్టు పడమర భాగంలోని ఖాళీ భూములను అభివృద్ధి చేసి పోర్టు ఆధారిత పరిశ్రమల స్థాపనకు కృషి చేశాకె. పోర్టులో పనిచేసే వందలాది మంది కార్మికుల సంక్షేమానికి అవసరమైన అనేక పథకాలు ప్రవేశపెట్టారు.' అని చెప్పారు. పోర్టు అభివృద్ధితో పాటు టూరిజంను అభివృద్ధి చేసే క్రమంలో కైలాసగిరికి అవసరమైన మౌలిక వసతులు కల్పించారన్నారు. సముద్ర తీరంలో ఆక్వాస్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి విస్తృత కృషి చేశారని చెప్పారు. సంస్మరణ సభలో అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ జి.రామాంజనేయులు, కార్యదర్శి డాక్టర్ ఎస్.వి.భాస్కరరావు, సంయుక్త కార్యదర్శి పి.బంగారుశెట్టి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ పి.మరిడయ్య తదితరులు పాల్గొన్నారు.

పది తులాల బంగారు ఆభరణాల చోరీ

పెదవాల్తేరు (విశాఖ తూర్పు): ఇంటికి తాళాలు వేసి పాఠశాలకు వెళ్లి వచ్చేసరికి గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి బంగారు ఆభరణాలను అపహరించారు. చినవాల్తేరులోని నేతాజీనగర్‌లో నివాసం ఉంటున్న టీచర్ శారదాంబ మంగళవారం పాఠశాలకు వెళ్లి, సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చేసరికి బీరువా తాళాలు బద్దలుగొట్టి ఉన్నాయి. పది తులాల బంగారం, రూ.7 వేలు నగదు కనిపించకపోవడంతో వెంటనే 3వ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి ఆధారాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆన్‌లైన్‌లో 828 డాలర్లు మాయం

సీతమ్మధార (విశాఖ ఉత్తరం): క్రెడిట్ కార్డులో ఉన్న నగదును ఆన్‌లైన్ ద్వారా కాజేసినట్లు వృద్ధుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ద్వారకా జోన్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు... సీతమ్మధార నార్‌ఎక్స్‌టెన్షన్‌లో నివాసం ఉంటున్న పోతుల వెంకటసాయి (66)కి ఎస్‌బీఐ ఇంటర్‌నేషనల్ క్రెడిట్ కార్డు ఉంది. ఈనెల 15న ఆన్‌లైన్‌లో తన కార్డును గుర్తు తెలియని వ్యక్తులు హ్యాక్ చేసి, 828 డాలర్ల విలువైన వస్తువుల్ని కొనుగోలు చేశారు. మొబైల్‌కు సంక్షిప్త సందేశం రావడంతో బాధితుడు పోలీసులకు మంగళవారం రాత్రి ఫిర్యాదు చేశారు. ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసిన వస్తువుల విలువ రూ.50 వేల వరకు ఉంటుంది. ద్వారకాజోన్ సీఐ ఎం.రాంబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దివ్యాంగుల వికాసం వర్సిటీ ధ్యేయం



సత్తిబాబు, సంజీవయ్యలను సత్కరిస్తున్న వీసీ నాగేశ్వరరావు

ఏయూక్యాంపస్ (విశాఖ తూర్పు): దివ్యాంగుల సమగ్ర అభివృద్ధికి ఆంధ్ర విశ్వవిద్యాలయం కృషి చేస్తోందని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. మంగళవారం ఉదయం భిన్న ప్రతిభావంతుల విభాగం నిర్వహించిన దివ్యాంగుల హక్కుల సదస్సును ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ దివ్యాంగులకు రాజ్యాం గం కల్పించిన హక్కులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం గర్వించే విధంగా విద్యార్థులు ఎదగాలన్నారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ దివ్యాంగులకు మెరుగైన వసతులు కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. అనంతరం అంతర్జాతీయ పారా బాడ్మింటన్ క్రీడాకారుడు వై.సత్తిబాబు, తెలంగాణ పారా బాడ్మింటన్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ టి.సంజీవయ్యలను వీసీ నాగేశ్వర రావు సత్కరించారు. కార్యక్రమంలో డెప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఎస్.వెంకటేశ్వర రావు, సెల్ చైర్మన్ టి.సుబ్బారాయుడు, కన్వీనర్ టి.బైరాగి రెడ్డి, డాక్టర్ రమేష్ బాబు, ఆచార్య సీతా మాణిక్యం, ఆవాల రమేష్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు. నూతన విద్యార్థులకు స్వాగత కార్యక్రమం నిర్వహించారు.

అందరి సహకారంతో స్వచ్ఛ పక్వాడా విజయవంతం

తాటిచెట్లపాలెం (విశాఖ ఉత్తర): రైల్వేల పరిశుభ్రతకు ఉద్దేశించిన 'స్వచ్ఛ పక్వాడా' విజయవంతమైందని డీఆర్‌ఎం ఎంఎస్ మాథుర్ ఆనందం వ్యక్తం చేశారు. ఇంతవరకు సుమారు 100 రైళ్లను, రైల్వే స్టేషన్లను, పరిసర ప్రాంతాలను అధికారుల పర్యవేక్షణలో శుభ్రపరిచినట్టు తెలిపారు. మర్రిపాలెం రైల్వే క్వార్టర్స్‌లో, పాఠశాల విద్యార్థులు, కాలనీ వాసులతో కలసి స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మొక్కలు నాటారు. స్వచ్ఛ పక్వాడాకు అంతా సహకరిస్తున్నారని కితాబిచ్చారు.



మొక్క నాటుతున్న మాథుర్

కృష్ణరాయపురం హౌసింగ్ బోర్డు ఇళ్ల గిరాకీ

మధురవాడకు లభించని ఆదరణ



హాజరైన వేలంపాట దారులు

పెదవాల్తేరు (విశాఖ తూర్పు): హౌసింగ్ బోర్డు స్థలాల వేలంలో పెందుర్తి సమీపంలోగల కృష్ణరాయపురం స్థలాలకు మంచి గిరాకీ లభించింది. హెచ్‌బీకాలనీలోగల హౌసింగ్ బోర్డు కార్యాలయంలో మంగళవారం కృష్ణరాయపురం, మధురవాడ స్థలాలకు వేలం నిర్వహించారు. ఈ వేలంలో సంస్థకు రూ.1.95కోట్లు అధాయం లభించిందని హౌసింగ్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరసింహమూర్తి తెలిపారు. ఈ వేలం పాటలో పెందుర్తి కృష్ణరాయపురం స్థలాలకు ఆశించిన దానికంటే లాభాలు వచ్చాయని తెలిపారు. కృష్ణరాయపురం, మధురవాడ లలోని 12 ఎంఐజీ ,హెచ్ఐజీ ఇళ్లకు 9 ప్లాట్లలు అమ్ముడయ్యాయని చెప్పారు. కృష్ణరాయపురంలో 8 ఎంఐజీలకు ఒక్కొక్కదానికి కనీస ధర రూ.16.60 లక్షలు రూ.17.40 నుంచి రూ.22.75 లక్షలు వరకు లబ్ధిదారులు వేలంలో సొంత చేసుకున్నారన్నారన్నారు. మధురవాడలో 4 హెచ్ఐజీలకు ఒక్కొక్కదానికి రూ.30.50 లక్షలు నిర్ణయించగా ఒకటి మాత్రమే అమ్ముడయిందని తెలిపారు.

నేటి వేలం పాటలు

వేలం పాటలను బుధవారం నిర్వహిస్తున్నామని ఈఈ నరసింహమూర్తి తెలిపారు. ఆసక్తి గల వారు హెచ్‌బీకాలనీలో గల హౌసింగ్ బోర్డు కార్యాలయానికి ఉదయం 10 గంటలకు హాజరుకావాలని ఆయన సూచించారు. మరిన్ని వివరాలకు 9849908838, 9652234011 నంబర్లలో సంప్రదించాలన్నారు.

లీజుకే మొగ్గు

- మానవవనరుల కార్యాలయం ఏర్పాటుపై హెచ్‌ఆర్‌డీ అధికారులు
- రో హౌస్‌ల ధర నిర్ణయంపై మల్లగుల్లాలు
- హెచ్‌ఆర్‌డీ, వుడా చర్చలు



రుషికొండలో వుడా నిర్మించిన రోహౌస్‌లు

విశాఖ సిటీ: ఏపీ మానవ వనరుల అభివృద్ధి కార్యాలయం ఏర్పాటు చేయాలని నిర్ణయించిన రోహౌస్‌ల అద్దె నిర్ణయం పై అధికారులు మల గుల్లాలు పడుతున్నారు. వుడా ప్రతిపాదించిన ధరకు ఏపీ హెచ్‌ఆర్డీ అంగీకారం తెలపక పోవడంతో చర్చలు కొనసాగుతున్నాయి. అయితే మధ్యే మార్గంగా అద్దె నిర్ణయించనున్నారు. ఇందుకు అవసరమైన వసతుల కల్పనకు వుడా వీసీ బసంత్‌కుమార్ హామీ ఇచ్చారు.

ఇదీ పరిస్థితి

రుషికొండలో మొత్తం 88 ఇళ్లు నిర్మించగా 45 అమ్ముడు పోయాయి. మిగిలిన 43 గృహాల్లో 20 ఇళ్లను తమ కార్యకలాపాలకు వినియోగించుకునేందుకు ఏపీహెచ్‌ఆర్‌డీ డైరెక్టర్ జనరల్ చక్రపాణి సుముఖత వ్యక్తం చేశారు. వీటిని లీజుకు తీసుకోవాలా, కొనుగోలు చేయాలా అనే అంశంపై చర్చించేందుకు అమరావతిలోని సచివాలయంలో వుడా చైర్మన్, రాష్ట్ర పట్టణాభివృద్ధి, పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి కరికల వలవన్, ఏపీ హెచ్‌ఆర్డీ డీజీ చక్రపాణి, వుడా వీసీ బసంత్‌కుమార్ మంగళవారం సమావేశమయ్యారు. 20 ఇళ్లను లీజుకు తీసుకునేందుకే హెచ్‌ఆర్‌డీ మొగ్గు చూపింది. రోహౌసింగ్ నివాసయోగ్యంగా నిర్మించడంతో వుడా ఆధ్వర్యంలో హెచ్‌ఆర్‌డీ కోసం ఓ ఇన్‌స్టిట్యూట్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. దీనికి వుడా వీసీ బసంత్‌కుమార్ అంగీకారం తెలిపారు. ఇప్పటికే రుషికొండలో రో హౌసింగ్ కు సమీపంలోనే 6.50 ఎకరాల వుడా స్థలాన్ని గుర్తించామనీ.. ఈ ప్రాంతంలో ఇనిస్టిట్యూట్ సహా వాణిజ్య అవసరాలకు కావల్సిన సౌకర్యాలు కల్పిస్తామని వీసీ తెలిపారు. ఈ నిర్మాణం ఏడాదిన్నర లోపు పూర్తి చేస్తామని హెచ్ఆర్డీకి హామీ ఇచ్చినట్టు తెలిసింది.

వుడా ఆశలపై నీళ్లు

ఏపీ హెచ్‌ఆర్‌డీ రోహౌస్‌లను కొనుగోలు చేస్తుందని ఆశించిన వుడాకు నిరాశే మిగిలింది. లీజుకు తీసుకోవడానికే వారు మొగ్గుచూపారు. ప్రస్తుతం రోహౌస్ యూనిట్ ధర ప్రకారం రూ.72 లక్షలు ఉంది. దీనికి తోడు గృహానికి రూ.2 లక్షలు పెట్టి మరిన్ని హంగుల్ని వుడా సమకూర్చింది. అంటే యూనిట్ ధర రూ.74 లక్షలు అవుతుంది. దీనిబట్టి వుడాకు రూ.14.80కోట్లు వచ్చేవి. మిగిలిపోయిన 43 గృహాల్లో 20 అమ్ముడైపోతాయని భావించారు. కానీ.. లీజుకి హెచ్‌ఆర్‌డీ మొగ్గు చూపడంతో వుడా అధికారులు నిరుత్సాహపడ్డారు.

లీజు ధరపై వీడని సందిగ్ధం

20 గృహాల్ని వినియోగించుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. అయితే వీటిని లీజు విషయంలో ధరపై సందిగ్ధత ఏర్పడింది. ప్రభుత్వ ధర ప్రకారం చదరపు అడుగుకు నెలకు రూ.12తో పాటు నిర్వహణకు అదనంగా రూ.1.80 చొప్పున మొత్తం చ.అడుగుకు రూ.13.80 చెల్లించాలని సమావేశంలో వుడా వీసీ ప్రతిపాదించారు. దీనిపై ఏకీభవించని హెచ్‌ఆర్‌డీ డీజీ చక్రపాణి చ.అడుగుకు రూ.8 చెల్లిస్తానని స్పష్టం చేశారు. ఈ ధరకు ఇవ్వడం సాధ్యం కాదని చైర్మన్ కరికల వలవన్ చెప్పారు. ఇరువర్గాలకు ఆమోదయోగ్యంగా ధర మధ్యస్థంగా ఉండేలా రూ.10 చెల్లించాలని వుడా ప్రతిపాదించింది. దీనికి హెచ్‌ఆర్‌డీ అధికారులు సైతం అంగీకరించినట్లు తెలుస్తోంది. దీనిపై మరోసారి సమావేశమై తుది నిర్ణయం తీసుకోనున్నారు. ఈ ధరను వుడా మినిట్స్‌లో పెట్టి ఆమోదిస్తామని వీసీ బసంత్‌కుమార్ తెలిపారు.

కార్యకలాపాలు వేగిర పరిచేందుకు చర్యలు

ఈ ప్రాంతంలో త్వరితగతిన కార్యకలాపాలు ప్రారంభించేందుకు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో భాగంగా ఇటీవల ప్రభుత్వం 500 మంది ఇరిగేషన్ ఇంజినీర్లను ఎంపిక చేసింది. వీరిలో ఒక బ్యాచ్ 250 మందికి ఈ ప్రాంతంలోనే శిక్షణ తరగతులు నిర్వహించేందుకు హెచ్‌ఆర్‌డీ సిద్ధమవుతోంది. ఈ శిక్షణకు అనుగుణంగానే వుడా సైతం ఆధునికీకరణ పనులు చేపట్టింది.

దేశపాత్రునిపాలెంలో సిట్ బృందం పర్యటన



మాజీ సైనికులకు కేటాయించిన భూములను పరిశీలిస్తున్న సిట్ బృందం

పరవాడ(పెందుర్తి): దేశపాత్రునిపాలెం గ్రామంలో మాజీ సైనికులకు కేటాయించిన భూముల్లో అవకతవకలు జరిగినట్టు వచ్చిన ఫిర్యాదులపై సిట్ ఏసీపీ కె.రంగరాజు ఆధ్వర్యంలో బృందం సభ్యులు సదరు భూములను పరిశీలించారు. 1980–90 సంవత్సరాల మధ్యకాలంలో సర్వెనెంబర్ 315, 360, 361, 362, 363, 364, 365, 367 మాజీ సైనికులకు సుమారు 40.50 ఎకరాల మేర ప్రభుత్వ భూములను కేటాయించి ఎన్ఓసీలను మంజూరు చేసింది. ప్రస్తుతం ఆ భూముల వివరాలను సేకరించడానికి సిట్ బృందం మంగళవారం వచ్చింది. ప్రభుత్వ భూములను ఎవరెవరికి కేటాయించారన్న దానిపై స్థానిక రెవెన్యూ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఏఏ పంటలు సాగవుతున్నాయన్న విషయాలను పరిశీలించారు. మాజీ సైనికులకు కేటాయించిన భూముల పూర్తి సమాచారాన్ని స్థానిక తహసీల్దార్ మల్లేశ్వరరావును అడిగి తెలుసుకున్నారు. ఈ పరిశీలనలో సిట్ అధికారులు సీఐ బి.తిరుమలరావు, తహసీల్దార్ గోపాలకృష్ణ, సర్వేయర్ సింహాచలం, వీఆర్ఓ గౌరి, పరవాడ మండలం వీఆర్వోలు సన్యాసిరాజు, తులసీరావులు ఉన్నారు.

కుసులువాడ భూములు ప్రైవేటువే!

పోలీసులకు ఆనందపురం తహసీల్దారు నివేదిక

ఆనందపురం(భీమిలి) : మండలంలోని కుసులువాడలోని సర్వేనంబరు 92, 144లలో ఉన్న భూములు రికార్డుల పరంగా ప్రైవేటు భూములు గానే పరిగణిస్తూ స్థానిక తహసీల్దారు కె.వి.ఈశ్వరరావు ఈ నెల 21న పోలీసులకు నివేదిక అందజేశారు. ఇటీవల మాన్సాస్ ట్రస్ట్ ఇన్‌చార్జి కె.రామచంద్ర మోహన్ కుసులువాడలో ఉన్న ఆ భూములు మాన్సాస్ ట్రస్ట్‌కి చెందినవని, అన్యాక్రాంతమయ్యాయని సిట్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో సిట్ ఆదేశాలతో తహసీల్దారు ఆనందపురం పోలీస్ స్టేషన్‌లో గొని నందకిషోర్ రెడ్డి అనే వ్యక్తి పై ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆ భూములు వివరాల పై సిట్ నివేదిక కూడా కోరింది. ఈ మేరకు రికార్డులను పరిశీలించిన తహసీల్దారు ఈశ్వరరావు తన నివేదికను అందజేశారు. ఆ నివేదికలో పొందుపరిచిన అంశాలను పరిశీలిస్తే సెటిల్‌మెంట్ ఫెయిర్ అడంగల్ ప్రకారం సర్వే నంబరు 92లో 12..44 ఎకరాలు, సర్వేనంబరు 144లోని 6.04 ఎకరాలు భూమి ఇనాం పుంజగా, టీడీ నంబరు 1104గా పట్టాదారుగా సాగి పద్మనాభరాజు పేరు నమోదై ఉందని పేర్కొన్నారు. అలాగే ప్రస్తుతం 1బి రికార్డుల్లో 1బి ఖాతా నంబరు 442గా నమోదై ఉండి గొని నంద కిషోర్ రెడ్డి పట్టాదారుడుగా ఉన్నారని పేర్కొన్నారు. దీంతో అధికారుల నివేదిక ప్రకారం ఆ భూములు మాన్సాస్ ట్రస్ట్‌కు చెందినవి కాకుండా ప్రైవేటు భూములగానే అధికార వర్గాలు భావిస్తున్నట్టు అయింది. కాగా ఈ విషయమై గొను నందకిషోర్ రెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు భూములను కొనుగోలు చేయగా మాన్సాస్ ట్రస్ట్ వారు తమ భూములని ఇబ్బందులు పెట్టడం సరికాదన్నారు. అలాగే మాన్సాస్ ట్రస్ట్ అధికారులు అక్కడే తమకు గల సర్వేనంబరు 95లో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసి తప్పిదం చేశారన్నారు. ఈ విషయాన్ని పోలీసులు దృష్టికి తీసుకు వెళ్తామని స్పష్టం చేశారు.

ఒడ్డుకు చేరిన చిన్నారి మృతదేహం



శౌర్య (పాతచిత్రం)

గాజువాక: యారాడ బీచ్‌లో రాకాసి అలలకు బలైపోయిన మూడేళ్ల చిన్నారి మృతదేహం మంగళవారం ఒడ్డుకు చేరింది. యారాడ తీరానికి కిలోమీటరు దూరంలో ఉన్న కొండపక్కకు మృతదేహం కొట్టుకొచ్చినట్టు స్థానికులు గమనించి సమాచారం ఇవ్వడంతో న్యూపోర్టు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఆ మృతదేహాన్ని ఈనెల 19న గల్లంతైన శౌర్యగా గుర్తించారు. స్టీల్‌ప్లాంట్ ఉద్యోగి నాగేశ్వరరెడ్డి కుమార్తె ఝాన్సీ భర్త రాజశేఖర్‌రెడ్డి ఈ సంఘటనలో మృతి చెందగా ఆమె పెద్ద కుమారుడు శౌర్య (3) గల్లంతైన విషయం తెలిసిందే. ప్రమాదం జరిగిన నాలుగు రోజుల తరువాత చిన్నారి మృతదేహం బయటకు రావడంతో ఆ కుటుంబం కన్నీటిపర్యంతమవుతోంది.

నేటి నుంచి హాకీ టోర్నీ

విశాఖ స్పోర్ట్స్: పాఠశాలల విద్యార్థులకు బుధవారం నుంచి రెండు రోజుల పాటు హాకీ టోర్నీ నిర్వహించనున్నారు. ఫ్రెండ్స్ హాకీ సంఘం ఆధ్వర్యంలో డీఎస్ఏ సహకారంతో ఈ టోర్నీ మున్సిపల్ స్టేడియంలో జరగనుంది. వీబీ నాయుడు స్మారక హాకీ టోర్నీ పేరిట నిర్వహించనున్న ఈ పోటీల్లో విశాఖనగర పరిధిలోని పది పాఠశాలలతో పాటు సింహాచలం, యలమంచిలి, నక్కపల్లి, స్టీల్‌ప్లాంట్, మధురవాడకు చెందిన 20 పాఠశాలల జట్లు తలపడనున్నాయి. బుధవారం ఉదయం 8 గంటలకే పోటీలు ప్రారంభం కానుండగా తొలిరోజు లీగ్ పోటీలు జరుగుతాయి. రెండోరోజు గురువారం నాకవుట్ పోటీలు జరగనున్నాయి.

నాటకం సమాజాన్ని కదిలిస్తుంది

ఎంకే రైనా



ప్రసంగిస్తున్న ఎం.కె రైనా

ఏయూక్యాంపస్(విశాఖతూర్పు): సమాజాన్ని ప్రభావితం చేసే శక్తి నాటనానికి, పాత్రికేయానికి ఉందని ప్రముఖ నటుడు, దర్శకుడు ఎం.కె రైనా అన్నారు. మంగళవారం ఉదయం ఏయూ జర్నలిజం విభాగం సమావేశ మందిరంలో వైజాగ్ ఫిలిం సొసైటీ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ వాస్తవిక అంశాలను ప్రతిబింబించే విధంగా నాటక, పాత్రికేయ రంగాలు పనిచేయాలన్నారు. సామాజిక స్పృహతో మెలగాలన్నారు. అవినీతి రహిత సమాజాన్ని నిర్మించడానికి కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ చల్లా రామకృష్ణ, బీఓస్ చైర్మన్ ఆచార్య పి.బాబి వర్ధన్, ఆచార్య డి.వి.ఆర్ మూర్తి, వీఎఫ్ఎస్ కార్యదర్శి ఎన్.ప్రకాశరావు, రమణ పాల్గొన్నారు.



విశాఖ సిటీ | బుధవారం | ఆగస్టు | 23 | 2017

యాంటీ స్నేక్ విషం వితరణ

తగరపువలస: చిట్టివలస ఈఎస్‌ఐ డిస్పెన్సరీకి భీమిలి మండలం చిప్పాడ దివీస్ లేబొరేటరీ యాజమాన్యం మంగళవారం రూ.5వేల విలువైన యాంటీ స్నేక్ విషం అందించారు. ఈ సందర్భంగా ఈఎస్‌ఐ సేవలను ఆ సంస్థ చిట్టివలస బ్రాంచ్ మేనేజర్ పి.రఘునాథ్ వివరించారు. డాక్టర్ కె.సుబ్బారావు, వై.శ్రీధర్, దివీస్ ప్రతినిధులు డి.సురేష్‌కుమార్, ఇ.ఎస్ నాగరాజు, డి.పైడినాయుడు పాల్గొన్నారు.

ఘనంగా చిరంజీవి జన్మదినం



రోగులకు రొట్టెలు పంపిణీ చేస్తున్న నాయకులు

భీమునిపట్నం: రాజ్యసభ సభ్యుడు, కేంద్ర మాజీ మంత్రి చిరంజీవి జన్మదినాన్ని ఇక్కడి కాంగ్రెస్‌పార్టీ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. పీసీసీ కార్యనిర్వాహక కార్యదర్శి కదిరి జగన్నాథం, పట్టణ పార్టీ కార్యదర్శి మైలిపల్లి లక్ష్మణరావు ఆధ్వర్యంలో కేక్‌కట్ చేయడంతో పాటు ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఇందులో మాజీ కౌన్సిలర్ పాసి స్వర్ణలత, నాయకులు తెడ్డు రాందాసు, వి. సత్యరాజు, ప్రగడ చంటి పాల్గొన్నారు.

యాప్ ద్వారా ఎండీఎం వివరాలు పంపాలి

పద్మనాభం: ప్రధానోపాధ్యాయులు పాఠశాల పని వేళల్లో మధ్యాహ్న భోజనం వివరాలను యాప్ ద్వారా ఉన్నతాధికారులకు పంపాలని మండల విద్యా శాఖ అధికారి ఎస్.సూరిబాబు సూచించారు. పద్మనాభం, రెడ్డిపల్లి స్కూల్ కాంప్లెక్సుల్లో మంగళవారం ఉపాధ్యాయులకు అభ్యసన సామర్థ్యాలను వెలికితీయంపై మన టీవీ ద్వారా జరిగిన శిక్షణ తరగతులను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ ఎండీఎం వివరాలను యాప్‌లో లేదా మెసేజ్ ద్వారా పంపించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. స్కూల్ కాంప్లెక్సు హెచ్‌ఎంలు వి.శంకరరావు, ఆర్.రత్నమాల పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ఆనందపురం : మండలంలోని భీమన్నదొరపాలెం ప్రాథమిక పాఠశాల నుంచి బదిలీ అయిన ఉపాధ్యాయులను మంగళవారం స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్దలు సన్మానించారు. హెచ్‌ఎం వై.వి.రమణ, మరో ఉపాధ్యాయుడు గణేష్ బదిలీ అయ్యారు. ఈ మేరకు సర్పంచ్ జోగ దాలెమ్మ, ఉప సర్పంచ్ మొల్లి దేవుడు, వైఎస్సార్ సీపీ మండల యూత్ అధ్యక్షుడు గొలగాని పైడిరాజు, నాయకులు ఒమ్మి దేవుడు, మైలపల్లి నల్లయ్యలు ఉపాధ్యాయులను సన్మానించి మెమెంటోలు బహూకరించారు. హెచ్‌ఎం అరుణ కుమారి, స్థానిక నాయకులు రమణ, రామకృష్ణ, తుమ్మ వీరన్న పాల్గొన్నారు.

బలహీనవర్గాల పేరుతో బడా వ్యాపారం

- సిట్‌కు ఫిర్యాదు చేసిన రేవళ్లపాలెం వాసులు
- విచారణ జరిపిన అధికారులు



ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఆర్ఐ తదితరులు

మధురవాడ: విశాఖ రూరల్ మధురవాడ రెవెన్యూ గ్రామం పరిధి సర్వే నంబరు 214లో బలహీన వర్గాల కాలనీలో పేదల పేరుతో పెద్దలు 4,5 ప్లాట్లు చేజిక్కించుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని సిట్‌కు ఫిర్యాదు అందింది. దీనిపై విచారణ చేసి అనర్హులను రద్దుచేసి నిజమైన పేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని అందులో పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం ఫిర్యాదుపై ఎంఆర్ఐ రాంబాయి ఆధ్వర్యంలో బృందం విచారణ చేపట్టింది. ఫిర్యాదు దారులు అయిన కిల్లాన పోలినాయుడు, చిట్టి. రామలక్ష్మి, జోగి ఎల్లమ్మ, జగ్గుపల్లి జయలక్ష్మి, బొల్లి నర్సియ్యమ్మలను విచారించి వారి ఆరోపణలు, అభ్యంతరాలు నమోదు చేశారు. అలాగే వీరు అనర్హులు అని ఫిర్యాదు ఇచ్చిన వారిని కూడా కొంత మందిని పిలిపించి విచారణ నిర్వహించి అందుబాటులో ఉన్న వారి నుంచి స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. ఈ సందర్భంగా ఫిర్యాదు దారులు మాట్లాడుతూ ఇక్కడ కొంత మంది వ్యక్తులు తమకు 1999లో పట్టాలు వచ్చాయని చెబుతున్నారని పైగా వీరు ఇక్కడే కాకుండా ఇతర కాలనీల్లో కూడా ప్లాట్లు చేజిక్కించుకున్నారని తెలిపారు. వీరు అర్హులు కాదు కనుకనే వీరికి కేటాయించిన ప్లాట్స్ ఆధీనంలోకి తీసుకోలేక పోయారని అన్నారు. పైగా బలహీలన వర్గాల కాలనీలో భారీ భవంతులు నిర్మాణం చేయడమే కాకుండా పెద్ద వ్యాపారం చేస్తున్నారు. దీనిలో ఒకరిద్దరి బయట వ్యక్తుల ప్రమేయం ఉందని చెప్పారు. ఈ సందర్భంగా రాంబాయి ఇరువురి నుంచి స్టేట్‌మెంట్స్ రికార్డు చేసి ఉన్నతాధికారుల దృష్టిలో పెడతామని చెప్పారు. కార్యక్రమంలో సర్వేయర్ కె.అప్పన్న, వీఆర్వోలు కె.అప్పారావు, పద్మలు, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు. సర్వే నంబరు 363/3 తదితర ప్రాంతాల్లో కూడా మరో బృందం విచారణ చేపట్టింది. పలు అంశాలపై ఆరా తీసింది.

గ్రామీణ వైద్యులకు ప్రభుత్వ పరంగా గుర్తింపు

ఆనందపురం :



మంత్రి కామినేని శ్రీనివాసరావును కలిసిన గ్రామీణ వైద్యులు

గ్రామీణ వైద్యులకు పూర్తి స్థాయి శిక్షణను అందించి ప్రభుత్వ పరంగా గుర్తింపు కల్పించడానికి ఆరోగ్య శాఖా మంత్రి కామినేని శ్రీనివాసరావు హామీ ఇచ్చారని సంఘం ప్రతినిధులు తెలిపారు. వారు మంగళవారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల అమరావతిలో మంత్రిని కలిసి సమస్యలను వివరించడం జరిగిందన్నారు. అలాగే తాము చేస్తున్న సేవలను వివరించగా, ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులను పారా మెడికల్ సిబ్బందిగా గుర్తించి, సర్టిఫికెట్‌లు అందజేసి చట్టబద్ధత కల్పిస్తామన్నారని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర ఫెడరేషన్ అధ్యక్షుడు రాజా సిద్ధార్థ, కార్యదర్శి కరెళ్ల గణపతి, సంయుక్త కార్యదర్శి అచ్చిరెడ్డి, జోనల్ కార్యదర్శి జంగం జోషి, మండల శాఖ అధ్యక్షుడు కె.నారాయణరావు, కార్యదర్శి సుధాకర్‌రెడ్డి ఉన్నారు.

దరఖాస్తుల స్వీకరణలో జాగ్రత్త



నిర్వాహకులకు సూచనలిస్తున్న తహసీల్దారు ఈశ్వరరావు

ఆనందపురం : వివిధ అవసరాలపై ప్రజల చేసుకుంటున్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, అప్‌లోడ్ చేయాలని మీ సేవా కేంద్రాల నిర్వాహకులకు తహసీల్దారు కె.వి.ఈశ్వరరావు సూచించారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో మంగళవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. తహసీల్దారు మాట్లాడుతూ భూ హక్కులు మార్పిడి కోసం వచ్చే దరఖాస్తులకు అన్ని ఆధారాలు ఉన్నాయో లేవో పరిశీలించాలన్నారు. కులం, వివిధ ధ్రువ పత్రాలు కోసం వచ్చే దరఖాస్తులకు ముందు జారీ చేసిన ధ్రువ పత్రాలు జత చేసే విధంగా దరఖాస్తు దారులకు అవగాహన కల్పించాలన్నారు. ఆధారాలు లేకుండా దరఖాస్తులను అప్‌లోడ్ చేస్తే తిరస్కరణకు గురవుతాయని చెప్పారు. నిర్లక్ష్య ంగా వ్యవహరించే సిబ్బంది పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

100 మందికి ఎమ్మార్ వ్యాక్సిన్

తగరపువలస: జీవీఎంసీ భీమిలి జోన్ 28వ వార్డు బాలాజీనగర్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఆరోగ్యసిబ్బంది 100 మంది చిన్నారులకు మీజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్లు ఇచ్చారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జి.లక్ష్మికుమారి, ఉపాధ్యాయుడు వరకవి రత్నగిరి,ఎఎన్ఎం వరలక్ష్మి, ఆశ కార్యకర్త ఎ.లక్ష్మి, యాజమాన్య కమిటీ ప్రతినిధులు సంతోష్, సూరిబాబు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం



పూజలు నిర్వహిస్తున్న పెద్దలు

కొమ్మాది/మధురవాడ: బక్కన్నపాలెంలో శ్రీ అభయాంజనేయ ఆలయం 18వ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త పోతిన వెంకటరమణబాబు తమల పాకులు, సింధూరాలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాద వితరణ చేశారు.వడలు, ప్రత్యేక వంటకాలు స్వామివారికి నివేదించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పెద్దలు నాయని శ్రీను, బంక పోతురాజు పాల్గొన్నారు.

ధ్రువపత్రాలతో కౌలు రైతులకు రుణాలు



రైతులకు సూచనలిస్తున్న మోసె

ఆనందపురం : కౌలు రైతులు సాగు ధ్రువీకరణ పత్రాలు బ్యాంకుల్లో సమర్పించి రుణాలు పొందవచ్చని అనకాపల్లి ఏరువాక కేంద్రం కో–ఆర్డినేటర్ కె.మోసె సూచించారు. మండలంలోని పొడుగుపాలెం, బంటుబిల్లి కళ్లాలు మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోసె మాట్లాడుతూ కౌలుదారులు వ్యవసాయ శాఖ అధికారులు ద్వారా బ్యాంకులను సంప్రదిస్తే రుణాలు అందిస్తారన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్త ప్రదీప్ మాట్లాడుతూ వరిలో దమ్ము చేసేటప్పుడు ఎకరానికి 50 కిలోల డీఏపీ, 25 కిలోలు యూరియా, 20 కిలోల ఎంఓపీ వేయాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ భీమిలి డివిజన్ ఏడీ సి.హెచ్.సుబ్రహ్మణ్యం, వ్యవసాయాధికారి బి.శివకోమలి, విస్తరణాధికారి శ్రీనివాస్, ఆత్మ ఏటీఎం నీలిమ, ఎంపీఈఓ శ్రీను పాల్గొన్నారు.

పార్టీ బలోపేతంపై దృష్టి



మాట్లాడుతున్న మంత్రి గంటా

భీమునిపట్నం: భీమిలి నియోజకవర్గంలో టీడీపీని మరింత బలోపేతం చేయడానికి అందరు దృష్టిసారించాలని రాష్ట్ర మానవవనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఇక్కడ తన క్యాంపు కార్యాలయంలో జరిగిన పార్టీ నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల వల్ల పార్టీకి మంచి గుర్తింపు లభిస్తోందని చెప్పారు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలు ముగిసిన తర్వాత జీవీఎంసీ ఎన్నికలు జరుగుతాయని దీనికి అందరూ సిద్ధంగా ఉండాలని సూచించారు. బీచ్‌రోడ్డులోని ఐదు పంచాయతీలు అక్కడివారి కోరిక మేరకు అలాగే వదిలివేయడం జరిగిందని తెలిపారు. వచ్చే నెల నుంచి జరిగే ఇంటింటికీ టీడీపీ కార్యక్రమాన్ని పక్కాగా చేపట్టాలని సూచించారు. ఇందులో మాజీ మంత్రి అప్పలనరసింహరాజు,ఎంపీపీ యరబాల కృష్ణవేణి పాల్గొన్నారు.

బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ

తగరపువలస: ఇక్కడ సమీపంలోని టి.నగరపాలెం గ్రామంలో నాలుగు రోజుల కిందట పేమోన్మాది చేతులో చనిపోయిన రూప కుటుంబ సభ్యులను మంగళవారం చైతన్య మహిళ సంఘం సభ్యులు పరామర్శించారు. ఆ సంఘ రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజేశ్వరి మృతురాలి తండ్రి సూరిబాబు, బాబాయ్ రవి, పిన్ని నీరజ, తాతయ్య ఎల్లయ్య, నానమ్మ అప్పచ్చమ్మలను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు జరగడం ఎంతో దురదృష్టమని అన్నారు. విదేశాల్లో 18 ఏళ్ల లోపు పిల్లకు ఇంటర్నెట్ వాడకం నిషేధమని ఆ పద్ధతిని మనదేశంలో కూడా అమలు చేయాలని కోరారు. ఇందులో విశాఖ జిల్లా కార్యదర్శి అన్నపూర్ణ, సభ్యులు పాల్గొన్నారు. ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కె. నాగమణి మృతురాలి కటుంబ సభ్యులను పరామర్శించారు. ఇందులో నాయకురాలు భాగం లక్ష్మి, ఇతర సభ్యులు పాల్గొన్నారు. కె. అరసవల్లి, ఇతర సభ్యులు పరామర్శించారు.

సాంకేతికతపై ఫొటో గ్రాఫర్లకు అవగాహన



ఆనందపురం : మండలంలోని శొంఠ్యాంలో మంగళవారం ఫొటో గ్రాఫర్లకు అవగాహన కార్యక్రమం జరిగింది. అసోసియేషన్ ప్రతినిధి శరగడం రాము మాట్లాడుతూ ఫొటో గ్రఫీ ఉత్పత్తుల ముడి సరుకులు పై జీఎస్టీ భారం బాగా పడిందన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు ఎస్.ఆర్.సి.మోహన్, కర్రి రమణ తదితరులు పాల్గొన్నారు.

30 మంది అధికారులపై చర్యలు

- పట్టాల పంపిణీలో చేతివాటం
- ప్రభుత్వానికి నివేదించిన ఆర్‌జీటీ బృందం
- దందా సాగించిన టీడీపీ నేతలపై చర్యలు శూన్యం
- తమదేం తప్పులేదంటున్న అధికారులు

సాక్షి, విశాఖపట్నం :

పట్టాల పంపిణీలో చేతివాటం ప్రదర్శించిన అధికారులపై కొరడా ఝుళిపించేందుకు రంగం సిద్ధమవుతోంది. కానీ రూ.వేలకు వేలు వసూళ్ల దందా సాగించిన అధికార టీడీపీ నేతలు, ప్రజాప్రతినిధులపై మాత్రం చర్యలు తీసుకునేందుకు జిల్లా యంత్రాంగం మీనమేషాలు లెక్కిస్తోంది.

స్టీల్‌ప్లాంట్ ప్రగతి మైదానంలో గత నెల 26న ముఖ్యమంత్రి చంద్రబాబు అట్టహాసంగా పట్టాలు పంపిణీ చేశారు. రెండో విడత పట్టాల పండగలో జీవో నెం.296 ప్రకారం 15,650 మందికి, గాజువాక భూ సమస్యకు సంబంధించి జారీ చేసిన జీవో 301 ప్రకారం మరో 5386 మందికి పట్టాలు పంపిణీ చేశారు. గతేడాది 30,686మందికి పంపిణీ చేయగా, ఈ ఏడాది 21,225 మందికి పంపిణీ చేశారు. పట్టాల పంపిణీ మాటున అధికార టీడీపీ నేతలు వసూళ్ల దందా సాగిస్తున్నారంటూ 'సాక్షి' గతంలో పలుమార్లు వరుస కథనాలు ప్రచురించింది. ఒక్కో పట్టాదారుడి నుంచి రూ.25వేల నుంచి రూ.50వేల వరకు వసూలు సాగించినట్టు ఆరోపణలొచ్చాయి. పట్టాల మంజూరులో అధికారులు కూడా చేతివాటం ప్రదర్శిస్తున్న విషయాన్ని సాక్షి అప్పట్లో బట్టబయలు చేసింది. పట్టాల పంపిణీ సందర్భంగా ఎవరైనా డబ్బులు డిమాండ్ చేశారా?అంటూ 'రియల్ టైమ్ గవర్నెన్స్' (ఆర్‌టీజీ) ఆధ్వర్యంలో ప్రభుత్వం ఇటీవల ప్రజాభిప్రాయ సర్వే చేపట్టింది. ఈ సర్వేలో సుమారు 60శాతం మంది స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ నేతలు, ద్వితీయ, తృతీయ శ్రేణి నేతలు తమ వద్ద వసూళ్ల దందా సాగించారని బాధితులు చెప్పినట్టు తెలిసింది. కానీ కొద్దిమంది మాత్రమే అధికారులు లంచాలడిగారని చెప్పుకొచ్చారు. ఈ విధంగా 30 మంది అధికారులు లంచాలు అడిగినట్టు ఆర్‌టీజీ అధికారుల బృందం ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చింది. అధికారులు, ప్రజాప్రతినిధుల వసూళ్ల పర్వంపై ఈ బృందం ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. టీడీపీ నేతల వసూళ్ల పర్వంపై సర్వేలో వెలిబుచ్చిన అభిప్రాయాలను తొక్కిపెట్టి కేవలం అధికారులే లంచాలు అడిగినట్టు ప్రకటించింది. సోమవారం అమరావతిలో జరిగిన సమీక్షలో ఆర్‌జీటీ బృందం ఇచ్చిన నివేదికపై సమీక్షించిన సీఎం చంద్రబాబు ఆ 30మంది అధికారుల నుంచి సొమ్ము రికవరీ చేసి బాధితులకు ఇప్పించడంతో పాటు వారిపై చర్యలు తీసుకోవాలంటూ ఆదేశించారు.



పట్టాలు పంపిణీ చేస్తున్న సీఎం చంద్రబాబు (ఫైల్)

చర్యలు తప్పవు

పట్టాల పంపిణీ సందర్భంగా లబ్ధిదారుల నుంచి లంచాలు తీసుకున్నట్టు ఆర్‌జీటీ బృందం నిర్ధారించిన ఆ 30 మందిపై చర్యలు తప్పవు. ఆర్‌జీటీ బృందం ప్రభుత్వానికి సమర్పించిన నివేదికను తెప్పించుకుని బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. బాధితులను కూడా విచారించి వారి నుంచి ఎంతమేర వసూలు చేసారో తెలుసుకుని ఆ సొమ్ము రికవరీ చేసి బాధితులకు ఇప్పించే ప్రయత్నం చేస్తాం. వారం రోజుల్లో ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తాం.

– ప్రవీణ్‌కుమార్, కలెక్టర్

ఇదిలా ఉంటే..

పట్టాల పంపిణీలో అధికార పార్టీ నేతలే రూ.కోట్లు దండుకున్నారని, కానీ పైకి మాత్రం తమను బలి పశువులను చేస్తున్నారంటూ అధికారులు వాపోతున్నారు. పట్టాల పంపిణీపై సమగ్ర విచారణ జరిపితే వసూళ్ల దందా సాగించిన వారే కాదు..జరిగిన అవకతవకలు కూడా వెలుగు చూస్తాయని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. చాలా చోట్ల గెడ్డ, వక్ఫ్, దేవాదాయ భూములనే కాదు..చివరకు క్రమబద్ధీకరణ చేయడానికి వీల్లేని కొండవాలు స్టీల్ ప్లాంట్ భూముల్లోని ఆక్రమణలను క్రమబద్ధీకరిస్తూ పట్టాలు ఇచ్చేశారంటున్నారు. ప్రభుత్వ భూముల్లో ఇటీవల వేసిన పాకలను కూడా ఈ జాబితాలో చేర్చారని, అధికార టీడీపీ నేతలు చాలా చోట్ల ఎమ్మెల్యేల అండదండలతో ప్రభుత్వ స్థలాల్లో షెడ్లు వేసి టీడీపీ కార్యకర్తలే రెగ్యులరైజ్ చేయించుకున్నారని వామ పక్షాల నేతలు ఆరోపిస్తున్నారు.

అంతర్జాతీయ కిక్‌బాక్సింగ్ రిఫరీలకు అభినందన



రిఫరీలను అభినందిస్తున్న మంత్రి గంటా శ్రీనివాసరావు

గాజువాక : అంతర్జాతీయ కిక్‌బాక్సింగ్ రిఫరీలుగా విశాఖకు చెందిన ఆరుగురు కిక్‌బాక్సర్లు ఎంపికయ్యారు. మహారాష్ట్రలో ఇటీవల జరిగిన అంతర్జాతీయస్థాయి కిక్‌బాక్సింగ్ అండ్ జడ్జెస్ సెమినార్–2017కు ఆంధ్రప్రదేశ్ నుంచి హాజరైనవారిలో ఆర్.వేణు, దుర్గా, సునీల్ కుమార్, సామ్యూల్‌రాజ్, సంతోష్‌కుమార్, వినోద్ పృథ్వీ అంతర్జాతీయ కిక్‌బాక్సింగ్ రిఫరీలుగా ఉత్తీర్ణత సాధించారని కిక్‌బాక్సింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు కరణంరెడ్డి నర్సింగరావు తెలిపారు. ఈ సందర్భంగా వారిని రాష్ట్రమంత్రి గంటా శ్రీనివాసరావు తన నివాసంలో మంగళవారం అభినందించి సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో కిక్‌బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి జి.ఆనందబాలు పాల్గొన్నారు.

పాత పనులకు జీఎస్టీ తగదు: రైల్వే కాంట్రాక్టర్స్



స్టేషన్ వద్ద నిరసన తెలియజేస్తున్న రైల్వే కాంట్రాక్టర్స్

తాటిచెట్లపాలెం (విశాఖ ఉత్తర): దేశవ్యాప్తంగా రైల్వే కాంట్రాక్టర్స్ ఈ నెల 20 నుంచి ''టూల్ డే'' ను నిర్వహిస్తున్నారు. ఇంతవరకు రైల్వే సివిల్ కాంట్రాక్ట్ పనులకు 3.5శాతం ట్యాక్స్ విధానం అమల్లో ఉండగా జీఎస్టీ విధానం వల్ల అధిక భారం పడుతుందని వారు వాపోయారు. స్టేషన్ ఎదుట మంగళవారం వారు నిరసన తెలిపారు. జీఎస్టీ విధానం పాత పనులకు మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఐఎంబీఎల్‌లో లింగేశ్వరరావు ప్రతిభ



ఐఎంబీఎల్ ట్రోఫీతో ఉక్కు క్రీడాకారుడు లింగేశ్వరరావు

ఉక్కునగరం (గాజువాక) : ఇండియన్ మాస్టర్స్ బ్యాడ్మింటన్ లీగ్ (ఐ.ఎం.బీ.ఎల్) పోటీల్లో స్టీల్ ప్లాంట్‌కు చెందిన అంతర్జాతీయ క్రీడాకారుడు బి.వి.ఎస్.కె. లింగేశ్వరరావు ప్రతిభ కనబరిచి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. ఈనెల 13 నుంచి 15 వరకు తిరుపూర్‌లో జరిగిన పోటీల్లో దేశవ్యాప్తంగా ఉన్న ఎస్.ఎన్.జే.కింగ్స్ (చెన్నై), రిస్టీ మాస్టర్స్ (ఢిల్లీ), హరికేణ్ వారియర్స్ (హైదరాబాద్), మోహన్ అకాడమీ (తిరుపూర్), షైనింగ్ స్టార్స్ (కోల్‌కతా), అమరావతి లెజెండ్స్ (ఆంధ్ర)..ఇలా ఏడు జట్లు పాల్గొన్నాయి. ఈ మొత్తం పోటీల్లో నాలుగు పోటీల్లో పాల్గొని గెలుపొందిన ఎస్.ఎన్.జే కింగ్స్ జట్టు ట్రోఫీ కైవసం చేసుకుంది. పోటీల్లో లింగేశ్వరరావు కీలకంగా వ్యవహరించి ప్రశంసలు అందుకున్నారు. స్టీల్‌ప్లాంట్ స్పోర్ట్స్ విభాగంలో ఫోర్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న లింగేశ్వరరావు ట్రోఫీ సాధించడం పట్ల ఉక్కు వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

వామ్మో..వర్షం

- పిడుగులతో భయాందోళన
- విద్యుత్ పరికరాలు దగ్ధం
- పొంగిన వాగులు, గెడ్డలు
- సహాయ చర్యలు చేపట్టిన యంత్రాంగం

సబ్బవరం (పెందుర్తి) : మండల పరిధిలో మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షం జనానికి తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. భాటజంగాలపాలెం పంచాయితీ పరిధిలోని అజయ్‌నగర్ (మర్రిపాలెం)లో భారీ వర్షంతో పాటు అదే సమయంలో వరుసగా పిడుగులు పడ్డాయి.

- గ్రామానికి చెందిన బోజంకి అప్పలనాయుడు ఆవు మృతిచెందింది. సుమారు రూ.25 వేల విలువైన 5 నెలల వయస్సున ఆవు మృతిచెందడంతో ఆయన గగ్గోలు పెట్టాడు.
- పిడుగుపాటుకు గ్రామంలోని చాలా ఇళ్లల్లో విద్యుత్ సంబంధిత పరికరాలు షార్ట్‌సర్క్యూట్ గురై దగ్ధమయ్యాయి.
- గోటివాడ కాలనీలోని సుమారు 300 ఇళ్ల వద్ద వరద నీరు పారింది. గ్రామానికి చెందిన విరోతి అప్పలనాయుడు ఇంటి పైనుంచి వరద నీరు ఉధృతంగా ప్రవహించడంతో కుటుంబసభ్యులు ఆందోళన చెందారు. వరద ఉధృతికి ద్విచక్రవాహనాలు కొట్టుకుపోయినట్టు తెలిపారు.



భారీ వర్షానికి గోటివాడ కాలనీలో పొంగిపొర్లుతున్న వరద నీరు

- సాయినగర్ కాలనీలో వరదనీరు కారణంగా ఐదు ఇళ్లు ముంపునకు గురయ్యాయి.
- ఆసకపల్లి సర్వేనంబర్–1లో వజ్రాల కొండ నుండి వచ్చిన నీరు వల్ల ఇబ్బంది తప్పలేదు. సాయినగర్ కాలనీలోని గెడ్డను స్థానికులు ఆక్రమించి మట్టితో కప్పేయడంతో ఆ కాలనీలోకి వరదనీరు వచ్చి చేరింది. దీంతో ఐదు పక్కా ఇళ్లు ముంపునకు గురయ్యాయి. ఇళ్లల్లోని విలువైన ఫ్రిజ్‌లు, టీవీలు, పుస్తకాలు, విలువైన పత్రాలు తడిసి ముద్దయ్యాయి. ప్రభుత్వం తమను అదుకోవాలని స్థానికులు వాపోతున్నారు. స్థానిక సర్పంచ్ దనిమిరెడ్డి శ్రీనివాసరావు, నాయుకులు అక్కుబాబు, కర్రిబాబు జేసీబీ సాయంతో అక్కడి గెడ్డ నుంచి వరదనీరు ముందుకుపోయేలా చర్యలు చేపట్టారు.



పిడుగుపాటుకు భాటజంగాలపాలెం శివారు అజయ్‌నగర్‌లో మృతిచెందిన ఆవు

వినాయక చవితికి ప్రత్యేక రైళ్లు



సికింద్రాబాద్-విశాఖపట్నం, విశాఖపట్నం - తిరుపతి మధ్య ...

తాటిచెట్లపాలెం (విశాఖ ఉత్తర) : వినాయక చవితి నేపథ్యంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ సికింద్రాబాద్ – విశాఖ, విశాఖ–తిరుపతి మధ్య ప్రత్యేక రైళ్లను నడపనున్నట్టు ఈస్ట్‌కోస్ట్ రైల్వే వాల్తేర్ డివిజన్, డివిజనల్ కమర్షియల్ మేనేజర్ జి.సునీల్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు.

సికింద్రాబాద్–విశాఖ–సికింద్రాబాద్ (2 సర్వీసులు)

ప్రత్యేక రైలు నం.07016–సికింద్రాబాద్‌లో ఈనెల 24న గురువారం సాయంత్రం 17.55గంటలకు బయలుదేరి 25న శుక్రవారం ఉదయం 6.50గంటలకు విశాఖ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో 07015 నంబరు రైలు విశాఖలో ఈ నెల 27న ఆదివారం సాయంత్రం 17.00గంటలకు బయలుదేరి సోమవారం ఉదయం 5.50గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది.

విశాఖ–తిరుపతి–విశాఖ

ప్రత్యేక రైలు నం.07488–విశాఖలో ఈనెల 25న శుక్రవారం రాత్రి 19.20గంటలకు బయలుదేరి మరుచటిరోజు ఉదయం 8.10గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో నం.07487రైలు తిరుపతిలో ఈనెల 26న శనివారం రాత్రి 20.00గంటలకు తిరుపతిలో బయలుదేరి మరుచటి రోజు ఉదయం 10.30గంటలకు విశాఖ చేరుకుంటుంది.

హౌరా–బెంగళూరు మధ్య ప్రత్యేక రైళ్లు

తాటిచెట్లపాలెం (విశాఖ ఉత్తర) : ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని హౌరా–బెంగళూరు మధ్య ప్రత్యేక రైళ్లు నడపనున్నట్టు ఈస్ట్ కోస్ట్ రైల్వే, వాల్తేర్ డివిజన్, డివిజనల్ కమర్షియల్ మేనేజర్ జి.సునీల్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు.

02501 రైలు కేఎస్సార్ బెంగళూరు సిటీ–హౌరా మధ్య కేఎస్సార్ బెంగళూరు సిటీలో 22న ఉదయం 03.10గంటలకు బయలుదేరి రాత్రి 22.45గంటలకు విశాఖ చేరుకుని ఇక్కడ నుంచి రాత్రి 23.05గంటలకు బయలుదేరి మరుచటి రోజు మధ్యాహ్నం 13.55గంటలకు హౌరా చేరుకుంటుంది. తిరుగుప్రయాణంలో హౌరాలో ఆగస్ట్ 27న ఉదయం 01.05గంటలకు బయలుదేరి విశాఖకు మధ్యాహ్నం 15.30గంటలకు చేరుకుని ఇక్కడ నుంచి 15.50గంటలకు బయలుదేరి మరుచటిరోజు ఉదయం 11.50గంటలకు బెంగళూరు సిటీ చేరుకుంటుంది.

హౌరా–యశ్వంత్‌పూర్ మధ్య ప్రత్యేక రైలు

02552 హౌరా–యశ్వంత్‌పూర్ ప్రత్యేక రైలు హౌరాలో ఈ నెల 24న ఉదయం 10గంటలకు బయలుదేరి రాత్రి 22గంటలకు విజయనగరం చేరుకుని అక్కడ నుంచి 22.10గంటలకు బయలుదేరి మరుచటి రోజు సాయంత్రం 18.25గంటలకు యశ్వంత్‌పూర్ చేరుకుంటుంది.

కేఎస్ఆర్ బెంగళూరు సిటీ–హౌరా ప్రత్యేక రైలు

ఈ రైలు 02509 బెంగళూరు కంటోన్మెంట్–హౌరా ప్రత్యేక రైలు. కేఎస్సార్ బెంగళూరు సిటీలో ఈనెల 23న రాత్రి 23.40గంటలకు బయలుదేరి మరుచటి రోజు రాత్రి 19.15గంటలకు విశాఖ చేరుకుని అక్కడ నుంచి రాత్రి 19.35గంటలకు బయలుదేరి మరుచటి రోజు ఉదయం 10.55గంటలకు హౌరా చేరుకుంటుంది.

మాల్డా టౌన్–బెంగళూరు కంటోన్మెంట్‌ల మధ్య ప్రత్యేక రైలు

రైలు నెం.02504 మాల్డా టౌన్–బెంగళూరు కంటోన్మెంట్ రైలు మాల్డా టౌన్‌లో ఆగస్ట్ 23న ఉదయం 06.50గంటలకు బయలుదేరి, 24 ఉదయం 02.0గంటలకు విశాఖపట్నం చేరుకుని ఇక్కడ నుండి 02ః30గంటలకు బయలుదేరి అదేరోజు రాత్రి 21.15గంటలకు బెంగళూరు కంటోన్మెంట్ చేరుకుంటుంది.

డిజిటల్ వైపు ఈపీడీసీఎల్ అడుగులు

- బిల్లుల చెల్లింపునకు భారత్ క్యూఆర్, భీమ్ యాప్‌లు అనుసంధానం
- అవగాహన కల్పించేందుకు సిబ్బందికి శిక్షణ
- ఈ నెల 8 నుంచి అమల్లోకి వచ్చిన కొత్త విధానం
- ఏడాది నాటికి 90 శాతం చేరుకునేందుకు లక్ష్యం


శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న సీఎండీ నాయక్

సాక్షి, విశాఖపట్నం:

ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) డిజిటల్ రంగం వైపు అడుగులేస్తోంది. నగదు రహిత చెల్లింపుల విధానాన్ని విస్తృతం చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. వినియోగదారులు బిల్లులను యాప్‌ల ద్వారా చెల్లించేలా ప్రయత్నాలు మొదలుపెట్టింది. కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో భీమ్–యూపీఐ యాప్, భారత్ క్యూఆర్‌లను ఈపీడీసీఎల్ అనుసంధానం చేసింది. ఈ నెల 8న తొలిసారిగా ఈ విధానాన్ని ప్రారంభించింది. ఇప్పటివరకు దాదాపు 2 వేల మంది వినియోగదారులు ఇందులో చేరారు. ఏడాది కాలంలో 90 శాతం మంది వినియోగదార్లను ఈ యాప్‌లతో మొబైల్ ఫోన్ల ద్వారా చెల్లింపులు జరిపేలా చూడాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఈపీడీసీఎల్ పరిధిలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలున్నాయి. ఈ ఐదు జిల్లాల్లో సుమారు 56 లక్షల విద్యుత్ కనెక్షన్లున్నాయి. వీటిలో సుమారు 3,500 హెచ్‌టీ కనెక్షన్లున్నాయి. ఈపీడీసీఎల్‌కు వచ్చే మొత్తం ఆదాయంలో 65 శాతం హెచ్‌టీ కనెక్షన్ల ద్వారానే వస్తోంది. మిగతా 35 శాతం


భారత్ క్యూఆర్, భీమ్ యాప్‌లు

రాబడి ఎల్‌టీ వినియోగదారుల నుంచి లభిస్తోంది. దాదాపు హెచ్‌టీ వినియోగదారులంతా ఆన్‌లైన్/డిజిటల్ చెల్లింపులే జరుపుతున్నారు. ఎల్‌టీ వినియోగదార్ల ద్వారా పెద్ద నోట్ల రద్దుకు ముందు 7 శాతం డిజిటల్ చెల్లింపులు జరగ్గా ప్రస్తుతం అది 19 శాతానికి పెరిగింది. దీంతో దేశంలోని డిస్కంల్లోకెల్లా ఈపీడీసీఎల్ డిజిటల్ చెల్లింపుల్లో ఐదో స్థానాన్ని సంపాదించుకుంది. ఇప్పుడీ సంఖ్యను 90 శాతానికి పెంచాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. ఇందు కోసం ప్రస్తుత భీమ్–యూపీఐ, భారత్ క్యూర్ యాప్‌లను ప్రవేశపెట్టడం ద్వారా లక్ష్యాన్ని చేరుకోవచ్చని భావిస్తోంది. ఈ యాప్‌లపై వినియోగదారుల్లో అవగాహన కల్పించనున్నారు. దీనికోసం తొలుత ఎలక్ట్రిసిటీ రెవెన్యూ ఆఫీసు (ఈఆర్‌వో) సిబ్బంది, రెవెన్యూ క్యాషియర్లు, కాల్‌సెంటర్ సిబ్బందికి ఈపీడీసీఎల్ ఐటీ విభాగం నిపుణులతో శిక్షణ ఇస్తారు.

త్వరలో అసిస్టెంట్ అకౌంట్స్ అధికారులు, జూనియర్ అకౌంట్స్ అధికారులకు శిక్షణ ఇవ్వనున్నారు. వీరంతా బిల్లులు చెల్లింపులకు వచ్చే వారికి ఈ సరికొత్త యాప్‌లు, నగదు రహిత డిజిటల్ చెల్లింపుల ఆవశ్యకతను, ప్రయోజనాలను వివరిస్తారు. అలాగే మేళాలు, కరపత్రాలు, పోస్టర్ల ద్వారా ప్రచారం చేయనున్నారు. దీనిపై ఎవరికైనా సందేహాలుంటే ఈపీడీసీఎల్ టోల్‌ఫ్రీ నంబరు 1912కి ఫోన్ చేసి నివృత్తి చేసుకోవచ్చు. ఈ యాప్‌ల ద్వారా బిల్లులను చెల్లించే వారు రూ.2 వేల వరకు గరిష్టంగా రూ.2.50, కనిష్టంగా ఒక రూపాయి చొప్పున, రూ.2 వేల బిల్లు పైబడిన వారు రూ.6.50 వరకు చార్జి వసూలు చేస్తారు.

శిక్షణ కార్యక్రమం ప్రారంభం..

ఈపీడీసీఎల్ పరిధిలోని ఐదు జిల్లాల ఈఆర్‌వో, రెవెన్యూ క్యాషియర్లకు మంగళవారం నగరంలోని కార్పొరేట్ కార్యాలయంలో ఈ సరికొత్త యాప్‌లపై శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎండీ ఎం.ఎం.నాయక్ మాట్లాడుతూ ఈ యాప్‌ల ద్వారా బిల్లుల చెల్లింపు సులభతరమవుతుందన్న విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. ఈఆర్‌వో కార్యాలయాలు, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్‌లు, గ్రామాల్లో శిబిరాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో డైరెక్టర్ (ఫైనాన్స్) టీవీఎస్ చంద్రశేఖర్, సీజీఎం (ఎక్స్‌పెండిచర్) జి.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతి విగ్రహాల పంపిణీ


భక్తులకు వినాయక ప్రతిమలు అందజేస్తున్న ఎమ్మెల్సీ మాధవ్, గాయత్రి

బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు): వీ టీమ్ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. బీచ్‌రోడ్డులోని కాళీమాత ఆలయంలో మంగళవారం చేపట్టిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ మాధవ్, మిస్సెస్ సౌత్ ఇండియా గాయత్రి హాజరై భక్తులకు విగ్రహాలు అందజేశారు. ఈసందర్భంగా మాధవ్ మాట్లాడుతూ పర్యావరణ కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. గాయత్రి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ఎనిమిదేళ్లుగా మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేయడం శుభ పరిణామమన్నారు. 300 మంది భక్తులకు విగ్రహాలు, పూజా పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో వీ టీం అధ్యక్షుడు వీరు మామ, భార్గవి ప్రొడక్షన్స్ చైర్ పర్సన్ దువ్వాడ లక్ష్మి పాల్గొన్నారు.

'ఆ ఎన్నిక చెల్లదు'

డాబాగార్డెన్స్ (విశాఖ దక్షిణం): గతేడాది జరిగిన జిల్లా శిష్టకరణాల సంఘ ఎన్నికే చట్టబద్ధమైనదని, ఇటీవల గాజువాకలో జరిగిన ఎన్నిక చెల్లదని జిల్లా శిష్టకరణాల ప్రతినిధి, శిష్టకరణాల జిల్లా ఎన్నికల అధికారి డి.కైలాసపతిరావు, సంఘం అధ్యక్షుడు ఎస్.ఎన్.కె.మహంతి, కార్యదర్శి మంత్రి నరసింహమూర్తి తెలిపారు. నగరంలోని శిష్టకరణాల సంఘం కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గతేడాది అక్టోబర్ 10న విశాఖ జిల్లాలో 24 శిష్టకరణాల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు, సంఘ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నిక ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిందన్నారు. సభ్యులందరూ ఎన్నుకున్న ఎన్నికే చట్టబద్ధమైనదన్నారు. అయితే కొంత మంది పదవులు రాలేదన్న అక్కసుతో గాజువాకలో సమావేశమై కొత్త కమిటీని ఏర్పాటు చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. దీనికి జిల్లాలో శిష్టకరణాల సంఘాలు పాల్గొనలేదని తెలిపారు. ఐకమత్యంగా ఉన్న విశాఖ జిల్లా శిష్టకరణాల సంఘంలో చిచ్చుపెట్టి విడగొట్టే ప్రయత్నం చేయడం తగదన్నారు. సమావేశంలో జిల్లా శిష్టకరణాల సంఘం కోశాధికారి డి.ఎస్.ఎస్.కె.హరనాథ్, సభ్యులు పాల్గొన్నారు.

కొనుగోలుదారులతో భెల్ అధికారుల ముఖాముఖీ


మాట్లాడుతున్న ఎంఎస్‌ఎంఈ ఏడీ నాయుడు

అక్కిరెడ్డిపాలెం(గాజువాక): ఆటోనగర్ పారిశ్రామిక వేత్తలతో భెల్ (హెచ్‌పీవీపీ) విశాఖ యూనిట్ అధికారులు వెండర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ మంగళవారం నిర్వహించారు. ఆటోనగర్ విశాఖ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ వెల్ఫేర్ అసోసియేషన్ (వాసీవా)లో వాసీవా, ఎంఎస్‌ఎంఈ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. ప్రో గ్రామ్‌లో భాగంగా భెల్ అధికారులు సంస్థ పురోగాభివృద్ధిని, ఉత్పత్తి, జీఎస్టీ అమలు విధానం తదితర విషయాలను పారిశ్రామిక వేత్తలకు వివరించారు. ఈ సందర్భంగా జీఎస్టీపై పారిశ్రామిక వేత్తల సందేహాలను నివృతి చేశారు. భెల్ జీఎం అధికారి బి.శ్రీనివాసరావు, ఎన్. జగదీష్‌కుమార్, ఎంఎస్‌ఎంఈ డైరెక్టర్ కె.ఆర్.కె. ప్రసాద్, ఏడీ జి.వి.ఆర్. నాయుడు, వాసీవా అధ్యక్షుడు ఎ.కె. బా లాజీ, సంయుక్త కార్యదర్శి వినోద్ పాల్గొన్నారు.

కార్పొరేట్ మాయపై విచారణ జరపండి

- జనజాగరణ సమితి డిమాండ్
- బీసీ వెల్ఫేర్ డీడీ కార్యాలయం వద్ద నిరసన


బీసీ వెల్ఫేర్ డీడీ కార్యాలయం వద్ద నిరసన చేస్తున్న విద్యార్థులు

పెదవాల్తేరు(విశాఖ తూర్పు): ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో పలు కార్పొరేట్ కాలేజీలు అవకతవకలకు పాల్పడుతున్నాయని దీనిపై సమగ్ర విచారణ జరిపించి క్రిమినల్ చర్యలు తీసుకోవాలని జనజాగరణ సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం ఎంవీపీకాలనీలోగల బీసీ వెల్ఫేర్ ఉపసంచాలకుల కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. జనజాగరణ సమితి అధ్యక్షుడు వాసు మాట్లాడుతూ నగరంలో పలు కార్పొరేట్, ప్రైవేట్‌కాలేజీల యాజమాన్యం 2015–2017 విద్యాసంవత్సరానికి సంబంధించి ఫీజురీయింబర్స్‌మెంట్ సొమ్మును విద్యార్థుల ఖాతాల్లో జమచేయకుండా అవకతవకలకు పాల్పడుతున్నారన్నారు. రెండేళ్లకు ఎంపీసీ విద్యార్థికి రూ.3,700లు, బైపీసీ విద్యార్థికి రూ.4,700 చొప్పన చెల్లించాల్సివుందన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బీసీశాఖ మంజూరు చేస్తున్నదని అయితే అన్ని రకాల ఫీజులను విద్యార్థుల నుంచి తీసుకున్న యాజమాన్యం ప్రభుత్వం మంజూరు చేసిన ఫీజు రీయింబర్స్‌మెంట్ సొమ్ము ఇవ్వడం లేదన్నారు. కాలేజీల యాజమాన్యంతో విద్యార్థులు తల్లిదండ్రులు వాగ్వావాదాలకు దిగితే విద్యార్థులకు ప్రాక్టికల్స్ ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించి ఫిర్యాదులో పేర్కొన్న కాలేజీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

చిన్నారులకు ఎంఆర్ టీకా తప్పనిసరి

జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్

బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు):

జిల్లావ్యాప్తంగా 9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలందరికీ తప్పని సరిగా మీజిల్స్ రూబెల్లా టీకా వేయించాల్సిందిగా జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. జెడ్పీ సమావేశ మందిరంలో సోమవారం వివిధ శాఖల అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్ష జరిపారు. పిల్లలందరికీ శత శాతం ఎంఆర్ టీకాలు వేయించాలన్నారు. జిల్లాలో అంగన్‌వాడీ భవన నిర్మాణాలను అక్టోబరులోపు పూర్తి చేయాలన్నారు. సీడీపీవోలు, సూపర్‌వైజర్లు సర్పంచ్‌లతో సమన్వయంతోవిధులు నిర్వహించాలన్నారు. కౌమార దశలోని బాలబాలికల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. వారి ఆరోగ్యం, పౌష్టికాహారం, రక్షణ, సామాజిక అంశాలపై వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేలా అవగాహన కల్పించేందుకు రిసోర్సు పర్సన్స్‌ను ఎంపిక చేయాలన్నారు. అనాథలు, బాల కార్మికులను, వీధి బాలలను గుర్తించి వారిని చైల్డ్ హోమ్‌లకు తరలించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రత్యేక టీమ్‌ల ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు చేపట్టి బాలలచే భిక్షాటన చేయిస్తున్న వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. వీటన్నింటిలో స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేయాలన్నారు. కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ చిన్నయిదేవి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పూర్తి చేయండి..

ఉపాధి, ఇతర అభివృద్ధి పనులను నిర్దేశించిన లక్ష్యాల మేరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మండల స్థాయి అధికారులను ఆదేశించారు. మండల


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పనులను సమీక్షించారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందించే రుణాల లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. బ్యాంకులు రుణాలకు ఇవ్వడానికి నిరాకరిస్తే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. పంచాయతీ భవన నిర్మాణాలతోపాటు, సీసీ రోడ్డు పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పనుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జెడ్పీ సీఈవో జయప్రకాష్ నారాయణ్, డ్వామా పీడీ కళ్యాణ్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయక ప్రతిమలనే పూజిద్దాం..

వినాయక చవితికి మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని కలెక్టర్ ప్రవీణ్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ భవన ప్రాంగణంలో మంగళవారం మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయనాయలతో కూడిన విగ్రహాలను నిమజ్జనం చేయడంవల్ల పర్యావరణానికి కీడు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఆర్వో సత్తిబాబు, కలెక్టరేట్ ఏవో ప్రకాష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

'రెడ్ రివర్' అని ఏ నదిని పిలుస్తారు?



ముల్కల రమేష్
సబ్జెక్టు నిపుణులు



జనరల్ స్టడీస్
ఇండియన్ జాగ్రఫీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. కింది వాటిలో పశ్చిమ కనుమల్లో జన్మించని నది ఏది?
1) గోదావరి 2) కృష్ణా
3) శరావతి 4) మహానది

2. కృష్ణానది ఏ ప్రాంతంలో సముద్రంలో కలుస్తుంది?
1) అంతర్వేది 2) దివిసీమ
3) హంసలదీవి 4) కృష్ణపట్నం

3. కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
1) కోసి నదిని 'బీహార్ దుఃఖదాయని' అని పిలుస్తారు
2) దామోదర్ నదిని 'బెంగాల్ దుఃఖదాయని' అని పిలుస్తారు
3) గండక్ నదిని 'అసోం దుఃఖదాయని' అని పిలుస్తారు
4) భారత్‌లో అతి పొడవైన నది గంగా

4. ప్రపంచంలో అతిపెద్ద డెల్టా అయిన 'సుందర్‌బన్స్ డెల్టా' ఏ నదుల వల్ల ఏర్పడింది?
1) సింధూ, బ్రహ్మపుత్ర
2) బ్రహ్మపుత్ర, గంగా
3) సింధూ, గంగా
4) గంగా, యమున

5. కింది వాటిలో ఏ రెండు నదులు దాదాపుగా ఒకే ప్రాంతంలో జన్మిస్తాయి?
1) గంగా, సింధూ
2) గంగా, బ్రహ్మపుత్ర
3) బియాస్, తపతి
4) సింధూ, బ్రహ్మపుత్ర

6. కృష్ణానది జన్మస్థానం ఏది?
1) మానస సరోవరం
2) మహాబలేశ్వరం
3) త్రయంబకేశ్వర్
4) చిక్‌బల్లాపూర్

7. కింది వాటిలో ఉత్తరం వైపు ప్రవహించే నది ఏది?
1) కావేరి 2) నర్మద
3) చంబల్ 4) బ్రహ్మపుత్ర

8. కింది వాటిలో ఉత్తర భారతదేశం నుంచి దక్కన్ పీఠభూమిని విభజించే నది ఏది?
1) చంబల్ 2) కృష్ణా
3) గోదావరి 4) నర్మద

9. 'జయమంగళి' అనేది ఏ నదికి ఉపనది?
1) కృష్ణా 2) తుంగభద్ర
3) మంజీర 4) పెన్నా

10. అలక్‌నంద, భాగీరథి నదులు ఏ ప్రాంతంలో కలుస్తాయి?
1) దేవ ప్రయాగ 2) రుద్ర ప్రయాగ
3) రిషికేష్ 4) కరణ్ ప్రయాగ

11. బంగ్లాదేశ్‌లో గంగానదిని ఏమని పిలుస్తారు?
1) కర్ణావతి 2) భాగీరథి
3) జమున 4) పద్మ

12. కింది వాటిలో గంగానది ఒడ్డున లేని నగరం ఏది?
1) వారణాసి 2) అలహాబాద్
3) కాన్పూర్ 4) లక్నో

13. జతపరచండి.
జాబితా-I
i) కుమవున్ హిమాలయాలు
ii) నేపాల్ హిమాలయాలు
iii) పంజాబ్ హిమాలయాలు
iv) అసోం హిమాలయాలు
జాబితా-II
a) ఇండస్, సట్లెజ్ మధ్య
b) కాళీ, తీస్తా మధ్య
c) తీస్తా, బ్రహ్మపుత్ర మధ్య
d) సట్లెజ్, కాళీ మధ్య
1) i-c, ii-d, iii-b, iv-a
2) i-c, ii-b, iii-d, iv-a
3) i-d, ii-b, iii-a, iv-c
4) i-d, ii-c, iii-a, iv-b

14. సాత్పురా, వింధ్య పర్వతాల మధ్య ప్రవహించే నది ఏది?
1) నర్మద 2) గండక్
3) తపతి 4) గోదావరి

15. భారతదేశంలో బ్రహ్మపుత్ర నది మొదట ఏ రాష్ట్రంలో ప్రవేశిస్తుంది?
1) అసోం 2) త్రిపుర
3) సిక్కిం 4) అరుణాచల్‌ప్రదేశ్

16. కింది వాటిలో పశ్చిమం వైపు ప్రవహిస్తున్న నది ఏది?
1) గోదావరి 2) నర్మద
3) కావేరి 4) కృష్ణ

17. నదులు, వాటి జన్మస్థానాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) జీలం – వెరినాగ్
2) చీనాబ్ – బారాలప్చాలా
3) రావి – రోహ్‌తంగ్ కనుమ
4) సట్లెజ్ – రూపానగర్

18. బ్రహ్మపుత్ర నది భారతదేశంలో ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తుంది?
1) సిక్కిం, అసోం
2) అసోం, మేఘాలయ
3) అసోం, అరుణాచల్‌ప్రదేశ్
4) అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం

19. 'రెడ్ రివర్' అని ఏ నదిని పిలుస్తారు?
1) గంగా 2) కృష్ణా
3) కావేరి 4) బ్రహ్మపుత్ర

20. 'భీమ' దేనికి ఉపనది?
1) కృష్ణా 2) గోదావరి
3) నర్మద 4) కావేరి

21. గోదావరి నదికి మరో పేరు?
1) ఉత్తర గంగ 2) తూర్పు గంగ
3) దక్షిణ గంగ 4) పశ్చిమ గంగ

22. కింది వాటిలో బంగాళాఖాతంలో కలవని నది ఏది?
1) గోదావరి 2) కృష్ణా
3) తపతి 4) కావేరి

23. లక్నో నగరం ఏ నది ఒడ్డున ఉంది?
1) గోమతి 2) సట్లెజ్
3) గంగా 4) సరయు

24. బ్రహ్మపుత్ర నది పొడవు (సుమారుగా)?
1) 1900 కి.మీ. 2) 2900 కి.మీ.
3) 3900 కి.మీ. 4) 2800 కి.మీ.

25. కింది వాటిలో గోదావరి నది ఉపనది ఏది?
1) ఇంద్రావతి 2) స్వర్ణముఖి
3) చిత్రావతి 4) కుందేరు

26. కింది వాటిలో భారతదేశంలో జన్మించని నది ఏది?
1) బియాస్ 2) చీనాబ్
3) రావి 4) సట్లెజ్

27. జోగ్ జలపాతం ఏ నదిపై ఉంది?
1) తపతి 2) శరావతి
3) కావేరి 4) భీమ

28. వెంబనాడ్, లోక్‌తక్ సరస్సులు వరసగా ఏయే రాష్ట్రాల్లో ఉన్నాయి?
1) తమిళనాడు, రాజస్థాన్
2) కేరళ, మణిపూర్
3) కేరళ, ఒడిశా
4) ఒడిశా, రాజస్థాన్

29. ఆరావళి పర్వతాల్లో జన్మించి, కాంబే గల్ఫ్‌లోకి ప్రవహించే నది ఏది?
1) నేత్రావతి 2) లూని
3) సబర్మతి 4) తపతి

30. కింది వాటిలో 'లూని' నది దేనిలోకి ప్రవహిస్తుంది?
1) గంగాడెల్టా 2) కేరళతీరం
3) కచ్‌తీరం 4) గోదావరి డెల్టా

31. కింది వాటిలో చైనా, భారత్‌లో ప్రవహించే నది ఏది?
1) గంగ 2) యమున
3) బ్రహ్మపుత్ర 4) దామోదర్ నది

32. శ్రీనగర్ ఏ నది ఒడ్డున ఉంది?
1) రావి 2) సట్లెజ్
3) జీలం 4) చీనాబ్

33. 'లూని' నది జన్మస్థానం ఏది?
1) సాంబార్ సరస్సు
2) అష్టముడి సరస్సు
3) లోనార్ సరస్సు
4) అన్నాసాగర్ సరస్సు

34. దేశంలోని నగరాలు, అవి ఉన్న నది తీరాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) అయోధ్య – సరయు
2) సూరత్ – తపతి
3) పనాజి – కావేరి
4) లుథియానా – సట్లెజ్

35. కావేరి నది ఏయే రాష్ట్రాల్లో ప్రవహిస్తోంది?
1) ఆంధ్రప్రదేశ్, తమిళనాడు
2) కర్ణాటక, ఆంధ్రప్రదేశ్
3) ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర
4) కర్ణాటక, తమిళనాడు

36. అమరావతి నది ఏ నదికి ఉపనది?
1) కావేరి 2) కృష్ణా
3) పెన్నా 4) గోదావరి

37. కింది వాటిలో సరికానిది ఏది?
1) నర్మదా నది అమర్ కంటక్ వద్ద జన్మిస్తోంది
2) తపతి నది ముల్తాయి వద్ద జన్మిస్తోంది
3) తుంగభద్ర నది నందిదుర్గ కొండల్లో జన్మిస్తోంది
4) మహానది చత్తీస్‌గఢ్ దండకారణ్యంలోని 'శిహావ' ప్రాంతంలో జన్మిస్తోంది

38. తోచి, గిల్గిట్, హుంజా అనేవి ఏ నదికి ఉపనదులు?
1) సింధూ 2) యమున
3) గంగ 4) బ్రహ్మపుత్ర

39. నాసిక్ నగరం ఏ నది ఒడ్డున ఉంది?
1) గోమతి 2) గోదావరి
3) నర్మద 4) తపతి

40. కింది వాటిలో ఏ నది ప్రఖ్యాతి చెందిన 'మార్బుల్ ఫాల్స్'గా తయారవుతోంది?
1) నర్మద 2) తపతి
3) శరావతి 4) కావేరి

41. భారతదేశంలో ఏ నది వల్ల ఎక్కువగా వరదలు సంభవిస్తాయి?
1) గోదావరి 2) గోమతి
3) బ్రహ్మపుత్ర 4) కావేరి

42. కింది వాటిలో ఏ నదీతీరం అత్యధిక నీటి పరీవాహక ప్రాంతాన్ని కలిగి ఉంది?
1) గంగ 2) బ్రహ్మపుత్ర
3) యమున 4) గోదావరి

43. కింది వాటిలో సరికానిది ఏది?
1) కోల్‌కతా – హుగ్లీ
2) మధురై – కావేరి
3) ఢిల్లీ – యమున
4) రూర్కెలా – బ్రహ్మణి

44. అసోంలో ఏ నది వల్ల తీవ్ర వరదలు సంభవిస్తాయి?
1) గోమతి 2) గంగ
3) బ్రహ్మపుత్ర 4) యమున

45. బ్రహ్మపుత్ర నది జన్మస్థానం ఏది?
1) గంగోత్రి 2) పశ్చిమ కనుమలు
3) టిబెట్ పీఠభూమి
4) పూర్వాంచల్ పర్వతాలు

46. చిత్రావతి ఏ నదికి ఉపనది?
1) పెన్నా 2) గోదావరి
3) కృష్ణా 4) తుంగభద్ర

47. కెన్ నది జన్మస్థానం ఏది?
1) బండార్ పుంచ్ శిఖరం
2) జనసావో కొండలు
3) వరాహ పర్వతాలు
4) కైమూర్ కొండలు

48. కింది వాటిలో సరికానిది ఏది?
1) కెన్‌నదిని 'కర్ణావతి' అని పిలుస్తారు
2) వంశధార నదిని 'లాంగుల్యా' అని పిలుస్తారు
3) గండక్‌నదిని బిహార్‌లో 'నారాయణి' అని పిలుస్తారు
4) బ్రహ్మపుత్ర నదిని బంగ్లాదేశ్‌లో 'జమున' అని పిలుస్తారు

49. పూర్ణ, బేతుల్, పాట్కి అనేవి ఏ నదికి ఉపనదులు?
1) మహానది 2) పెన్నా
3) తపతి 4) నర్మద

50. 'నాశ్' సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?
1) మహారాష్ట్ర 2) రాజస్థాన్
3) గుజరాత్ 4) జమ్ము-కశ్మీర్

51. కింది వాటిలో సరికానిది ఏది?
1) గౌహతి – బ్రహ్మపుత్ర
2) జంషెడ్‌పూర్ – సువర్ణరేఖ
3) శ్రీరంగపట్నం – పెన్నా నది
4) కటక్ – మహానది

52. బరాకర్, కోనార్ ఏ నదికి ఉపనదులు?
1) మహానది 2) దామోదర్
3) యమున 4) సబర్మతి

53. కింది వాటిలో ఏ నదిని 'నేత్రావతి' అని పిలుస్తారు?
1) బెట్వా 2) చంబల్
3) కోసి 4) యమున

54. చంబల్, బెట్వా, కెన్‌లు ఏ నదికి ఉపనదులు?
1) నర్మద 2) తపతి
3) యమున 4) దామోదర్

55. కింది వాటిలో పెన్నా నదికి ఉపనది కానిది ఏది?
1) కుందేరు 2) సగిలేరు
3) లోకపావని 4) చెయ్యేరు

56. సోన్ నది గంగానదిలో ఎక్కడ కలుస్తుంది?
1) అలహాబాద్ 2) పాట్నా
3) రుద్ర ప్రయాగ 4) చాప్రా

57. నర్మదానది దేశంలో ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది?
1) ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్
2) ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్
3) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్
4) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్

58. దిబాంగ్, లోహిత్ ఏ నదికి ఉపనదులు?
1) గంగా 2) సింధు
3) యమున 4) బ్రహ్మపుత్ర

59. గంగా నది ఏ రాష్ట్రంలో అత్యధిక దూరం ప్రవహిస్తోంది?
1) పశ్చిమ బెంగాల్
2) ఉత్తరప్రదేశ్ 3) బిహార్
4) ఉత్తరాఖండ్

60. కింది వాటిలో సరైంది ఏది?
1) దామోదర్ నది చోటానాగ్‌పూర్ పీఠభూమిలోని 'టోరి' అనే ప్రాంతంలో జన్మిస్తోంది
2) చంబల్ నది మధ్యప్రదేశ్‌లోని 'మౌ' అనే ప్రదేశంలో జన్మిస్తోంది
3) పెన్నా నది కర్ణాటకలో నంది దుర్గ కొండల్లో జన్మిస్తోంది
4) పైవన్నీ సరైనవే

సమాధానాలు

1) 4	2) 3	3) 3	4) 2	5) 4
6) 2	7) 3	8) 4	9) 4	10) 1
11) 4	12) 4	13) 3	14) 1	15) 4
16) 2	17) 4	18) 3	19) 4	20) 1
21) 3	22) 3	23) 1	24) 2	25) 1
26) 4	27) 2	28) 2	29) 3	30) 3
31) 3	32) 3	33) 4	34) 3	35) 4
36) 1	37) 3	38) 1	39) 2	40) 1
41) 3	42) 1	43) 2	44) 3	45) 3
46) 1	47) 4	48) 2	49) 3	50) 3
51) 3	52) 2	53) 1	54) 3	55) 3
56) 2	57) 3	58) 4	59) 2	60) 4

విశాఖ సిటీ | బుధవారం | ఆగస్టు | 23 | 2017 సాక్షి

What is the percentage earning..



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

Model Questions

Directions (Q.No. 1 - 5) In each of these questions two equations are given. You have to solve these equations and give answer.

a) If $x < y$ b) If $x > y$
c) If $x = y$ d) If $x \geq y$
e) If $x \leq y$

1. I. $x(x + 7) = 30$
II. $y = \left(\frac{100}{9}\right)^{1/2}$

2. I. $3x^2 - 16x + 21 = 0$
II. $6y^2 + 25y + 21 = 0$

3. I. $2x^5(x^{-2}) = 128$
II. $\frac{1}{3}y^9 = \frac{1}{24}y^{11}$

4. I. $20x^2 - 108x + 144 = 0$
II. $25y^2 - 90y + 72 = 0$

5. I. $2x^2 + 18x + 36 = 0$
II. $y^2 - 3y - 18 = 0$

6. Ram sold an article with 2.5% loss. If he sold it 100/- more then Ram get 7.5% profit. What will be the selling price of article if Ram wants to earn 12.5% profit?
a) 1200 b) 1000
c) 1205 d) 1125
e) None of these

7. A takes 4 days to complete 1/3rd of a job. B takes 3 days to complete 1/6th of the same work and C takes 5 days to complete half of the job. If all of them work together for 3 days and A & C quit, how long will it take for B to complete the remaining work done?
a) 6 days b) 8.1 days
c) 5.1 days d) 7 days
e) None of these

8. Arun borrowed a sum of money from Jayant at the rate of 8% per annum simple interest for the first four years, 10% per annum for the next 6 years and 12% per annum for the period beyond 10 years. If he pays a total of Rs. 12160 as interest only at the end of 15 years, how much money



IBPS RRB Special
Quantitative Aptitude

did he borrow?
a) Rs. 8000
b) Rs. 10000 c) Rs. 12000
d) Rs. 9000
e) None of these

9. Kalyani took a loan at simple interest rate of 6% in the first year with an increase of 0.5 % in each subsequent year. She paid interest of Rs. 3375 after 4 years. How much loan did she take?
a) Rs. 15000
b) Rs. 12500 c) Rs. 16000
d) Rs. 12000
e) None of these

10. Peter earned 50% more than sum of Ravi and Rajesh whereas Rajesh earnings are one third of that of Peter. What is the percentage earning of Ravi more than Rajesh?
a) 10% b) 15%
c) 50% d) 0%
e) 100%

11. In one litre of mixture of alcohol and water, water is 30%. The amount of alcohol that must be added to the mixture, so that the part of water in the mixture becomes 15%, is:
a) 1000 ml b) 700 ml
c) 300 ml d) 900 ml
e) None of these

12. A box contains 2 blue caps, 4 red caps, 5 green caps and 1 yellow cap. If one cap is picked at random, what is the probability that it is either blue or yellow?
a) $\frac{2}{9}$ b) $\frac{1}{4}$
c) $\frac{3}{8}$ d) $\frac{6}{11}$
e) None of these

13. A and B enter into a partnership with their capitals in the ratio 3 : 5. At the end of 4 months, A withdraws his capital. If they receive the profits in the ratio 4 : 5, find how long B's capital was used?
a) 2 months
b) 5 months c) 4 months
d) 3 months
e) None of these

14. The cost price of article B is 20% more than that of article A. Articles A and B were marked up by 50% and 25% respectively. Article A was sold at discount of 5% and article B was sold at a discount of 9%. If the selling price of article A was Rs. 30/- more than the selling price of article B, what was the cost price of article A?
a) Rs. 600/- b) Rs. 400/-
c) Rs. 500/- d) Rs. 540/-
e) None of these

Directions (Q. No. 15-19) : What should came in place of the question mark (?) in the following number series?

15. 6, 7, 16, 51, 208, ?, 6276
a) 1045 b) 941
c) 836 d) 1254
e) None of these

16. 3, 5, 8, 12, 17, ?, 30
a) 25 b) 27
c) 22 d) 24
e) None of these

17. 1, 8, 27, 64, ?, 216, 343
a) 145 b) 160
c) 125 d) 180
e) None of these

18. 4, 6, 12, ?, 90, 315, 1260
a) 42 b) 36
c) 24 d) 30
e) None of these

19. 18, 21, 16, 23, 12, 25, ?
a) 24 b) 8
c) 14 d) 10
e) None of these

Key & Solutions

1. I. $x^2 + 7x - 30 = 0$
$x^2 + 10x - 3x - 30 = 0$
$x(x + 10) - 3(x + 10) = 0$
$x = -10, 3$
II. $y = \sqrt{\frac{100}{9}} = \frac{10}{3} = 3.33$
Hence, $x < y$ ***Ans: a***

2. I. $3x^2 - 16x + 21 = 0$
$3x^2 - 9x - 7x + 21 = 0$
$(3x - 7)(x - 3) = 0$
$x = 3, \frac{7}{3}$
II. $6y^2 + 25y + 21 = 0$
$6y^2 + 18y + 7y + 21 = 0$
$y = -\frac{7}{6}, -3$
Hence, $x > y$ ***Ans: b***

3. I. $2x^5(x^{-2}) = 128$
$2x^3 = 128$
$x = 4$
II. $y^9 = \frac{y^{11}}{8}$
$8 = y^2$
$y = 2\sqrt{2}$
Hence, $x > y$ ***Ans: b***

4. I. $20x^2 - 108x + 144 = 0$
$20x^2 - 60x - 48x + 144 = 0$
$20x(x - 3) - 48(x - 3) = 0$
$x = 3, 2.4$
II. $25y^2 - 90y + 72 = 0$
$25y^2 - 60y - 30y + 72 = 0$
$5y(5y - 12) - 6(5y - 12) = 0$
$y = 2.4, 1.2$
Hence, $x \geq y$ ***Ans: d***

5. I. $2x^2 + 18x + 36 = 0$
$x^2 + 9x + 18 = 0$
$x^2 + 6x + 3x + 18 = 0$
$x(x + 6) + 3(x + 6) = 0$
$x = -6, -3$
II. $y^2 - 3y - 18 = 0$
$y^2 - 6y + 3y - 18 = 0$
$y(y - 6) + 3(y - 6) = 0$
$y = 6, -3$
Hence, $x \leq y$
Ans: e

6. $\frac{107.5}{100}C - \frac{97.5}{100}C = 100$
$\therefore$ C = 1000
$\therefore$ Selling price
$= \frac{112.5}{100} \times C \Rightarrow \frac{112.5}{100} \times 1000 \Rightarrow 1125$
Ans: d

7. $A \Rightarrow \frac{1}{3}$ rd work in 4 days
$A \Rightarrow$ total work in
$3 \times 4 = 12$ days.
$B \Rightarrow \frac{1}{6}$ th work in 3days
$B \Rightarrow$ total work in
$6 \times 3 = 18$ days
$C \Rightarrow$ half the work in 5 days
$C \Rightarrow$ total work in
$2 \times 5 = 10$ days
LCM of 12, 18, 10 is 180 units
A's 1 day's work = 15 units
B's 1 day's work = 10 units
C's 1 day's work = 18 units
A, B and C's 3 day's work = 3 (15 + 10 + 18) = 129 units
Remaining work = 180 – 129 = 51 units
B completes the remaining work in 5.1 days.
Ans: c

8. (4 years) (6 years) (5 years)
8 × 4 + 10 × 6 + 12 × 5
32 + 60 + 60 = 152%
152% ⇒ 12,160
Principle ⇒ 100%
$= 12160 \times \frac{100}{152} = 8000$ ***Ans: a***

9. Total interest % = 6 + 6.5 + 7 + 7.5 = 27%
$\therefore$ 27% ⇒ 3375
Principle ⇒ 100%
$= \frac{3375 \times 100}{27} = 12500$ ***Ans: b***

10. $\text{Peter} = \frac{150}{100}(\text{Ravi} + \text{Rajesh}) \rightarrow (1)$
$\text{Rajesh} = \frac{\text{Peter}}{3} \rightarrow (2)$
By substituing eq. (2) in (1)
3Rajesh = 1.5 Ravi +1.5 Rajesh
1.5 Ravi = 1.5 Rajesh
Ravi = Rajesh
Their earnings are equal.
Ans: d

11. In 1000 ml of mixture
Alcohol = 700 ml
Water = 300 ml
Let x ml of alcohol is mixed
According to question
$= \frac{300}{1000 + x} \times 100 = 15 \Rightarrow x = 1000\text{ml}$
Ans: a

12. 2B, 4R, 5G, 1Y
$P(B \text{ or } Y) = \frac{2C_1}{12C_1} + \frac{1C_1}{12C_1} = \frac{2}{12} + \frac{1}{12}$
$= \frac{3}{12} \Rightarrow \frac{1}{4}$ ***Ans: b***

13. A : B
3 × 4 : 5 × t
Profit ratio = $\frac{4}{5}$
$\Rightarrow \frac{12}{5t} = \frac{4}{5}$
t = 3 months ***Ans: d***

14. Let the cost price of article A = Rs. x
Cost price of article
$B = x \times \frac{120}{100} = \frac{6x}{5}$
Marked price of article
$A = x \times \frac{150}{100} = \frac{3x}{2}$
Marked price of article
$B = \frac{6x}{5} \times \frac{125}{100} \Rightarrow \frac{3x}{2}$
According to question,
$\frac{3x}{2} \times \frac{95}{100} - \frac{3x}{2} \times \frac{91}{100} = 30$
$\frac{3}{2}x \times \frac{4}{100} = 30$
$\therefore x$ = Rs.500/- ***Ans: c***

15. 6, 7, 16, 51, 208, **?=1045**, 6276
(+1)×1 (+1)×2 (+1)×3 (+1)×4 (+1)×5 (+1)×6
$\therefore$? = (208 + 1) × 5 = 1045
Ans: a


16. 3, 5, 8, 12, 17, **? = 23**, 30
+2 +3 +4 +5 +6 +7
$\therefore$? = 17 + 6 = 23 ***Ans: e***

17. $1 \Rightarrow 1^3$, $8 \Rightarrow 2^3$, $27 \Rightarrow 3^3$,
$64 \Rightarrow 4^3$, $? = 5^3 \Rightarrow 125$
$216 \Rightarrow 6^3$, $343 \Rightarrow 7^3$
$\therefore ? = 5^3 = 125$ ***Ans: c***

18. 4, 6, 12, **?=30**, 90, 315, 1260
×1.5 ×2.0 ×2.5 ×3.0 ×3.5 ×4
$\therefore$? = 12 × 2.5 = 30
Ans: d

19. 18, 21, 16, **23**, 12, 25, ?=8
+3 -5 +7 –11 +13 –17
Here 3, 5, 7, 11, 13, 17 are prime numbers
$\therefore$? = 25 – 17= 8 ***Ans: b***

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





నాన్నా చెప్పవా?


ఒంటె పాలను తాగవచ్చా?



ఆవుల పాలకన్నా ఒంటె పాలు పుష్టిని, ఆరోగ్యాన్ని కలిగిస్తాయి. అందుకే ఒంటెలను పెంచే ప్రాంతాలలో చాలా మంది తమ పిల్లలకు ఒంటె పాలను తాగిస్తుంటారు. ఆవు పాలతో పోల్చినప్పుడు ఒంటె పాలకు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ఒంటెలు ఎడారుల వంటి చాలా కఠోరమైన పరిసరాలలో జీవించే కారణంగా అవి తమ సంతానం కోసం అనేకవిధాలుగా మేలు చేసే పాలను ఉత్పత్తి చేసి అందిస్తాయి. ఆవుపాలు కేవలం 12 గంటలలోనే పులిసిపోతే ఒంటె పాలు మాత్రం రెండు రోజులపాటు (48 గంటలు) పాడవకుండా ఉంటాయి. రుచిలో ఆవుపాల కొంచెం ఉప్పగా ఉండే ఒంటె పాలు పోషకాల విషయంలో మాత్రం చాలా సుసంపన్నంగా ఉంటాయి. ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో సి-విటమిను 3 రెట్లు ఎక్కువగాను, ఇనుము 10 రెట్లు ఎక్కువగాను ఉంటాయి. అదేవిధంగా ఆరోగ్యకరమైన ఆమ్లాలు బి-విటమిన్ కూడా ఒంటె పాలలో పుష్కలంగాఉంటాయి. వ్యాధి కారక సూక్ష్మజీవులకు, వైరస్‌లకు వ్యతిరేకంగా పని చేసే స్వభావం ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో పది రెట్లు ఎక్కువగా ఉంటుంది. అయితే ఆవుపాలలో కొవ్వు శాతం 4.5% ఉంటే ఒంటె పాలలో అది కేవలం 2% మాత్రమే ఉంటుంది. ఇలా ఒక పక్క వివిధ పోషకాలను, విటమిన్లను పుష్కలంగా కలిగి ఉంటూ మరోపక్క హానికారకమైన కొవ్వులాంటి పదార్థాలు తక్కువగా ఉండే కారణంగా డయాబెటిస్, గుండె జబ్బులు వంటివి ఉన్న వారికి గతంలో పోషకాహార లోపంతో శరీరం క్షీణించిన వారికి, రోగ రోధక శక్తి తక్కువగా ఉండి అది పెంచుకోవలసిన అవసరం ఉన్న వారికి ఒంటెపాలు చాలా మంచివని వైద్య నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు. కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు ... జీర్ణకోశంలో వచ్చే గడ్డలు, ఇతర అపసవ్యతలు, జలుబు, క్షయ, ఉబ్బసం, రికెట్స్, హెపటైటిస్ వంటి పలు రుగ్మతలను నయం చేసుకునేందుకు ఒంటెపాలను ఓ చక్కటి ఔషధంలా వాడుకుంటారు.

మీకు తెలుసా?

మిడత వెనకకాళ్లను తరుచూ తడిమితే మనతో స్నేహం చేస్తుంది



బ్రిటన్‌లో 90% జనాభా వారంలో కనీసం ఒక్కసారైన పిజ్జా తింటారు



1939లో సంభవించిన ఒక్క ఉరుముతోనే 835 గొర్రెలు చనిపోయాయి




నీడలను గుర్తించండి


పైన కొన్ని బొమ్మలు ఉన్నాయి. కింద వేరు వేరు స్థానాల్లో వాటి నీడలు ఉన్నాయి. ఏ బొమ్మ నీడ దేనిదో గుర్తించి బొమ్మలతో వాటి నీడలను జతచేయండి.




లెక్కించండి.. రంగులు వేయండి

ఇక్కడ ఉన్న బొమ్మలో ఏవి ఎన్ని ఉన్నాయో లెక్కించి, కింద రంగులలో ఇచ్చిన బొమ్మల దగ్గర రాయండి. అన్నిటికీ కింద ఇచ్చిన మాదిరిగా రంగులు వేయండి.





కింద ఇచ్చిన ఏనుగు బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



నౌకాదళ సేవలు అనిర్వచనీయం

- భారత నేవీ చీఫ్ అడ్మిరల్ సునీల్ లాంబా
- ప్రారంభమైన మారీటైం సదస్సు

విశాఖ సిటీ :

దేశ భద్రతా రంగంలో నౌకా దళ సేవలు అనిర్వచనీయమని భారత నేవీ చీఫ్ అడ్మిరల్ సునీల్ లాంబా అన్నారు. తూర్పు నావికా దళ స్వర్ణోత్సవ కర్టెన్ రైజర్ కార్యక్రమంలో భాగంగా సాముద్రిక ఆడిటోరియంలో రెండు రోజుల మేరీటైం సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా భారత నౌకాదళ చీఫ్ అడ్మిరల్ సునీల్‌లాంబా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నౌకాదళ లక్ష్యాలు, ప్రాధాన్యతలను అనుసరించి సేవలందించాలని సూచించారు. తొలి రోజు సదస్సులో మూడు సెషన్లు నిర్వహించారు. మారీటైం పవర్‌లో పుంజుకున్న భారత్, నౌకా దళ ప్రయోజనాలు విస్తరింపజేయడం, సాగరతీర పర్యావరణం, ఆర్థిక, మౌలిక సదుపాయాలు, పోర్టులు, షిప్పింగ్, నౌకానిర్మాణాలు, డొమైన్లు ఎదుర్కొంటున్న సవాళ్లు, వాటి పరిష్కార మార్గాలు సముద్ర వనరుల నియంత్రణతో పాటు మెరైన్ టెక్నాలజీ అభివృద్ధి మొదలైన అంశాలపై అధికారులు చర్చించారు. తూర్పు నౌకా దళం చీఫ్ వైస్‌అడ్మిరల్ హెచ్‌సీఎస్ బిస్త్ 50 ఏళ్ల ఈఎన్‌ఎస్ ప్రస్థానాన్ని వివరించారు. ఈ సదస్సులో మాజీ నేవీ చీఫ్ అడ్మిరల్ ఆర్‌కె ధోవన్, ఈఎన్‌సీ మాజీ చీఫ్‌లు అడ్మిరల్ అరుణ్‌ప్రకాష్, కమాండర్ సి.ఉదయ్‌భాస్కర్, వైస్ అడ్మిరల్ ప్రదీప్ చౌహాన్, వైస్ అడ్మిరల్ అనూప్ సింగ్, కెప్టెన్ సురేష్ భరద్వాజ్‌తో పాటు ఈఎన్‌సీ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


మారీటైం సదస్సుకు హాజరైన తూర్పు నౌకాదళ సిబ్బంది (ఇన్‌సెట్) మాట్లాడుతున్న ఇండియన్ నేవీ చీఫ్ అడ్మిరల్ సునీల్ లాంబా



వెలుగునిస్తూ.. చీకట్లో బతుకుతున్నాం..

ఏపీ విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగుల ఆవేదన

డాబాగార్డెన్స్(విశాఖ దక్షిణ): రాష్ట్రానికి వెలుగునిస్తున్నాం... కానీ మేం చీకట్లో బతుకుతున్నామని ఏపీ విద్యుత్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జేఏసీ కన్వీనర్ ఎన్.చంద్రశేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత రెండు దశాబ్దాలుగా ఏపీ ట్రాన్స్‌కో, జెన్‌కో సంస్థల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన అతి తక్కువ వేతనాలకు పనిచేస్తున్నామని చెప్పారు. 220 కేవీ, 60 మీటర్ల హెచ్‌డీ లైన్ల వద్ద ప్రమాదకర ప్రదేశాల్లో పనిచేస్తున్న తమపై ప్రభుత్వం చిన్నచూపు చూడటం భావ్యం కాదన్నారు. విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 28న ఏపీఈపీడీసీఎల్ జోన్ పరిధిలో గల ఐదు జిల్లాల విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగులతో కళాభారతిలో సమావేశం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. సమావేశం అనంతరం సీఎండీకి వినతిపత్రం అందిస్తామన్నారు. ప్రభుత్వం స్పందించి తెలంగాణ తరహాలోనే ఏపీలో పనిచేస్తున్న విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎన్.ఎన్.మూర్తి, చంద్రశేఖర్, రాము, జగదీష్, శివనాగరాజు, సంతోష్‌కుమార్, ఎస్.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జేఏసీ కన్వీనర్

కేజీహెచ్‌కు మెడికల్ గ్యాస్ బడ్జెట్ విడుదల

సాక్షి ఎఫెక్ట్..

పాతపోస్టాఫీసు (విశాఖదక్షిణ) : మెడికల్ గ్యాస్ బడ్జెట్ కింద కేజీహెచ్‌కు రూ.80 లక్షలు సోమవారం విడుదల చేసినట్టు ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి.అర్జున ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆస్పత్రికి మెడికల్ గ్యాస్‌ను సరఫరా చేస్తున్న సంస్థ డిమాండ్ మేరకు, ఇటీవల గోరఖ్‌పూర్‌లో జరిగిన సంఘటన దృష్ట్యా ప్రభుత్వం ఈ నిధులను విడుదల చేసిందన్నారు. 'ఆక్సిజన్ బకాయి గోరఖ్‌పూరంత' శీర్షికన ఇటీవల సాక్షి కథనం ప్రచురించిన విషయం విదితమే.

SAKSHI MEDIA GROUP
www.sakshi.com



'సాక్షి' ఆధ్వర్యంలో భీమవరంలో

క్షత్రియ వధూవరుల వివాహ పరిచయ వేదిక

భీమవరం : క్షత్రియ వధూవరుల వివాహ పరిచయ వేదిక సెప్టెంబర్ 3వ తేదీన భీమవరంలోని శ్రీ అల్లూరి సీతారామరాజు సేవా సమితి, ఎ.ఎస్.ఆర్.నగర్, భీమవరంలో నిర్వహించనున్నారు. క్షత్రియ సామాజిక వర్గంలో వివాహ సంబంధాలు చూసుకోవడం సులభతరం చేయడానికి ఈ పరిచయ వేదిక మీకు ఎంతో ఉపయోగకరం. తమ పిల్లల వివాహ సంబంధాల కోసం ఈ వేదికలో పాల్గొనే తల్లిదండ్రులు ఆగస్టు 29 లోపు సాక్షి కార్యాలయంలో వధూవరుల వివరాలు, ఫోటోపాటు రూ.1300/-లు చెల్లించి నమోదు చేసుకోవలెను. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారికి వధూవరుల ఫోటో, వివరాలతో ఉన్న సీడీ అందజేయబడుతుంది. మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబరు 9010203717.

ఒక్క ఫోన్ కొట్టండి చాలు

Info 4 You



టోల్‌ఫ్రీ నంబర్లతో సమస్యల పరిష్కారం

వివిధ రకాల ఒత్తిళ్లు, ఇతరత్రా అనేక రకాలకారణాల వల్ల ప్రభుత్వ కార్యాలయాల్లో సామాన్యులకు సమాధానాలు చెప్పేవారు కరువవుతున్నారు. తమ సమస్యలు విన్నవించుకుందామని బాధితులు వస్తే వారే ఒక సమస్యగా తయారైనట్లు చాలాచోట్ల అధికారులు వారితో దురుసుగా ప్రవర్తిస్తున్నారు. ఎవరికి చెప్పుకోవాలో తెలీని అర్జీదారులు మిన్నకుండిపోతున్నారు. ఈ సమస్యకు ఒక్క ఫోన్‌కాల్‌తో అదీ ఫ్రీగా పరిష్కారం చూపేందుకు ప్రతిశాఖకు సంబంధించి ఉన్నతాధికారులు టోల్‌ఫ్రీ నంబర్లు కేటాయించారు. నేరుగా అధికారుల పనితీరును, సమస్యలను ప్రజలు ప్రభుత్వం, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం పొందే వీలు కల్పించారు. వీటిపై ప్రజలు అవగాహన పెంచుకుంటే అలసత్వం ప్రదర్శించే అధికారుల ఆట కట్టించవచ్చు. ఆ దిశగా మీ కోసం 'సాక్షి' ప్రత్యేక కథనం. - విశాఖపట్నం

ముఖ్యంగా తెలుసుకోవాల్సిన నంబర్లు

155361 : ప్రభుత్వం కార్యాలయాల్లో ఇబ్బంది ఎదురైనప్పుడు, అధికారులు, సిబ్బంది తగిన రీతిలో స్పందించనప్పుడు, ప్రజలతో అధికారులు దురుసుగా ప్రవర్తించినప్పుడు పక్కా ఆధారం ఉంటే ఈ నంబర్‌కు ఫోన్ చేయవచ్చు.

1090 : శాంతి భద్రతలు కాపాడాల్సిన పోలీసులు సకాలంలో స్పందించకపోయినా, బాధితులకు న్యాయం చేయకపోయినా, లంచాల కోసం పీడించినా ఈ నంబర్‌కు ఫోన్ చేసి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయవచ్చు.

18001805232 : తపాలా సేవలు, తపాలశాఖ అధికారుల పనితీరుపై ఫిర్యాదు చేసేందుకు ఈ నంబర్ ఉపయోగపడుతుంది.

1100 : మీసేవా కేంద్రాలు సరిగా పనిచేయక పోయినా,అధిక రుసుం వసూలు చేసినా, సిబ్బంది పనితీరు బాగలేకపోయినా, ఈ నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం పొందవచ్చు. ఫిర్యాదు కూడా చేయవచ్చు.

1091 : వరకట్న వేధింపులున్నా, ఆకతాయిలు ఇబ్బంది పెడుతున్నా, ఈవ్‌టీజింగ్ చేస్తున్నా వెంటనే ఈ నంబర్‌కు ఫోన్‌చేసి వారి గురించి ఫిర్యాదు చేస్తే తక్షణమే మీ సమస్యకు పరిష్కారం లభిస్తుంది.

18002004455 : ఉపాధి హామీ పథకంలో అవినీతి, అవకతవకలు, ఆ శాఖ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం తదితర సమస్యలపై ఈ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు.

18002004599 : ఆర్టీసీ సేవలు పొందేందుకు ఈ నంబర్ ఉపయోగపడుతుంది. బస్సుల వేళలు తెలుసుకునేందుకు, విహారయాత్రలకు బస్సులు కావాలనుకునే వారికి, బస్సు పాసులు, ఇతరత్రా రాయితీలు తెలుసుకునేందుకు, ఈశాఖకు సంబంధించిన అధికారులు, సిబ్బంది ప్రవర్తనలపై ఫిర్యాదు చేసేందుకు ఈ నంబర్ ఉపయోగపడుతుంది.

1098 : 14 ఏళ్లలోపు చిన్నపిల్లలను వేధిస్తున్నప్పుడు, బాల్యవివాహాలు చేస్తున్నప్పుడు ఈ నంబర్‌కు సమాచారం ఇవ్వచ్చు.

1950 : కొత్తగా ఓటరు నమోదు, తొలగింపు, మార్పులు తదితర వివరాల కోసం ఈ నంబర్‌కు ఫోన్ చేసి సలహాలు పొందవచ్చు.

198 : బీఎస్ఎన్ఎల్ ఫోన్లకు సంబంధించి సమస్యలు ఉంటేఈ నెంబర్‌కు ఫోన్ చేయవచ్చు. ల్యాండ్‌ఫోన్లకు సంబంధించిన ఫిర్యాదులు ఉంటే 1500 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వచ్చు.

18001801551 : పంటలకు వచ్చే వ్యాధులు, శాస్త్రవేత్తల సూచనలు, సలహాలు పొందేందుకు ఈ నంబర్‌కు ఫోన్ చేయవచ్చు. వీటితోపాటు వ్యవసాయశాఖకు సంబంధించిన పూర్తి సమాచారం పొందవచ్చు.

18004250028 : విద్యుత్‌సేవల్లో అంతరాయం, సమాచారం, విద్యుత్ సేవల కోసం ఈ నంబర్‌కు ఫోన్ చేయవచ్చు.

అత్యవసర టోల్‌ఫ్రీ నెంబర్లు

108 : అత్యవసర వైద్యసేవలకు, ప్రమాదాల సమయంలో క్షతగాత్రులను రక్షించేందుకు ఈ నంబర్‌కు ఫోన్ చేస్తేఅంబులెన్స్ వచ్చి వారిని ఆదుకుంటుంది.

100 : పోలీసుల అవసరం ఉందనిపించినా, శాంతి భద్రతలకు విఘాతం కలుగుతున్నా పోలీసుల దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ నంబర్ ఉపయోగపడుతుంది.

101 : అగ్ని ప్రమాదాల సమాచారాన్ని అగ్నిమాపక సిబ్బందికి తెలియజేసేందుకు ఈ నంబరు పనికొస్తుంది.

104 : ఎన్టీఆర్ వైద్యసేవలు, ఆరోగ్య సలహాలు పొందేందుకు ఈ నంబరు ఉపయోగపడుతుంది.

బీచ్ రోడ్డుకు హంగులు



- రూ.11 కోట్లతో అభివృద్ధి పనులు
- రహదారికి ఇరువైపులా ఆహ్లాదం
- నాలుగు సీ వ్యూ పాయింట్లు

పనులు ప్రారంభించాం

బీచ్ రోడ్ అభివృద్ధి పనులు ఐటీ సెజ్ వద్ద ప్రారంభించాం. జూన్ 2018 నాటికల్లా 11 కిలోమీటర్ల పనులు పూర్తి చెయ్యాలన్నదే లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇందుకనుగుణంగా ఆరు ప్యాకేజీల్లో పనులు కేటాయింపులు చేసి త్వరితగతిన పూర్తి చెయ్యాలని ఆదేశాలు జారీ చేశాం. బీచ్ రోడ్‌ను మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నాం. ఇందులో భాగంగా ఫుట్‌పాత్‌లకు టైల్స్ ఎలాంటి మోడల్స్ వెయ్యాలనే అంశంపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం.

– చంద్రయ్య, వుడా చీఫ్ ఇంజినీర్

బీచ్‌రోడ్‌ను పర్యాటక స్వర్గధామంగా తీర్చిదిద్దేందుకు వుడా ప్రణాళికలు రూపొందించింది. తొలి విడతగా తెన్నేటిపార్క్ నుంచి ఐటీ సెజ్ వరకూ బీచ్ రోడ్‌ను ఆర్అండ్‌బీ అభివృద్ధి చేస్తుండగా ఇరువైపులా ఫుట్‌పాత్‌లను ఆకర్షణీయంగా తీర్చిదిద్దనుంది. దీనికి తోడు అలల అందాలను చూసేందుకు నాలుగు వ్యూ పాయింట్స్ ఏర్పాటు చేయనుంది. - విశాఖసిటీ

హుద్‌హుద్ సృష్టించిన అల కల్లోలం తర్వాత.. నగరానికి నగగా ఉన్న బీచ్‌రోడ్ అస్తవ్యస్తమైంది. ఈ నేపథ్యంలో వివిధ పునరుద్ధరణ పనులను విశాఖ నగరాభివృద్ధి సంస్థ (వుడా), మహా విశాఖ నగర పాలక సంస్థ(జీవీఎంసీ) ప్రారంభించింది. ఆర్‌కేబీచ్, ఇతర ప్రాంతాల్లో సుందరీకరణ పనులు పూర్తి చేశారు. మరోవైపు బీచ్‌రోడ్డుకు మరిన్ని హంగులు దిద్దేందుకు వుడా చర్యలు ప్రారంభించింది. తెన్నేటి పార్క్ నుంచి ఐటీ సెజ్ వరకూ రహదారి పునర్నిర్మాణ పనులను ఆర్అండ్‌బీ చేపట్టింది. దీనికి తోడుగా వుడా రోడ్డుకు ఇరువైపులా మరింత ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించనుంది.

రూ.9.45 కోట్లు.. 11 కిలోమీటర్లు

ఈ ప్రాజెక్టులో భాగంగా తెన్నేటి పార్క్ నుంచి రుషికొండ దాటిన తర్వాత ఉన్న ఐటీ సెజ్ వరకూ బీచ్ రోడ్‌కు ఇరువైపులా ఫుట్‌పాత్‌లను అభివృద్ధి చెయ్యనుంది. మొత్తం 9.45 కోట్ల రూపాయలతో 11 కిలోమీటర్ల పొడవునా ఈ పనులు చేపట్టనుంది. ఇప్పటికే టెండర్లను వుడా ఖరారు చేసింది. ఆరు ప్యాకేజీల్లో ఈ పనులు పూర్తి చేయనుంది. 11 కిలోమీటర్ల వరకూ రహదారికి ఇరువైపులా రెండేసి మీటర్ల చొప్పున ఫుట్‌పాత్‌లు నిర్మించనున్నారు. ఇందులో రంగు రంగుల పూలమొక్కలు చెట్లు పెంచడంతో పాటు వాకింగ్ ట్రాక్‌లుగా అభివృద్ధి చెయ్యనున్నారు. వీటితో పాటు నాలుగు వ్యూ పాయింట్లు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. అభివృద్ధిలో భాగంగా ఐటీ సెజ్ ఎదురుగా, రామానాయుడు స్టూడియో ఎదురుగా, గీతం కాలేజీ టర్నింగ్ పాయింట్ సమీపంలోనూ, కైలాసగిరి దాటిన తర్వాత ఓ ప్రాంతంలోనూ ఈ సీ వ్యూ పాయింట్లు నిర్మించాలని నిర్ణయించారు. బెంచ్‌లు ఏర్పాటు చేసి షెడ్లు నిర్మించి.. సముద్ర అందాలను ఆస్వాదించేలా ఈ వ్యూ పాయింట్లు నిర్మించనున్నారు. ఈ పనులు పూర్తయితే బీచ్‌రోడ్ కొత్త రూపు సంతరించుకుంటుంది.



బీచ్‌రోడ్‌కు ఇరువైపులా అభివృద్ధి నమూనా

బొమ్మలతో బ్యూటీ



విశాఖ బీచ్‌రోడ్డులోని విశ్వప్రియ ఫంక్షన్ హాల్ సమీపంలోని ఏర్పాటు చేసిన సాగరకన్యలతో విదేశీయులు సందడి చేశారు. బొమ్మల్లో ఇమిడిపోయి ఫొటోలు తీసుకున్నారు. అనంతరం నడుచుకుంటూ బీచ్ అందాలను తిలకించారు.

- ఫొటో : సాక్షి ఫొటోగ్రాఫర్, విశాఖపట్నం

నాట్య రూప





భరతనాట్యం, జానపద నృత్యంలో పైలా రూపా సాయి నాగేశ్వరి అదరగొడుతోంది. స్థానికంగా ఎన్నో ప్రదర్శనలు ఇచ్చింది. ఇటీవల అమరావతిలో గిన్నిస్ రికార్డులో భాగంగా సిలికాన్ ఆంధ్ర నృత్య ప్రదర్శనలో చోటుదక్కింది. 6,117 మంది నాట్యకారులతో జరిగిన ప్రదర్శన రికార్డ్ నెలకొల్పింది. పట్టాభిరెడ్డి తోటలో నివాసం ఉంటోన్న నాగేశ్వరి నాట్యరంగంలో తనదైన ముద్ర వేసుకుని అలరిస్తోంది. వివిధ ప్రదర్శనలతో ఆకట్టుకుంటోంది. జ్ఞానాపురం ప్రాంతం జూబ్లీ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఆరో తరగతి చదువుతోన్న నాగేశ్వరికి మూడేళ్ల ప్రాయం నుంచి నాట్యం మీద ఆసక్తి కలిగింది. తండ్రి బాలరాజు కారు మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. నాట్యం పట్ల కుమార్తెకు గల ఆసక్తిని గమనించి శక్తికి మించిన భారమైనా ప్రోత్సహిస్తూ కప్పరాడ ప్రాంతం ఎన్‌జీజీవోస్ కాలనీలోని బాబూరావు వద్ద నాట్యంలో శిక్షణ ఇప్పిస్తున్నారు. భవిష్యత్తులో నాగేశ్వరిని మంచి నాట్యకారిణిగా తీర్చిదిద్దడమే లక్ష్యమని గురువు బాబూరావు చెప్పారు.

- మర్రిపాలెం (విశాఖ పశ్చిమ)

యువజనోత్సాహం



ఫ్లూట్ వాయిస్తున్న విద్యార్థి

నర్సీపట్నం: ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో యువజన సర్వీసులశాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన డివిజన్ స్థాయి యువజనోత్సవాలు అలరించాయి. విద్యార్థుల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడేందుకు యువజనోత్సవాలు చక్కటి వేదిక అని జిల్లా యువజన సంక్షేమశాఖాధికారిణి అట్టాడ సిరి అన్నారు. జెండా మనదే నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భరతనాట్యం, జానపద నృత్యాలు, పాప్ డ్యాన్స్‌లో యువతీ యువకులు సత్తా చాటారు. సాంస్కృతిక ప్రదర్శనలతో పండగ వాతావరణ నెలకొంది. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



డాన్స్ చేస్తున్న విద్యార్థినులు



ఆకృతి.. వెరైటీ



బ్రేస్‌లెట్‌తో మిసెస్ సౌత్ ఇండియా గాయత్రి

- ఆకృతి ఎలైట్ ప్రదర్శనను ప్రారంభించిన మిసెస్ సౌత్ ఇండియా

హైదరాబాద్‌కు చెందిన శశి నెహతా ఆధ్వర్యంలో బీచ్‌రోడ్డులోని హోటల్ గేట్ వేలో ఏర్పాటు చేసిన ఆకృతి ఎలైట్ ప్రదర్శన, అమ్మకాలను మంగళవారం మిస్సెస్ సౌత్ ఇండియా గాయత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫ్యాషన్ రంగంలో యువత మక్కువ చూపడం, ఇంటర్నెట్ సాయంతో డిజైనర్లగా స్థిరపడి లేటెస్ట్ చీరలు, దుస్తులను అందించడం అభినందనీయమన్నారు. దేశంలో ప్రముఖ డిజైనర్లు అందరూ ఒకే వేదికపైకి తీసుకువచ్చి విశాఖలో ఎగ్జిబిషన్స్‌ను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. నిర్వాహకురాలు శశి నెహతా మాట్లాడుతూ తొలిసారిగా విశాఖలో తమ ఎగ్జిబిషన్ నిర్వహించినట్టు చెప్పారు. గత ఏడేళ్లుగా దేశంలోని పలు నగరంలో ఎగ్జిబిషన్ నిర్వహించామన్నారు. నగర వాసుల అభిరుచికి అనుగుణంగా విభిన్న రకాల చీరలు, డ్రెస్ మెటీరియల్స్, 916 జ్యూయలరీ, ఆర్టిఫిషియల్ జ్యూయలరీ, గృహోపకరణాల వస్తువులతో కూడిన 57 స్టాళ్లను ఒకే వేదికపై తీసుకువచ్చామన్నారు. ఈ ప్రదర్శన బుధవారం రాత్రి 9 గంటల వరకు కొనసాగుతుందని చెప్పారు.

- బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు)







ఎగ్జిబిషన్ తిలకిస్తున్న నగర వాసులు